1

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్

శనివారం డిసెంబర్ 7, 2024

హామీలను వెంటనే అమలు చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఈసంపల్లి బాబు

నవతెలంగాణ-చెన్నారావుపేట

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఈసంపల్లి బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శుక్రవారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) నెక్కొండ, చెన్నారావుపేట, పర్వతగిరి ఏరియా కమిటీ సభ్యుల సమావేశం పరికి మధుకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఈసంపల్లి బాబు హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించి, బస్సులను పెంచడంలో విఫలమైందని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. ప్రజా పోరాటాలకు కమ్యూనిస్టు కార్యకర్తలు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోఏరియా కార్యదర్శి నమిండ్ల స్వామి, కమిటీ సభ్యులు మొగలోజు శారద, మాదాసి యాకూబ్, మొగిలి జనార్దన్ రెడ్డి, ఏనుగుతల నరేష్, జిల్లా రమేష్,తదితరులు పాల్గొన్నారు.



గర్భిణులు దంతాలను సంరక్షించుకోవాలి

నవతెలంగాణ-వర్ధన్నపేట

సామాజిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం గర్భిణులకు దంత సంరక్షణపై అవగాహన కార్యక్రమం కల్పించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ రామ్మూర్తి మాట్లాడుతూ గర్భిణులు దంత సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. పిండం ఎదుగుదలకు సమస్యలతో పాటు బరువు హెచ్చుతగ్గులకు దంత సమస్యలు కారణమవుతాయన్నారు. సమస్యలు రాకుండా పరీక్షలు చేసుకోవడంతో పాటు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మూడు నెలలకు ఒకసారి డెంటల్ చెకప్ తప్పనిసరి చేసుకోవాలని డాక్టర్ రామ్మూర్తి సూచించారు.ఈ కార్యక్రమంలో నిర్వహించిన దంత వైద్యులు డాక్టర్ అపర్ణ, ఎం భరత్‌రెడ్డిలను డాక్టర్ రామ్మూర్తి అభినందించారు. డాక్టర్ పూర్ణిమ చేతుల మీదుగా గర్భిణులకు ఉచిత మౌత్‌వాష్‌లు పంపిణీ చేశారు.



సరస్వతి విద్యానికేతన్‌లో సైన్స్ ఫెయిర్

నవతెలంగాణ-కాశిబుగ్గ

గిర్మాజిపేటలోని శ్రీసరస్వతి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో గురువారం స్టూడెంట్స్ లీడ్ కాన్ఫిడెన్స్, సైన్స్ ఫెయిర్ అండ్ ప్లాంటోరియం ను పెద్ద ఎత్తున నిర్వహించారు. కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ అజిత్ కుమార్, తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ మెంబర్ తుమ్మ వీరయ్య రిటైర్డ్ హెచ్ఎం, సాధన హైస్కూల్ ఎండి మదర్ సాహెబ్ రిటైర్డ్ లెక్చరర్ వీరేందర్ లు హాజరయ్యారు. శ్రీసరస్వతి విద్యా నికేతన్ పాఠశాల కరస్పాండెంట్ మార్త యుగంధర్‌రావు దంపతులు అతిథులకు తమ పాఠశాల విద్యార్థుల ప్రతిభను, మోడల్స్‌ను చూపించారు. ఈసందర్భంగా సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ అజిత్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఆదిశగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రోత్స హించాలన్నారు. కార్యక్రమంలో స్పేస్, సైన్స్ వేర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు 300కు పైగా సైన్స్ ఎగ్జిబిషన్‌లను ప్రదర్శించారు. వైజ్ఞానిక సాంకేతికతను ఉపయోగించి విద్యార్థులు స్వయంగా తయారు చేసిన చాట్స్, మోడల్స్ అందరినీ ఆకట్టుకున్నాయి.



పోలింగ్ బూత్‌ల పరిశీలన

నవతెలంగాణ-పర్వతగిరి

రానున్న గ్రామ పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం పర్వతగిరి మండలంలోని అన్ని గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను ఎంపీడీవో మాలోతు శంకర్ నాయక్ పరిశీలించారు.అన్ని మౌలిక వసతుల కల్పన, సౌకర్యాలను ఆయన పరిశీలించి ముందస్తుగా తగు చర్యలు తీసుకోవాలని ఆయా పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ పాక శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శులు, ఆయా పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నాటుసారా తయారీ కేంద్రం ధ్వంసం

ఒకరిపై కేసు నమోదు

నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోనీ హరిచంద్ తండాకు చెందిన రజావత్ రాములు అక్రమంగా నాటు సారాయి తయారు చేస్తుండగా తయ్యారీ సామాగ్రి ధ్వంసం చేయడంతో పాటు సామాగ్రి ధ్వంసం చేసినట్లు ఎస్సై మహేందర్ తెలిపారు.20 లీటర్ల సారా స్వాధీనం చేసుకొని బెల్లం పానకం ధ్వంసం చేసి రాజావత్ రాములుపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.



బీఆర్ఎస్ నాయకుల బైండోవర్

నవతెలంగాణ-కాశిబుగ్గ

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అక్రమ అరెస్టును నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ పిలుపునిచ్చిన నేపథ్యంలో ఏనుమాముల పోలీస్ స్టేషన్ పరిధిలోని బీఆర్ ఎస్ నాయ కులను శుక్రవారం తెల్లవారుజామున ఏనుమాముల ఎస్సైలు పోగుల శ్రీకాంత్, రాజులు బైండోవర్ చేసి సాయంత్రం విడుదల చేశారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కేతిరి రాజశేఖర్, 3వ డివిజన్ అధ్యక్షుడు నేరెళ్ల రాజు, సీనియర్ నాయకులు పస్తం యాదగిరి, పత్రి రాజా పోషాలు ఎస్సార్ నగర్ అధ్యక్షుడు పసులాది మల్లయ్య గంధం గోవిందు, పస్తం నర్సింగం, తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులు తగవు

పాదుపు సమితి అధ్యక్షులు నూనె కుమారస్వామి

నవతెలంగాణ-చెన్నారావుపేట



కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని మగ్దుం పురం భారతీయ పొదుపు సమితి అధ్యక్షులు నూనె కుమారస్వామి అన్నారు. శుక్రవారం సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు నామాల సత్య నారాయణను కాంగ్రెస్ ప్రభుత్వం గురు వారం అక్రమంగా అరెస్టు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన సత్యనారాయణను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-పర్వతగిరి

ఆరుగాలం కష్టించి పండించిన వరి ధాన్యం ఆరబోసు కునే రైతులు కల్లాల వద్ద వారి ధాన్యాన్ని విడిచిపెట్టు వెళ్ళకుండా అప్రమత్తంగా ఉండాలని పర్వత గిరి సిఐ రాజగోపాల్ సూచించారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రైతులు తమ ధాన్యం కొనుగోలు అయ్యేంత వరకు కాపలా ఉంటూ జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. లేనిచో ధాన్యం చోరీకి గురయ్యే ప్రమాదం ఉందన్నారు. రైతులు ధాన్యం కుప్పల వద్ద కాపలా ఉండకపోవడమే దీనికి కారణమవుతుందని రైతులకు సూచించారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఆరెపల్లి విద్యార్థులు

నవతెలంగాణ-కాశిబుగ్గ

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో జరగబోయే 68వ రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు 3వ డివిజన్ ఆరెపల్లి జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకన్న తెలిపారు. శుక్రవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో హెచ్ఎం వెంకన్న మాట్లాడుతూ నగరంలోని ఓసిటీ మైదానంలో గత నవంబర్ నెలలో జరిగిన అండర్-17 సాఫ్ట్‌బాల్ పోటీలకు ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి శశాంత్, గుడియా, యాస్మిన్ పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను స్థానిక కార్పొరేటర్ జన్ను షిభారాణి అనిల్, హెచ్ఎం వెంకన్న పీడీ పూజారి అశోక్‌బాబు అమ్మఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సరోజన, ఉపాధ్యాయులు అభినందించారు.



మంత్రుల రాకకు ఏర్పాట్లు సిద్ధం చేయాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద

నవతెలంగాణ-వరంగల్

కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ పైలాన్ ఆవరణలో శనివారం పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, జిల్లా మంత్రి కొండా సురేఖ జిల్లా పర్యటన సందర్భంగా ఏర్పాట్లపై శుక్రవారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి.సంధ్యా రాణి సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహిచారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కాకతీయ మెగా టెక్స్టైల్‌పార్క్ పైలాన్ ప్రాంగణంలోని కైటెక్స్, గణేష్ ఏకోటె యంగ్ వన్ కంపెనీలను పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దుల శ్రీధర్ బాబు సందర్శించనున్నందున జిల్లా అధికారులకు కార్యాచరణ ప్రణాళిక, రూట్‌మ్యాప్‌తో పాటు పకడ్బందీ ఏర్పాట్లుపై సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ బాధ్యతలు అప్పగించారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ సందర్శన అనంతరం కాకతీయ మెగాటెక్స్ టైల్ పార్కు నిర్మాణ లో భూమి కోల్పోయిన 863మంది రైతులకు లక్కీ డ్రా ద్వారా ప్లాట్ నెంబర్స్ అలాట్ చేయనున్నట్టు తెలిపారు. అందుకు తగిన ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం సంక్షేమ శాఖ అభివృద్ధి పనులపై సమీక్షించా రు. మధ్యాహ్న భోజనం పథకం, సంక్షేమ హాస్టల్స్‌లో హీట్ వాటర్ ఏర్పాటు ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలని అనే అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ జి.సంధ్య రాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, వరంగల్, నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి ఉమారాణి, జడ్పి సీఈవో రాం రెడ్డి, డిపిఓ అనురాధ, డిఆర్ డి ఓ కౌసల్యాదేవి, టిజిఐఐసి జోనల్ మేనేజర్ స్వామి, జిఎం ఇండస్ట్రీస్ సాల్మన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్‌బీఐ బ్యాంకు దోపిడీ దొంగల ముఠా అరెస్టు

వరంగల్ సీపీ అంబర్‌కిషోర్‌ఝా

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రాయపర్తి మండల కేంద్రంలోని గత నెల 18న అర్ధరాత్రి ఎస్బిఐ బ్యాంకులో దోపిడీకి పాల్పడిన ఉత్తరప్రదేశ్ మహారాష్ట్రకు చెందిన ఏడుగురు సభ్యులు ముఠాలోని ముగ్గురు దొంగలను వరంగల్ పోలీసులు అరెస్టు చేయగా ప్రధాన నిందితుడు సహా మరో నలుగురు నిందితులు పరారీలో ఉన్నారని పోలీసులు తెలిపారు. పోలీసులకు పట్టుబడిన నిందితులు ప్రస్తుతం పోలీసులు ముగ్గురిని అరెస్ట్ చేసిన వారిలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన హర్షద్ అన్సారి, షాకీర్ ఖాన్ అలియాస్ బోలే ఖాన్, హిమాన్స్ బీగంచండ్ జాన్వర్ ఉన్నట్టు పోలీసులు చెప్పారు. మిగతా నలుగురు పరారీలో ఉన్నారని, వీరి నుంచి సుమారుగా కోటి80లక్షల4000 రూపాయల విలువ గల రెండు కిలోల 520 గ్రాముల బంగారు అభరణాలు, ఒక కారు, రూ.10వేలు నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబకిషోర్ ఝా వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం సాయంత్రం నిందితుల వివరాలను మీడియాకు వెల్లడించారు.ఈ దొంగల ముఠా ముందుగా గూగుల్ యాప్ ద్వారా మారుమూల ప్రాంతాల్లోని బ్యాంకుల సమాచారాన్ని సేకరించి వారికి అనుకూలంగా ఉన్న బ్యాంకులో చోరీ చేసేందుకు ఒక ప్రణాళిక రచించుకొని చోరీ చేస్తారని తెలిపారు. దానిలో భాగంగానే గత నెల 18న అర్ధరాత్రి రాయపర్తి ఎస్బిఐ బ్యాంకు స్ట్రాంగ్ రూమ్ తాళాలు పగలగొట్టి స్ట్రాంగ్ రూమ్‌లో ఉన్న మూడు లాకర్లను ఈ ముఠా తమ వెంట తెచ్చుకున్న గ్యాస్ కట్టర్‌లను వినియోగించి లాకర్ను కట్ చేసి అందులో ఉన్న సుమారు రూ.13కోట్ల 61లక్షల బంగారు ఆభరణాలను ఎత్తుకెళ్లారని తెలిపారు. అనంతరం నిందితులు వచ్చిన కారులో తిరిగి హైదరాబాద్‌కు చేరుకొని చోరీ చేసిన సొత్తును ఏడు సమాన వాటాలుగా పంచుకున్నారు. నవంబర్ 19న నిందితులు మూడు బృందాలుగా విడిపోయి మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌కి వెళ్లిపోయారన్నారు. ఈ భారీ చోరీపై అప్రమత్తమైన వరంగల్ కమిషనర్ ఆదేశాల మేరకు వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ నేతత్వంలో పదికి పైగా బృందాలు ఏర్పాటు చేసి అందుబాటులో ఉన్న టెక్నాలజీ వినియోగించుకొని నిందితులను పట్టుకోవడం కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ముగ్గురు నిందితులను గుర్తించి అరెస్టు చేశామన్నారు. ప్రతిభ కనబరిచిన వెస్ట్‌జోన్ డిసిపి రాజమహేంద్రనాయక్, ఏసిపిలు నర్సయ్య, భోజరాజు, కిరణ్‌కుమార్, ఆత్మకూర్, రఘునాథ్‌పల్లి, సిసిఎస్, వర్ధన్నపేట, పాలకుర్తి, నర్మెట్ట, టాస్క్‌ఫోర్స్, పోలీస్ కంట్రోల్ రూంకు చెందిన ఇన్స్‌స్పెక్టర్లు సంతోష్, శ్రీనివాసరెడ్డి, బాలాజీ వరప్రసాద్, శివకుమార్, రఘుపతిరెడ్డి, శ్రీనివాస్ రావు, మహెందర్ రెడ్డి, అబ్బయ్య, పవన్‌కుమార్, విశ్వేశ్వర్, ఏఏఓ సల్మాన్‌పాషాతో పాటు ఎస్.ఐలు,ఇతర దర్యాప్తు పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.



పోలీసుల అరాచకాలపై విచారణ చేపట్టాలి

అక్రమ అరెస్టుల కోసమేనా..ఈ సంబురాలు

మారకపోతే వడ్డీతో సహా తీర్చుకుంటాం..

-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ -నర్సంపేట

పోలీసుల అరాచకాలపై ఉన్నత స్థాయి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పెద్ది మాట్లాడుతూ నర్సంపేట సబ్ డివిజన్‌లో పోలీసుల అరాచకాలు, దందాలు పెట్రేగుతున్నాయన్నారు. చట్ట పరిధిలో విధులు నిర్వర్తించాల్సిన కొందరు పోలీసు అధికారులు మాఫియా ను మరిపించేలా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులను అడ్డం పెట్టుకుని అధికార పార్టీ నాయకులు దోచుకుంటున్నారని విమర్శించారు. నిరసనలను తెలిపిన బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తూ చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారని దుయ్యబట్టారు. అధికార పార్టీ నాయకుల చెప్పుచేతల్లో వ్యవహరిస్తూ జరిగిన సంఘటన ఒకటైతే కేసు మరొకటి పెట్టి చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యేడాదిగా పోలీసుల అక్రమ దందా పై సీపీకి ఫిర్యాదు చేసినా నియంత్రణ కాకపోగా మరింతగా పెరిగిందన్నారు. బాధితులు ఫిర్యాదు చేస్తే కనీసం కేసు నమోదు చేయకపోగా సెటిల్ చేసుకోకపోతే కేసు నమోదు చేస్తామని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. చట్టం అందరికీ సమానమే అని, దాని పరిధులు దాటి పోలీసు అధికారులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. యేడాది పాలన అక్రమ కేసులు, అరెస్టు లు, దందాల కోస మేనా సంబురాలు చేసుకుంటున్నారని ప్రశ్నించారు. ప్రతి అక్రమార్కుల చిట్టా తమ వద్ద ఉందని, వడ్డీతో సహా తీర్చుకుంటాని హెచ్చరించారు.న్యాయపరమైన చర్యలకు కూడా పోరాడుతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు రాయిడి రవీందర్ రెడ్డి, లెక్కల విద్యాసాగర్ రెడ్డి, నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, గోనె యువరాజు తదితరులు పాల్గొన్నారు.



నల్ల బ్యాడ్జీలతో జీపీ కార్యదర్శులు నిరసన

నవతెలంగాణ-నెక్కొండ

జీవో నెంబర్ 317 ఉద్యోగ, ఉపాధ్యాయ రాష్ట్ర జెఏసి పిలుపుమేరకు స్థానికత కోల్పోవుటకు కారణమై అశాస్త్రీయంగా తీసుకువచ్చిన జీవోను నిరసిస్తూ నెక్కొండలోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు నల్ల బ్యాడ్జీలతో శుక్రవారం నిరసన తెలిపారు. జీవో 317 విడుదలై నేటికీ మూడేండ్లు పూర్తయినప్పటికీ మద్దతుగా ఎంపీడీఓకార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ కార్యాలయ సిబ్బంది సైతం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర బాధ్యులు దయ్యాల సదానంద మాట్లాడుతూ ఈ నెల 8న చలో హైదరాబాద్ ధర్నా చౌక్ లో చేపట్టే మహా ధర్నా నిరసన కార్యక్రమం పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. 317 జీవోను రద్దు చేస్తూ ఉద్యోగులకు ఊరటనివ్వాలన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ ఐలయ్యకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రమిచ్చారు.



సామూహికంగా రాజ్యాంగ పుస్తక పఠనం

నవతెలంగాణ-వర్ధన్నపేట

డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో సామూహిక పుస్తక పఠనం కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోని విజ్ఞాన కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా పలు ప్రజా సంఘాలు, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.వర్ధంతిని పురస్కరించుకొని సామూహిక పుస్తక పఠనం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ ఆర్ఎస్పి జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లందాస్ కుమార్ మాట్లాడుతూ జ్ఞాన సమాజ నిర్మాణమే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి నిజమైన నివ్వాలని ప్రజాస్వామ్య వాదాన్ని పరిరక్షణ కొరకై విద్యావంతులు మేధావులు కృషి చేయాలని కోరారు. పాఠశాల స్థాయిలలో విద్యార్థులకు రాజ్యాంగం పట్ల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర పట్ల అవగాహన కై ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేయాలని అన్నారు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా విజ్ఞాన కేంద్రంలో సామూహిక పుస్తక పఠన కార్యక్రమం చేయడం ఎంతో సంతోషకరమని పలువురు అన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్ధన్నపేట నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మామిండ్ల చెన్నయ్య యాదవ్, అంబేద్కర్ సంఘం జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జనగాం చంద్రమౌళి, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ తాటికాయల వివేకానంద, చింత మురళి, రామారపు పర్వతాలు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని జమాల్‌పురం గ్రామానికి చెందిన అల్లాడి రాజు అనారోగ్యంతో మరణించగా జమాల్ పురం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జున్ను కనకయ్యయాదవ్ శుక్రవారం పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ గోదారి యాకయ్య, యూత్ అధ్యక్షులు గోదారి రాజు, భైరబోయిన సదయ్య, యూత్ ఉపాధ్యక్షులు గోపరాజు రజనీకాంత్, గోదారి యాకయ్య, కొల్లూరి సమ్మయ్య, కారింగుల అరవింద్, జిల్లా రాజు, బండి దేవేందర్, గోదారి సోములు, గోదారి నరసయ్య, గోపరాజు శివ, గోదారి సాయిలు తదితరులు పాల్గొన్నారు.



కీర్తనను అభినందించిన మంత్రి సురేఖ

వ్యాసరచన పోటీల్లో తృతీయ బహుమతి

ఆకట్టుకున్న కీర్తన స్పీచ్

నవతెలంగాణ-చెన్నారావుపేట

తెలంగాణ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా జిల్లా విద్యాశాఖ నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, వరంగల్ జిల్లాస్థాయి తృతీయ బహుమతి పొందిన ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థినీ రెడ్డబోయిన కీర్తనను అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదాదేవి సర్టిఫికెట్, మెమెంటోతో సత్కరించి, అభినందించారు. శుక్రవారం వరంగల్ ఆరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో కీర్తన తన ఉపన్యాసంతో మంత్రిని, కలెక్టర్‌ను ఇతర ఉన్నతాధికారులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో డిఈఓ జ్ఞానేశ్వర్, జిసిడిఓ కొల్లూరి ఫ్లోరెన్స్, ఏఎంఓ ఉండ్రాతి సుజన్ తేజ, సిఎంఓ కె. సుభాష్, జిల్లా విద్యాశాఖ ఎంఐఎస్ అండ్ ప్లానింగ్ అధికారి టి. విజయకుమార్, డిసిఇబి జిల్లా కార్యదర్శి గారె కృష్ణమూర్తి, వరంగల్ తహసిల్దార్ నాగేశ్వరరావు, డిపిఆర్ఓ పాల్గొన్నారు.



వ్యాస రచన పోటీల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థినిలు ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాలు వార్షికోత్సవం భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన వ్యాసరచన పోటీలలో నెక్కొండ తెలంగాణ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. పాఠశాల పదవ తరగతి విద్యార్థిని ఎర్రోజు హాసిని, తొమ్మిదవ తరగతి విద్యార్థి వేముల హాసిని జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించి దేవాదాయ శాఖ కొండా సురేఖ, జిల్లా కలెక్టర్ సత్య శారద దేవిచే బహుమతి ప్రదానం అందుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మమత తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థినులను, గైడ్ టీచర్ రజిత, ప్రధానోపాద్యాయిని, ఉపాధ్యాయులను అభినందించారు.



సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

నవతెలంగాణ-చెన్నారావుపేట

వరంగల్ ఓ సిటీలో జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి ఎస్‌జిఎఫ్ఐ అండర్ 17సాఫ్ బాల్ బాల బాలికల పోటీలలో మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థులు కల్లెపు హరిప్రియ, బదావత్ ప్రశాంత్ రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు, వరంగల్ జిల్లా స్థాయి సీనియర్స్ బేస్‌బాల్ పోటీల్లో 9వ తరగతి విద్యార్థులు ఆర్. స్పందన, డి.అక్షిత లు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు, ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ ఎం తేజావత్ జయ తెలిపారు.ఈ కార్యక్రమంలో శశిధర్, సంతోష్ కుమార్, బాలాజీరావు, ఉదయ్, సిహెచ్ మాధవి, ఎల్ మొగిలి, జి సుందర్, కె.మాధవి, వర్దల్లి సతీష్‌కుమార్, రమాదేవి, హంస రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహెద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర పాల్గొన్నారు.



మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలోని ఖాదర్‌పేట గ్రామానికి చెందిన కూస సంపత్(55) అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడి కుటుంబ సభ్యులకు లక్కమారి కాపు సంఘం నుండి రూ.5వేలు ఆర్థిక సాయం అందించారు. చెన్నారావుపేట నెంబర్ 1కాలనికి చెందిన అనుముల నర్సయ్య (72) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మతుని కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుని కుటుంబానికి లక్క మారికాపు సంఘం నుండి రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు కూస కుమారస్వామి, ఉపాధ్యక్షులు కొనకటి రాజు, లక్కమారి కాపు మండల అధ్యక్షులు కూస వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి కూస రవికుమార్, సంఘ డైరెక్టర్లు సింగిరెడ్డి ప్రతాప్, పెండ్లి కుమారస్వామి, పెళ్లి రాజేందర్, తోట రమేష్, రాజశేఖర్, పెంతల రాజు, సింగిరెడ్డి సురేష్, సంఘమాజీ అధ్యక్షుడు కూస రాజయ్య, మాజీ సర్పంచ్ అనుముల కుమారస్వామి, అమీనాబాద్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ పెండ్లి మల్లయ్య, ఎరుకల రాజ్‌కుమార్, గూడ కుమారస్వామి, పెంతల రవి, కూస శ్రీను, మధు తదితరులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-వర్ధన్నపేట

పట్టణంలోని 10వడివిజన్‌కు చెందిన కొండేటి భాస్కర్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొని కాంగ్రెస్ నాయకులు మతదేహానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మైస సురేష్, 10 వ డివిజన్ కౌన్సిలర్ తుమ్మల రవీందర్, నాయకులు సిలివేరు శ్రీధర్‌యాదవ్, ఎండీ అన్వర్, పాలకుర్తి సారంగపాణి, కొండేటి బాలకష్ణ, తుమ్మల రమేష్ బాబు, ఐత సుధాకర్, దుబ్బాక శివ కుమార్,తుమ్మల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ బూత్ కన్వీనర్ బొట్ల కనకరాజు తల్లి మరణించగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస నాయక్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, సీనియర్ నాయకులు సునీల్‌రావు, బొట్ల వెంకటేశ్వర్లు, ఉద్యమకారుల పోరం అధ్యక్షులు చల్లా వెంకన్న, మహిళ నాయకురాలు ఎండీ సుల్తానా, బొట్ల వీరస్వామి, చిన్నపెల్లి ఎల్లయ్య, వెంకన్న పాల్గొన్నారు.



కేయూ నూతన పరీక్షల నియంత్రణ అధికారిగా రాజేందర్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కాకతీయ విశ్వవిద్యాలయ నూతన పరిక్షల నియంత్రణ అధికారిగా కామర్స్ విభాగ ఆచార్యులు ఆచార్య రాజేందర్ కట్ల ను నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి ఉత్తర్వులు జారీచేసారు, ఆచార్య రాజేందర్ కట్ల ప్రస్తుత పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహచారి నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు, ఆచార్య రాజేందర్ గతంలో ఖమ్మం పిజి కాలేజీ, ప్రిన్సిపాల్‌గా, యూనివర్సిటీ ఆర్ట్స్అండ్‌సైన్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్‌గా,కామర్స్‌కళాశాల ప్రిన్సిపాల్‌గా, పరిక్షల విభాగ అదనపు పరిక్షల నియంత్రణ అధికారిగా పని చేసారు, ప్రస్తుతం విశ్వవిద్యాలయ సెల్ఫ్‌ఫైనాన్సు కోర్స్ డైరెక్టర్‌గా, కామర్స్ విభాగ పార్య ప్రణాళిక అధ్యక్షులుగా ఉన్నారు.

ఈ సందర్భంగా పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య రాజేందర్ కట్ల ను అబినందించారు.

'చైతన్య'లో రోడ్డు భద్రతపై అవగాహన

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హనుమకొండలోని చైతన్యడిగ్రీ కళాశాలలో రోడ్డుభద్రత అవగాహన కార్యక్రమం రోడ్‌సేఫ్టీ ఇన్‌స్పెక్టర్ బి.శ్రీనివాసరావు రోడ్డు ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘిస్తే ట్రాఫిక్ పోలీసులు విధించే చలాన్ల గురించి ట్రాఫిక్ ఉల్లంఘన వల్ల జరిగే అనర్ధాల గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గెస్ట్‌గా ఒడిస్సా నుండి ఇంటర్నేషనల్ సైక్లిస్ట్ సంతోష్ మిశ్రా హాజరయ్యారు రోడ్డు ప్రమాదాలు జరగడానికి గలకారణాలు, అవి చోటుచేసుకోకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గూర్చి అందరూ తప్పకుండా హెల్మెట్ ధరించాలని, మైనర్ డ్రైవింగ్ ఎవరూ చేయకూడదని 18ఏళ్లు నిండిన వారందరూ డ్రైవింగ్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. యువత చాలా జాగ్రత్తగా డ్రైవ్ చేయాలని, దేశాన్ని రోడ్డు ఆక్సిడెంట్స్ నుండి కాపాడటంలో యువత భాధ్యత చాలా ముఖ్యమని మిశ్రా వివరించారు.

ఈ కార్యక్రమంలో రోడ్డు సేఫ్టీ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాసరావు, ఇంటర్నేషనల్ సైక్లిస్ట్ సంతోష్ మిశ్రా,నేషనల్ సైక్లిస్ట్ సత్యానంద్ త్రిపాటి, సి డి సి కాలేజి వైస్ ఛాన్సులర్,రోడ్డు సేఫ్టీ సిబ్బంది ఆర్ఎస్ఐ నవీన్ కుమార్, ఏఎస్ఐ వేణుగోపాల్ రెడ్డి 100 మంది విద్యార్థులు, లెక్చరర్లు పాల్గొన్నారు.

ఆటోల బంద్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హనుమకొండలో శుక్రవారం అంబేద్కర్ సెంటర్‌లో మన తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నేడు నిర్వహించ తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త ఆటోల బంద్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఈసంపెల్లి సంజీవ మాట్లాడుతూ ఉచిత బస్సు ప్రయాణం పెట్టడం ద్వారా ఆటో డ్రైవర్స్ కుటుంబాలు రోడ్డున పడ్డారని ఈనెల 7న మన సమస్యల సాధనకై రాష్ట్రవ్యాప్తంగా ఆటోలబంద్‌కు పిలుపునిచ్చినట్లు పేర్కొన్నారు. స్వయం ఉపాధి కోసం ఆటోలను ఫైనాన్స్‌ద్వారా కొనుగోలు చేసి కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు. నేడు జరగబోయే బంద్ ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు కొనసాగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో మడికొండ బాబు, కలకొట్ల జయ రాం, మామిడాల వెంకటేశ్వర్లు, గుండా రమేష్, హరిచంద్రు ప్రభాకర్, రవీందర్ చీకటి కుమార్, పసునూరి బాబు రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కడియంను కలిసిన వాల్మీకిలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



స్టేషనన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మల్కాపూర్ వాల్మీకి కులస్తులు మర్యాదపూర్వకంగా కలిసి ఈ నెల 9 నుంచి అసెంబ్లీ జరగనున్న నేపథ్యంలో వాల్మీకి కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో ఎస్టీ సాధన గురించి మాట్లాడాల్సిందిగా విజ్ఞప్తి చేసి వినతిపత్రం అందించారు. అనంతరం మల్కాపూర్ గ్రామంలోని వాల్మీకి దేవస్థాన ప్రహరీ గోడ నిర్మిస్తామని గతంలో హామీ ఇచ్చిన విషయాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకువెళ్లడంతో సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తన హయాంలో ప్రహరీ గోడ నిర్మాణం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రంజిత్‌రెడ్డి, భోగి రాజయ్య, పెనుకుల రాజయ్య, పసుల వెంకటేష్, బలంతుల కిషన్, భోగి మోహన్, బెరుగు భరత్, పెనుకుల మహేందర్‌లు పాల్గొన్నారు.

పిల్లలపై తల్లిదండ్రుల బాధ్యత ఉండాలి

నవతెలంగాణ-శాయంపేట

విద్యార్థుల బాధ్యత అనేది కేవలం అధ్యాపకులదే కాదని, తల్లిదండ్రులకు కూడా ఉంటుందని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కందగట్ల కోటేష్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపాల్ కోటేష్ అధ్యక్షతన తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. విద్యార్థులు స్మార్ట్ ఫోన్లకు బానిసలు కాకుండా తల్లిదండ్రులు చూసుకోవాలని అన్నారు. పిల్లల అభివృద్ధి కోసం తల్లిదండ్రులు, అధ్యాపకులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలో తల్లిదండ్రులు నామాని శివశంకర్,ఎండి. యాకుబ్, చింతల రజిత, లింగమూర్తి, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

నవతెలంగాణ-శాయంపేట

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని బిఆర్ఎస్ వీ రాష్ట్ర నాయకులు కొమ్మల శివ అన్నారు. మండల పరిధిలోని గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులను శుక్రవారం అకారణంగా పోలీసులు అరెస్ట్ చేయడానికి శివ తీవ్రంగాఖండించారు.ప్రభుత్వం నియంత పోకడలకు పాల్పడుతుందని మండిపడ్డారు. పోలీసులు అరెస్ట్‌చేసిన వారిలో పాడిశెట్టి గణేష్, చల్లా శ్రీ నివాస్‌రెడ్డి, పసుల ప్రవీణ్, రాజేందర్, రాజమహమ్మద్, వెంకట్ పాల్గొన్నారు.

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్ పర్తి మండల కేంద్రంలో ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏడీఈ అశోక్ తెలిపారు. చెట్ల కొమ్మలు నరికివేయుట పనుల కారణంగా విద్యుత్తు నిలిపివేయడం జరుగు తుందని వినియోగదారులు సహకరించాలన్నారు.

అంబేద్కర్ భవనం నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-శాయంపేట



మండల కేంద్రంలో అంబేద్కర్ భవనం నిర్మించాలని బహుజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీఎస్ఎస్ అధ్యక్షులు మారపల్లి క్రాంతికుమార్ మాట్లాడారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మగ్గం సుమన్, నాయకులు మారపల్లి సుధాకర్ పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా సుధాకర్

నవతెలంగాణ-హసన్‌పర్తి



యువజన కాంగ్రెస్ హసన్‌పర్తి మండల అధ్యక్షుడిగా భీమారంకు చెందిన వీర సుధాకర్ ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ యువజన విభాగంలో నిర్వహించిన ఎన్నికల్లో గెలుపొందారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ తన గెలుపుకు సహకరించిన నాయకులకు, కాంగ్రెస్‌పార్టీ యువజన నాయకులకు, పార్టీ అభిమానులకు, ముఖ్యంగా తనకు ఓటు వేసి గెలిపించిన యువతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కషి చేస్తానని,అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్తానని అన్నారు.

ఉద్యమకారుల ఫోరం జిల్లా కో-కన్వీనర్‌గా గణేష్

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు పాడిశెట్టి గణేష్ ఉద్యమకారుల ఫోరం జిల్లా కో-కన్వీనర్‌గా నియమితులు అయ్యారు. తన ఎన్నికకు సహకరించిన తెలంగాణ ఉద్యమకాల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, ఉమ్మడి జిల్లా కన్వీనర్ నందగిరి రజినీకాంత్, జిల్లా అధ్యక్షులు రవీందర్, కోఆర్డినేటర్ రమేష్, మీడియా ఇంచార్జ్ యాదగిరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

రాజ్యాంగంతోనే అన్ని వర్గాలకు సమాన ఫలాలు : ఎమ్మెల్యే జీఎస్ఆర్

నవతెలంగాణ-శాయంపేట



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే అన్ని వర్గాలకు సమాన ఫలాలు, రిజర్వేషన్లు అందుతున్నాయని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుఅన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో శుక్రవారం కాంగ్రెస్ మండలశాఖ ఆధ్వర్యంలో బీఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతి నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జిఎస్ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేస్తామని, నియోజకవర్గంలో 3500 మందికి అతిత్వరలో మంజూరుచేసి, వచ్చే వర్ధంతి గృహప్రవేశాలు చేస్తామన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు పాటుపడాలలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి యూత్ మండల అధ్యక్షులు సాధు నాగరాజు, నాయకులు చిందం రవి, బాసాని మార్కండేయ, మారపల్లి కట్టయ్య, దుబాసి కష్ణమూర్తి, రమేష్, కుమారస్వామి, రాజు, రాజేందర్ పాల్గొన్నారు.

ఉచిత ప్రయాణంతో మహిళలకు రూ.403 కోట్లు ఆదా

- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి
- టీజీఎస్ ఆర్టీసీలో ప్రజాపాలన విజయోత్సవాలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మహాలక్ష్మీ పథకం అమలు నుండి నేటి వరకు వరంగల్ రీజియన్‌లోని 9 డీపోల్లో 9 కోట్ల మంది మహిళలు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ద్వారా రూ.403 కోట్లు ఆదా చేసుకున్నారని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యలు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలన ప్రజావిజయోత్సవాలు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వరంగల్ రీజియన్‌లోని అన్ని డిపోల్లో జిల్లా హెడ్‌క్వార్టర్ బస్‌స్టేషన్‌లో విజయోత్సవాలు నిర్వహించగా ప్రజాప్రతినిధులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. హనుమకొండ బస్‌స్టేషన్లో జరిగిన ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం సంవత్సర కాలంగా ఆర్టీసీలో ప్రవేశపెట్టిన వివిధ అంశాల గురించి నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీని ఈ సంవత్సర కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఓన్ చేసుకున్న విధానం అద్భుతమన్నారు. జిల్లా కేంద్రంలోని బస్‌స్టేషన్‌ను రూ.100 కోట్లతో నూతనంగా నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం కషి చేస్తుందన్నారు. వరంగల్ రీజినల్ మేనేజర్ విజయభాను మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా వరంగల్ రీజియన్ లాభాల్లో ఉందని ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం ఆర్టీసీ అధికారులు భానుకిరణ్, డిఆర్ఎం (ఓ), జి మాధవరావు, డిఆర్ఎం(ఎం) రవీందర్, ఏవో అర్పిత సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో అనర్హులను తొలగించాలి

- యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సిహెచ్.రవీందర్‌రాజు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలోని అనర్హులను తొలగించాలని కోరుతూ శుక్రవారం కాజీపేట డిప్యూటీ తహసిల్దార్ వి.ప్రణయ్‌కుమార్‌కు టీఎస్‌యూటీఎఫ్ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు సిహెచ్.రవీందర్‌రాజు, కాజీపేట మండల అధ్యక్ష కార్యదర్శులు వి.రాజేంద్ర ప్రసాద్, కె.సదానందం తదితరులు వినతిపత్రం అందించారు.



సామాజిక అణిచివేతకు వ్యతిరేకంగా పోరాడడమే బీఆర్.అంబేడ్కర్‌కి ఘన నివాళి







- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి

నవతెలంగాణ-నయీంనగర్

మనువాదులు, అణగారిన వర్గాలకు రక్షణ కల్పించే భారత రాజ్యాంగన్ని నిర్వీర్యం చేసే కుట్రలనుండి భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందమని సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లాకార్యదర్శి బోట్ల చక్రపాణి అన్నారు. శుక్రవారం హనుమకొండ అంబేద్కర్ క్రాస్‌రోడ్స్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికీ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 76 ఏళ్లు గడిచినా నేటికీ రాజ్యంగా ఫలాలు దళిత, గిరిజన అణగారిన వర్గాల ప్రజలకు అందలేదన్నారు. ప్రభుత్వ రంగాన్ని ప్రైవేట్ శక్తులకు చౌకగా అమ్మేసి రిజర్వేషన్ లేకుండా చేసిందని ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్స్ కల్పించుటకు ఉద్యమాలు చేయాలన్నారు. దళితులూ, గిరిజనులు అణగారిన వర్గాలపై దాడులు, అత్యాచారాలు పెరిగి పోయాయాని ఆవేదన వ్యక్తం చేశారు. సామజిక అణచివేతకు వ్యతిరేకంగా పోరాడడమే అంబేద్కర్ కి ఘనమైన నివాళులర్పించినట్లవుతుందని అన్నారు. ఈ సామజిక ఉద్యమాలలో ప్రజలు, ప్రజాతంత్రవాదులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపెల్లి వాసుదేవరెడ్డి, జి.ప్రభాకర్‌రెడ్డి, ఎం.చుక్కయ్య, జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్, డి.తిరుపతి, నాయకులు డి.భానునాయక్, కంచెర్ల కుమారస్వామి, నోముల కిషోర్, మంద మల్లేశం, కడారి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగం జోలికి వస్తే ఊరుకోం : ఎస్ఎఫ్ఐ

హనుమకొండ చౌరస్తా : భారత రాజ్యాంగం జోలికి వస్తే ఊరుకునేది లేదని హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్ మంద శ్రీకాంత్ అన్నారు శుక్రవారం డాక్టర్ బీఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా పబ్లిక్ గార్డెన్ దగ్గర అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశంలో కొంతమంది మతోన్మాద శక్తులు అగ్రవర్ణాలు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని హేళన చేసి మాట్లాడుతున్నారు అని అన్నారు ఎవరు భారత రాజ్యాంగం జోలికి వచ్చిన ఊరుకునేది లేదు అని అన్నారు అంబేద్కర్ గారు భారత దేశంలో గొప్ప వ్యక్తిగా భారత రాజ్యాంగం రాసి ఎంతోమంది పేద ప్రజా బ్రతుకుల్లో వెలుగులు నింపిన గొప్ప మహానీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు గొప్ప సంఘసంస్కర్తగా, రాజ్యంగా నిర్మాతగా, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా నిలిచిన గొప్ప మహానీయుడు. ఆయన వర్ధంతిని స్మరించుకుంటూ ఎంతోమంది ఈరోజు ఆయనను గొప్ప వ్యక్తిగా పూజిస్తున్నారు. ఎన్నో కుల అసమానతల నుండి విముక్తి కోసం పోరాడిన గొప్ప వీరుడు. ఆయన అనుభవించిన చీకటి బ్రతుకులలో నుండి మనలను విడిపించడం కోసం పోరాడిన యోధుడు. నిమ్న వర్గాల ఆశాజ్యోతి. ఈ రోజు మనం ఆయనను స్మరించుకుంటూ ఆయన ఆశయాల వైపు అడుగులు వేస్తూ ముందుకు సాగాలి. ఈరోజు భారతదేశంలో ప్రజలు అనుభవిస్తున్న స్వేచ్ఛ భారత రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ ఇచ్చిన గొప్ప వరంగా చెప్పవచ్చు అన్నారు నేటి తరం యువత విద్యార్థులు ఆయన ఆశయాల కోసం ముందుకు నడవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, జిల్లా సహాయ కార్యదర్శి పరిమళ, జిల్లా కమిటీ సభ్యులు సాయికిరణ్, అజయ్ ప్రదీప్ రాజ్ కుమార్, అభిషేక్ సాయి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

సుబేదారి : డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు కషి చేస్తామని అంబేద్కర్ 68వ వర్ధంతి సభలో సీపీఐ(ఎం) సూర్జిత్ నగర్ వ్యవస్థాపక అధ్యక్షులు సీపీఐ(ఎం) జిల్లా నాయకులు కారు ఉపేందర్ అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 68వ వర్ధంతి సభను సూర్జిత్ నగర్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిన్ననాటి నుండి కులవివక్ష, అంటరానితనం ఎదుర్కొని వాటికి వ్యతిరేకంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం కోసం ప్రత్యక్షంగా పోరాటం చేశాడని, విదేశాల్లో చదివిన మొదటి నిమ్నకులాల వ్యక్తిగా గుర్తింపు పొందారన్నారు.

భారతదేశ రాజ్యాంగ రచన కమిటీ అధ్యక్షునిగా భారత రాజ్యాంగంలో దళిత, గిరిజన, బలహీనవర్గాల వారికోసం అనేక హక్కులు, చట్టాలు, రిజర్వేషన్లు ప్రవేశ పెట్టారు, మహిళలకు రాజ్యాంగంలో ఆస్తిహక్కు కల్పించారు అని అన్నారు. ఈ సభలో సీపీఐ(ఎం)మండల నాయకులు ఓరుగంటి సాంబయ్య, జంపాల రమేష్, ధర్నా ప్రభాకర్, పెండ్యాల లక్ష్మణ్ కావటి కేతమ్మ పిండి జెజాలు, ఎనుముల వనమాల, కే యాకయ్యవంగ సదానందం, రాజు, రాజేష్ పాల్గొన్నారు.



డాక్టర్ అంబేద్కర్ స్ఫూర్తితో ఉద్యమించాలి : డీవైఎఫ్ఐ

దామెర : కుల వివక్షతకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాటం చేసిన డాక్టర్ బీఆర్.అంబేద్కర్ స్ఫూర్తితో సమాజంలో ఉన్న అసమానతులను రూపుమాపేందుకు కోసం నేటియువత కృషి చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి పిలుపునిచ్చారు. అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా దామెర మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి డివైఎఫ్ఐ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తిరుపతి మాట్లాడుతూ దేశంలో నేటికీ అసమానతలు కొనసాగుతూనే ఉన్నాయని అట్టడుగు వర్గాల అభివృద్ధి నోచుకోవడం లేదని కులవివక్షత రూపాలు మారాయి తప్పితే ఇంకా దేశంలో ఆర్థిక అసమానతలు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేయడం వల్ల రిజర్వేషన్లు తుంగలో తొక్కే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని రిజర్వేషన్ల పట్ల చెడు ప్రచారం చేస్తున్నారని ఆ సమానతలు తొలగిపోయేంతవరకు రిజర్వేషన్లు ఉండాల్సిందేనని అన్నారు. ప్రైవేటు రంగంలోనూ రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ తన జీవితాన్ని నేటి విద్యార్థులు ఎన్నికష్టాలు వచ్చినా ఎదుర్కొని నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఓ చిరంజీవి, మండల నాయకులు తేజ్ పాల్, నక్క దీక్షిత్, ఎస్.సాయికృష్ణ, డి వరుణ్, శివకుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పర్యటనను జయప్రదం చేయాలి : రేవూరి

నవతెలంగాణ-ఆత్మకూరు



నేడు పరకాల నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు పర్యటనను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. మండలంలోని అగ్రంపహాడ్ జాతర సమీపంలో సంగెం, గీసుగొండ, ఆత్మకూరు మండలాల అధ్యక్షులు, ముఖ్య నాయకులతో శుక్రవారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్‌రెడ్డి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శనివారం మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు సంగెం, గీసుగొండ మండలాల పర్యటనను విజయవంతం చేయాలన్నారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ పైలాన్ వద్ద నిర్వహించే సభకు బూత్ స్థాయి నాయకులు కార్యకర్తలు హాజరు కావాలన్నారు.

టెక్స్‌టైల్ పార్క్ నిర్మాణంలో భూమి కోల్పోయిన 863 మంది రైతులకు డ్రా పద్ధతిలో ప్లాట్ నెంబర్లను ఇవ్వబోతున్నామన్నారు.

టెక్స్‌టైల్ పార్కును సందర్శించిన అనంతరం గొర్రెకుంటలో బ్రాహ్మణ భవన్‌ని ప్రారంభిస్తారని, అలాగే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గూడెప్పాడ్ ఎఎంసీ చైర్‌పర్సన్ బీరం సునంద సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బీమగాని సౌజన్య, మండలాల అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి, కమలాపురం రమేష్, తుమ్మనపల్లి శ్రీనివాస్, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దివ్యాంగులను వివక్ష చూపకుండా ప్రోత్సహించాలి : ఎంఈవో

నవతెలంగాణ-వేలేరు



దివ్యాంగులను ప్రోత్సహించాలి, ప్రత్యేక అవసరాలు గల పిల్లలను వివక్షతో చూడకుండా ఉండాలని ఎంఈవో మొగిలిచెర్ల చంద్రమౌళి, జెడ్పిహెచెస్ వేలేరు కాంప్లెక్స్ హెచ్ఎం జి.రాజన్న, ప్రిన్సిపాల్ రౌతు అజయ్‌కుమార్ అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొనివారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని పీఎంశ్రీ స్కూల్ టీజీఆర్ఎస్ వేలేరులో ప్రిన్సిపాల్ అధ్యక్షతన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులు మాట్లాడుతూ ప్రభుత్వం సమగ్ర శిక్ష ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అందించే ఉపకరణాల పంపిణీ, రవాణా భత్యం, అలవెన్స్ లను సక్రమంగా ఉపయోగించుకోవాలని అన్నారు. ప్రిన్సిపాల్ రౌతు అజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలను వివక్షతో చూడకుండా ఉండాలన్నారు. దివ్యాంగ ఉపాధ్యాయులు సీత, ఓదెలు తమ ప్రసంగంతో విద్యార్థులకు ఇన్ స్పైర్ గా నిలిచారు. ఈకార్యక్రమంలో ఐఈఆర్‌పీ స్నేహలత, ఫిజియోథెరపిస్ట్ మమత, సిఆర్పిలు మొగిలిచెర్ల శ్రీనివాస్, రాజ్‌కుమార్, మండలంలోని దివ్యాంగ విద్యార్థులున్న పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నడికూడ : మండలంలోని వరికోల్ ఎంపీఎస్ పిఎంశ్రీ హెచ్ఎం శరత్ గౌడ్ అధ్యక్షతన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించగా ఎంఈవో కే. హనుమంతరావు మాట్లాడుతూ మండలంలోని దివ్యాంగుల పిల్లలకు ఐఆర్‌సీలో సెంటర్లో పనిచేస్తున్న ఐఆర్‌సీ ఉపాధ్యాయులు గజవెల్లి రమేష్, కంచర్ల రాజు, ఫిజియోథెరపీ డాక్టర్ నాగవంశీ సేవలు దివ్యాంగుల విద్యార్థులు సద్వినియోగించుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో దివ్యంగా పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం ఎం. వేణుగోపాలస్వామి, ఇంచార్జీ హెచ్ఎం బిక్షపతి, ఉపాధ్యాయులు అశోక్, శ్రీధర్, విద్యాసాగర్, రజనీ కాంత్, శ్రీనివాస్, జై శ్రీసునాయిని, ఏపీసీ చైర్మన్ కవిత తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్‌ను విజయవంతం చేయాలి

- ఎంపీడీవో విజయ్ కుమార్

నవతెలంగాణ-ఎల్కతుర్తి



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న సీఎం కప్‌ను విజయవంతం చేయాలని ఎలుకతుర్తి ఎంపీడీవో, సీఎంకప్ మండల ఇంచార్జ్ ఎస్.విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ పోటీలను మూడు దశలుగా నిర్వహిస్తున్నారని తెలిపారు. మొదటి దశలో గ్రామస్థాయిలో వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, యోగా క్రీడాంశాల్లో పోటీలు, సెలక్షన్స్ ఈనెల 7, 8 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.10,11వ తేదీల్లో ఎల్కతుర్తి కార్మెల్ హైస్కూల్‌లో మండల స్థాయి పోటీలు, ఈనెల 16 నుంచి 21 తేదీ వరకు జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మొత్తం 36 క్రీడాంశంలో జిల్లాస్థాయిలో పోటీలు కంసెలక్షన్ నిర్వహించి రాష్ట్రస్థాయి జట్లను ఎంపిక చేస్తామని వివరించారు.

ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారుల వివరాలు సీఎంకప్ వెబ్‌సైట్లో నమోదు చేసుకోవాలని తెలిపారు. అనంతరం నేటి నుంచి ఎల్కతుర్తిలోని కార్మెల్ పాఠశాలలో జరిగే గ్రామస్థాయి పోటీలఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సత్యనారాయణ, స్పోర్ట్స్‌అథారిటీ అబ్జర్వర్ పెరుమాండ్ల వెంకట్, పంచాయతీ సెక్రెటరీ శ్రీను, పీఈటీలు రాముడు, శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

హయగ్రీవచారి విగ్రహానికి నేతల నివాళి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హయగ్రీవచారి 33వ వర్ధంతి పురస్కరించుకొని హనుమకొండ కాంగ్రెస్‌భవన్ చౌరస్తాలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, పరిశీలకులు ఆరెపల్లి మోహన్‌లు పూలమాల వేసి నివాళులర్పించారు. పూర్వ వరంగల్ జిల్లాలో కాంగ్రెస్‌పార్టీ అభ్యున్నతికి ఎంతో కృషిచేసిన నాయకుడు హయాగ్రీవచారి అని ఎమ్మెల్యే నాయిని అన్నారు. వరంగల్, హనుమకొండ, కాజీపేట నాగరాలకు నీటి కొరత నుంచి విముక్తి కలిగించారాని, నాలుగు పర్యాయలు ఎమ్మెల్యే గా, మంత్రి సేవలందిచారని గుర్తు చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, టీపీసీసీ మెంబర్ బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షులు బంక సరళ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్‌యాదవ్, నాయిని లక్ష్మారెడ్డి, హనుమకొండ రాజేందర్, నాయకులు వీసం సురేందర్‌రెడ్డి, ఏనుకోటి పున్నం హయగ్రీవ చారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.









ఎర్రజెండాకు అడుగడుగునా నీరాజనాలు

కరిగిన హృదయాలు కదిలిన గూడాలు

నవతెలంగాణ-మంగపేట

కార్మిక లోకపు కళ్యాణానికి శ్రామిక లోకపు సౌజన్యానికి అణగారిన వర్గాల అభివృద్ధికి అట్టడుగు జాతుల ఔన్నత్యానికి ఆ సైన్యం తపించే తీరుకు శ్రమించే మనసుకు సలిపే పోరుకు ఆ పల్లె ప్రజల హృదయాలు కరిగాయి. వారి సభ అనగానే గూడాలు ఏకమై కదిలాయి. అరుణవర్ణ శోభితమై ఎర్ర జెండాకు అడుగడుగునా నీరాజనాలు పట్టాయి. సీపీఐ(ఎం) ములుగు జిల్లా 2వ మహాసభలు శుక్రవారం ఏటూరునాగారం మండల కేంద్రంలో భారీ స్థాయిలో జరిగాయి. ఈ సమావేశానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతోపాటు పలువురు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విచ్చేయడంతో ఏటూరు నాగారం రెవెన్యూ డివిజన్ పరిధి తాడ్వాయి, మంగపేట, వాజేడు వెంకటాపురం, కన్నాయిగూడెం మండలాల నుంచి వందలాది ప్రజలు శుక్రవారం ఉదయమే ఏటూరునాగారం చేరుకున్నారు. పార్టీ జెండాను చేతబూనడంతో ఏటూరునాగరంలోని వీధులన్నీ ఎరుపెక్కాయి. ములుగు జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల నుంచి జిల్లా మహాసభలు జరుగుతున్న సభా ప్రాంగణానికి పార్టీ



కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. వందలాదిగా వచ్చిన జనాలతో ఏటూరు నాగారం ప్రధాన రహదారి కిక్కిరిసిపోయింది. ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన కోసం పోడు భూములకు హక్కుపత్రాలు కల్పించే విషయంలో సీపీఐ(ఎం) చేస్తున్న పోరాటాలను గుర్తించిన ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఒక సందర్భంలో సభా ప్రాంగణం సమావేశానికి తరలి వచ్చిన ప్రజలతో కిక్కిరిసిపోయి వారు కూర్చోవడానికి స్థలం లేకుండా పోయిందంటే ప్రజలు ఏ స్థాయిలో ఈ సమావేశానికి తరలివచ్చారో ఊహించుకోవచ్చు.

తమ్మినేనిపై అంధుడి అభిమానం

జిల్లా మహాసభలకు విచ్చేసిన తమ్మినేని వీరభద్రంపై ఓ అంధుడు తన అభిమానాన్ని చాటుకున్నాడు. సభా వేదిక పైన భద్రాచలం మాజీ ఎంపీ మీడియం బాబురావు మాట్లాడుతున్న సందర్భంలో ఓ అంధుడు కార్యకర్త సాయంతో స్టేజి పైకి చేరుకొని తమ్మినేని వీరభద్రంను కలిసి కరచాలనం చేయడంతో వీరభద్రం ఆ అందున్ని ఆలింగనం చేసుకున్నాడు. సభా వేదికపై తమ్మినేని వీరభద్రం మాట్లాడుతున్న సందర్భంలో ఇద్దరు మహిళలు కూడా వారు అభిమానంతో ఇంటి వద్ద అల్లుకొని వచ్చిన పూలమాలను అతని మెడలో వేసి వారి అభిమానాన్ని చాటుకోవడం విశేషం.

అలరించిన గిరిజన నృత్యాలు

ఏటూరునాగారం మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన సీపీఐ(ఎం) జిల్లా 2వ మహాసభలకు ఆదివాసి గ్రామాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. కార్యక్రమంలో ఆదివాసీలు సాంప్రదాయ సాధరణతో హాజరయ్యారు. కొమ్ముతో పూసలతో తయారుచేసిన తల పాగాలను ధరించి పొడవైన బూరలను ఊదుతూ డప్పులు వాయిస్తూ ఆదివాసి నత్యాన్ని ప్రదర్శించారు. ఇది అందరిని ఆకట్టుకుంది.





సామ్రాజ్యవాదం ఇకపై సాగబోదు



పథకాల అమలులో కాంగ్రెస్ విఫలం
మాజీ ఎంపీ మీడియం బాబురావు

నవతెలంగాణ-మంగపేట

అమాయక దేశాలపై దాడులు చేస్తూ పెత్తనం చెలాయించాలనుకునే అమెరికా వంటి దేశాల సామ్రాజ్యవాద భావజాలాన్ని ఇకపై ముందుకు సాగబోదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, భద్రాచలం మాజీ ఎంపీ మీడియం బాబురావు అన్నారు. శుక్రవారం ములుగు జిల్లా ఏటూరునాగారం మండల కేంద్రంలో తుమ్మల వెంకట్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా రెండవ మహాసభలకు ఆయన హాజరై మాట్లాడారు. ప్రపంచంలో అగ్ర దేశంగా కొనసాగాలని కాంక్షతో కొన్ని దేశాలు కొనసాగిస్తున్న సామ్రాజ్యవాదం భావజాలాన్ని కమ్యూనిస్టు దేశాలైన రష్యా, చైనా అడ్డుకుంటాయని తెలిపారు. శ్రీలంకలో ఏర్పడిన సంక్షోభం కేవలం కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడడం ద్వారానే పరిష్కరించబడిందని తెలిపారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం మతతత్వ రాజకీయాలు చేస్తూ ప్రజలలో మనువాద సిద్ధాంతాలను రగిలిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాంఘిక అసమానతలు ఇప్పుడిప్పుడే మాసిపోయి ప్రజలంతా కలిసిమెలిసి జీవిస్తుంటే బీజేపీ మళ్లీ మనువాద సిద్ధాంతంతో కుల రాజకీయాలను రూపొందించి సమాజంలో అణగారిన వర్గాలను సష్టించే ప్రయత్నం చేస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు ఇస్తానని చెప్పి హైడ్రా పేరుతో ఉన్న ఇళ్లను పీకి వేస్తుందని వాపోయారు. ఆరు గ్యారెంటీ పథకాలతో ప్రజల్లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో విఫలమైందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల పెద్దపెద్ద కాంట్రాక్టులను ఆదానీ, అంబానీలు దక్కించుకుంటున్నాయని, ఆదానికి సంబంధించిన రూ.72వేల కోట్ల డాలర్ల స్కాం బయటపడిందని వెల్లడించాడు. విద్యుత్తు అమ్మకంలో ముఖ్యమంత్రులకు లంచాలిచ్చి రూ.1.90పైసలకు యూనిట్ విద్యుత్ లభిస్తే దానిని రూ.2.90 పైసలకు విక్రయించి దోచుకున్నారని మండిపడ్డారు. రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తూ మనుధర్మశాస్త్రం అమలుకు కుట్రలు పన్నుతోందన్నారు. బీజేపీ మతతత్వ రాజకీయాలను అరికట్టాలని పిలుపునిచ్చారు. ఏజెన్సీ ప్రాంతంలోని ఐటీడీఏ గిరిజనుల అభివృద్ధికి సంక్షేమానికి పనిచేయడం లేదని అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఆదివాసీల హక్కులను కాలరాస్తోందని మండిపడ్డారు. జీవో 3 ప్రకారం... షెడ్యూలు తెగలు చదువుకున్న అందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని 2000లో చట్టం చేశారన్నారు. ఐటీడీఏ పరిధి పాఠశాలల్లో ఇతర సంస్థల్లో ఆదివాసి యువతకు ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉందన్నారు. నేటి ప్రభుత్వాలు జీవో-3 అమలు చేయకుండా కుటిలయత్నాలు చేశాయన్నారు. ములుగు జిల్లాలో ఇంకా 60 వేల పోడు భూములకు పట్టాలు రావాల్సి ఉందన్నారు. పట్టాలు ఇప్పించే వరకు సీపీఐ(ఎం) పోరాడుతుందన్నారు. పార్టీ పోరాటాలు చేస్తూనే ఉంటుందని తెలిపారు. ఆదివాసీలు, గుత్తి కోయలకు కులం సర్టిఫికెట్లు ఇవ్వడంలో ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ఆదివాసీల హక్కుల కోసం సీపీఐ(ఎం) మిలిటెంట్ పోరాటాలను చేస్తుందన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారి రవికుమార్, మచ్చ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, తుమ్మల వెంకట్ రెడ్డి, బీరెడ్డి సాంబశివరెడ్డి, సోమ మల్లారెడ్డి, ముత్యాలు, రత్నం రాజేందర్ పిట్టల రవి, తదితరులు పాల్గొన్నారు.



హక్కుల సాధనకు మహిళలు ఉద్యమించాలి

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి

నవతెలంగాణ -తాడ్వాయి

మహిళలపై జరుగుతున్న దాడులు హత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాటంతో పాటు హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి అన్నారు. శుక్రవారం ఏటూర్ నాగారంలో సీపీఐ(ఎం) ములుగు జిల్లా 2వ మహాసభలో ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై అణచివేత పెరి గిందని, వారి హక్కులను కాలరాస్తుందని ఆరోపించారు. శ్రామిక మహిళ హక్కులపై దాడి చేస్తుందని అన్నారు. కనీస వేతనాలు, నిరుద్యోగం అధిక ధరల వంటి సమస్యలతో దేశంలో శ్రమదోపిడీకి గురి చేస్తుందని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో ప్రధాని మోడీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని తెలిపారు. బీజేపీ ఫాసిస్టు విధానాలను ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని కోరారు. చట్టపరంగా పురుషులకు మహిళలకు సమాన హక్కులు కల్పించాలని చెప్పారు. రాజ్యాంగ హక్కులపై మహిళలు అవగాహన పెంపొందించుకోవాలన్నారు. మహిళా సంఘాలు ఐక్యంగా ముందుకు సాగినప్పుడే సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. హక్కుల సాధనకై బలమైన పోరాటాలు చేయాలని కోరారు. మహిళల రక్షణ కోసం ఎన్నో చట్టాలు చేసిన ఫలితం లేదన్నారు. చట్టంలో లొసుగుల మూలంగా నేరస్తులకు రక్షణ కల్పిస్తున్నాయని వివరించారు. మహిళాభిన్నతి కోసం సమాజంలో సమానత్వం ప్రతిరంగంలో వారికి రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. జాతీయోద్యమం మొదలుకొని తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం వరకు అనేకమంది మహిళలు ఎంతో చైతన్యంతో పోరాడారని కొనియాడారు. మహిళల రక్షణ విషయంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందుతున్నాయని అన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కమిటీ సభ్యులు బండారి రవికుమార్, మచ్చ వెంకటేశ్వర్లు, సూడి క షా?రెడ్డి, జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బీరెడ్డి సాంబశివ, రత్నం రాజేందర్, కొప్పుల రఘుపతి, పొదిల్లా చిట్టిబాబు, తెలంగాణ మీడియా ఇన్చార్జ్ పిట్టల రవి, జిల్లా కమిటీ వంక రాములు, జ్ఞానం వాసు, కుమ్మరి శీను, తీగల ఆగిరెడ్డి, చిన్న దుగ్గి చిరంజీవి, మండల కార్యదర్శులు సోమ మల్లారెడ్డి, చిటమట రమేష్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

లక్నవరం యాసంగి సాగు
4150 ఎకరాలు

నీటిపారుదలశాఖ ఈఈ కె నారాయణ

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలోని లక్నవరం చెరువు యాసంగి సాగును 4150 ఎకరాలుగా నిర్ధారించడం జరిగిందని జిల్లా నీటిపారుదల శాఖ ఈఈ కె నారాయణ తెలిపారు శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక లో లక్నవరం చెరువు రబీ తైబందీ విషయమై రైతులతో నీటిపారుదల శాఖ, వ్యవసాయ శాఖ అధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రొటేషన్ పద్ధతి ప్రకారం నరసింహుల 1, నరసింహుల 2, శ్రీరామ్ పతి కాలువల క్రింద ఉన్న ఆయకట్టు 4150 ఎకరాలను ప్రకటించినట్టు చెప్పారు. సమావేశంలో రైతులందరూ అధికారులతో కలిసి ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అలాగే కాలువల మీద మోటార్ల ద్వారా అక్రమ సాగు నిషిద్ధం. అలా మోటర్ల ద్వారా అక్రమ సాగు చేస్తే అట్టి మోటార్లను సీజ్ చేయడంతో పాటు కేసులు కూడా పెడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఈ సీహెచ్ శ్రీనివాస్, ఎంఏఓ జితేందర్ రెడ్డి , ఏఈఈ లు క్రాంతికుమార్, ఉపేందర్ రెడ్డి, అర్షద్, దీపక్, తదితర రైతులు పాల్గొన్నారు.

నాలుగు లైన్ల రోడ్డుకు మహర్ధశ

రూ.18 కోట్లతో పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్
8న మంత్రుల సమావేశం విజయవంతం చేయాలి



నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని ప్రధాన రహదారికి నాలుగు లైన్ల రోడ్డు మంజూరు కాగా శుక్రవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. గాంధీనగర్ నుండి జంగాలపల్లి క్రాస్ వరకు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. రూ.18కోట్లతో రెండున్నర కిలోమీటర్ల వరకు నాలుగు లైన్ల రోడ్డు పనులు ప్రస్తుతం చేస్తామన్నారు. ముందుగా సైడ్ డ్రైనేజీలు, విద్యుత్తు, పైప్ లైన్ సెంట్రల్ లైటింగ్ సిస్టం చేస్తామన్నారు. అనంతరం రోడ్డు విస్తరణ పనులు జరుగుతాయన్నారు. ఈనెల 8న భూపాలపల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా పాలన విజయోత్సవ సభకు హాజరవుతున్న మంత్రల సమావేశాన్ని విజయవంతం చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే కోరారు. బుద్రకాయలగూడెం గణపురంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. మెడికల్ కాలేజీ సమీపంలో నర్సింగ్ హాస్టల్, జర్నలిస్టుల బిల్డింగ్, తదితర అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించనున్నట్లు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గంలో ఎవరూ చేయలేనీ అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్యే

రేగొండ : నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని బాగిర్తి పేట స్టేజి నుండి బుద్ధారం వరకు రూ.15 కోట్లతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గానికి అనేక నిధులు తీసుకువచ్చి అభివృద్ధి ధ్యేయంగా రోజుకు 18 గంటలు పని చేస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేయని సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు చేస్తూ ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ప్రభుత్వం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తాహసీల్దార్ శ్వేతారావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, నాయకులు పున్నం రవి, మేకల బిక్షపతి, పట్టెం శంకర్, జంగిటి సుధాకర్, ఎండి షాబీర్, నీరటి భద్రయ్య, గంగుల రమణారెడ్డి, బానోత్ రవీందర్, క్రాంతి, వీరునాయక్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహకారంతో..
ఇప్పటికే రూ.500 కోట్ల నిధులు

" నేను పాలకుడిని కాదు....నాడు ..నేడు..ఇక ముందు కూడా ప్రజా సేవకుడినే, నిరంతరం ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యం గా పనిచేస్తున్నాను. గత పాలకుల నిర్లక్ష్యంగా అభివృద్ధి 20 ఏళ్లు వెనక్కి వెళ్లి ప్రజలకు శాపం గా మారింది. కానీ, ప్రజా ప్రభుత్వం అధికారం లోకి వచ్చి ఏడాది కాలం లోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 6 గ్యారంటీలు అమలు చేస్తున్నాం. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో భూపాలపల్లి నియోజకవర్గంలో ఇప్పటికే రూ.500 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశాం. గణపురం మండలం గాంధీనగర్‌లో ఇక్కడి ప్రజలకు, నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం సుమారు 200 పరిశ్రమలు ఏర్పాటుచేయనున్నాం." అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడి నేటికీ సంవత్సరం అయిన సందర్భంగా ఆయన 'నవతెలంగాణ'తో మాట్లాడారు.



నవతెలంగాణ-భూపాలపల్లి

ఘనంగా బీఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి

- అట్టడుగు వర్గాల ఐక్యతే అంబేద్కర్‌కు నివాళి
- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి దేవేందర్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

అట్టడుగు వర్గాల ఐక్యతలోనే అంబేద్కర్ ఆశయాలు సాధించాలని సామాజిక న్యాయం సాధన కోసం ఐక్యంగా పోరాడాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం దేవేందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం కారల్ మార్క్స్ కాలనీలో అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ... అట్టడుగు వర్గాలను ఐక్యం కాకుండా విచ్ఛిన్నం చేస్తూ విద్వేషాలు రెచ్చగొడుతూ మనువాద శక్తులు కుట్రలు కుతంత్రాలు చేస్తున్నాయని ఆరోపించారు. అంబేద్కర్‌ను ప్రపంచమంతా కీర్తిస్తుండగా ఒక ఉపకులం నాయకుడిగా పరిమితం చేస్తూ ఆయనను కించపరుస్తున్నారని విమర్శించారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తుందని, తద్వారా రిజర్వేషన్లను సమాధి చేస్తుందన్నారు. రాజ్యాంగ రక్షణ ,రిజర్వేషన్ల పరిరక్షణ కోరుతూ రాబోయే రోజులలో సమరభేరి మోగించాలన్నారు. చిలుపాక మల్లన్న, చిరంజీవి, హరీష్, రామకృష్ణ, పాణి చంద్రయ్య, భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఐక్యంగా పోరాడాలి : కేవీపీఎస్

నవతెలంగాణ - ములుగు

సామాజిక న్యాయం, హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని కేవీపీఎస్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను దేవేందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం పందికుంట గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వర్ధంతి సభలో జన్ను దేవేందర్ మాట్లాడారు. రాజ్యాంగ రక్షణ , రిజర్వేషన్ల పరిరక్షణ కోరుతూ రాబోయే రోజులలో సమరభేరి మోగించాలన్నారు. అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు దుప్పటి ప్రసాద్, బట్టు ప్రకాష్, ఇల్లెందుల, అనిల్ సూరయ్య, జగదీష్, నాగరాజ్, అన్నమయ్య సతీష్ తదితరులు పాల్గొన్నారు.



హోంగార్డుల పనితీరు ప్రశంసనీయం

- ఆర్మ్‌డ్ రిజర్వు అదనపు ఎస్పి వేముల శ్రీనివాస్

నవతెలంగాణ-భూపాలపల్లి



పోలీసు శాఖలో హోంగార్డుల పనితీరు ప్రశంసనీయమని ఆర్మ్‌డ్ రిజర్వు అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఎస్పి కిరణ్ ఖరే ఆదేశా లతో హెూంగార్డు ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా అర్మడ్ రిజ ర్వు ప్రధాన కార్యాలయంలో ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఆర్ అదనపు ఎస్పీ శ్రీవివాస్ మాట్లాడారు. పోలిస్ శాఖలో ఒక భాగమై, పోలీసులతో సమానంగా నిరంతరం విధులు నిర్వర్తిస్తూ హెూంగార్డులు అందిస్తున్న సేవలు కొనియాడదగినవని అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో బాధ్యతయుతమైన సేవలు అందిస్తున్నారని అన్నారు. పోలీసు శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా విధులు నిర్వర్తించాలన్నారు. చెడు ఆలవాట్లకు దూరంగా ఉం డాలని, ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ కుటుంబ పరిరక్షణ కూడా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నగేష్, రత్నం, ఆర్ఎస్ఐ సురేందర్‌రెడ్డి, పోలీసు అధికారుల సంఘం నేత యాదిరెడ్డి పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేయాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్ తెలిపారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని శాంతి నికేతన్ ఉన్నత పాఠశాల(పాత గుడ్ మార్నింగ్ స్కూల్)లో జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన కోసం సన్నాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన శాంతినికేతన్ ఉన్నత పాఠశాల పాత (గుడ్ మార్నింగ్ స్కూల్)లో నిర్వ హిస్తున్నట్టు చెప్పారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొంటారని అన్నారు. వైజ్ఞానిక ప్రదర్శనకు వచ్చే విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ఆయా కమిటీల కన్వీనర్లు, కో కన్వీనర్లు, సభ్యులు అందరూ జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు. అకడమిక్ మానిటరింగ్ అధికారి కాగితపు లక్ష్మణ్, జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి, రాజగోపాల్, మండల రవీందర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ రాజేష్ , శనిగరపు భద్రయ్య, వివిధ మండలాల ఎంఈఓలు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు రిఫ్రిజిరేటర్ పేలి భారీగా ఆస్తి నష్టం



నవతెలంగాణ-టేకుమట్ల

ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ జరిగి రిఫ్రిజిరేటర్ పేలి మంటలు చెల రేగి భారీగా ఆస్తినష్టం వాటిల్లిన ఘటన టేకుమట్ల మండల రామకృష్ణాపూర్(వి) గ్రా మంలో రైతు ఎడ్ల పోశాలు ఇంట్లో శుక్రవారం జరిగింది.బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం... షార్ట్‌సర్క్యూట్‌తో ఇంట్లోనే వస్తువులు బీరువా, బియ్యం బట్టలతో సహా బీరువాలో దాచుకున్న రూ.2లక్షల నగదు, 14 తులాల బంగారం అగ్నికి ఆహుత య్యాయి. మంటలు చెలరేగే సమయంలో చుట్టుపక్కల వారంతా వచ్చి మంటలు ఆపే ప్రయత్నం చేశారు, గ్రామస్తులు ఫైర్ ఇంజన్‌కి సమాచారం ఇవ్వగా అది వచ్చే సరికి ఇంటిలోని వస్తువులన్నీ కాలిపోయి భారీ ఆస్తి నష్టం జరిగింది. విషయం తె లుసుకున్న ఎస్సై ప్రసాద్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేప ట్టారు. కాగా తమను ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు ఎడ్ల పోశాలు వేడుకున్నాడు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
జనగామ
శనివారం | డిసెంబర్ 07, 2024 | www.navatelangana.com

ఈవీఎం గోదాంను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం, జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోని ఈవీఎం గోదాంను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్‌బాషాషేక్ శుక్రవారం సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా భద్రతానమోదు పుస్తకం, సీసీ కెమెరాల పని తీరు, మంటల నియంత్రణ పద్ధతులను పర్యవేక్షించారు. భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బి. భాస్కర్, బీఆర్ఎస్ ప్రతినిధి రావెల రవి, బీజేపీ ప్రతినిధి ఎ.విజయభాస్కర్, సీపీఎం పార్టీ ప్రతినిధి జోగు ప్రకాష్, జనగాం రాజమండల అధికారి గోపిరాం, ఎన్నికల సూప రింటెండెంట్ శ్రీకాంత్, ఇతర ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గూడ్స్ రైలు బోగీలో పొగలు

- తక్షణమే స్పందించిన రైల్వే అధికారులు
- తప్పిన పెనుప్రమాదం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

కాజీపేట నుండి సికింద్రాబాద్ వైపు వెళ్తున్న గూడ్స్ రైల్లోని ఓబోగిలో పొగలు వెలువడిన సంఘటన జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. బొగ్గులోడుతో వెళ్తున్న వైటీపీ4 అనే గూడ్స్ రైలులో పొగలు వస్తున్నాయని ముందస్తు స్టేషన్ ఘనపూర్ సిబ్బందికి అందిన సమాచారం మేరకు స్థానిక రైల్వే స్టేషన్ లో గూడ్స్ రైలు ఆపివేశారు. పొగలు వస్తున్నాయని సమాచారంతో అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో ఫైర్ ఇంజన్ రైల్వే స్టేషన్ కు చేరుకుంది. విద్యుత్ కు సంబంధించిన కంట్రోలర్ కు స్టేషన్ మాస్టర్ సమాచారాన్ని అందించి, విద్యుత్తు సరఫరా నిలిపివేయించారు. గూడ్స్ రైలులో పొగలు గమనించి తక్షణ చర్యలు చేపట్టారు. దీంతో ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు. పొగలు రావడానికి గల కారణాలు సంబధిత అధికారులు వెతుకుతున్నారు.

అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

- విద్యుత్ సమస్యల పరిష్కారంలో వేగం పెంచాలి
- సమస్యలపై ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సమీక్ష

నవతెలంగాణ-పాలకుర్తి



నియోజకవర్గంలో అభివద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి పంచాయతీ రాజ్‌శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ, విద్యుత్ శాఖ అధికారులతో సమస్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీలో మంజూరైన రోడ్లనిర్మాణ పనులను పూర్తిచేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. పాత పనుల పూర్తిపై దృష్టి పెట్టాలని, గ్రామాల వారీగా వివరాలను సేకరించి కొత్త పనులకు ప్రతిపాదనలు పంపించాలని అన్నారు. అభివద్ధిలో పాలకుర్తిని పరిగెత్తేలా చేయాలని సూచించారు. సిఆర్ఆర్ నిధులతో బీటీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో నెలకొని ఉన్న విద్యుత్ సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు వేగం పెంచాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. విద్యుత్ సమస్యలపై రైతుల నుండి ఎలాంటి ఫిర్యాదులు రాకూడదని తెలిపారు. విద్యుత్ సమస్యల పరిష్కారం పట్ల ప్రత్యేక దష్టి పెట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, ధారావతు సురేష్ నాయక్, నల్ల శ్రీరాములు, పంచాయతీరాజ్ డిఈ రామలింగాచారి, విద్యుత్ శాఖ డిఈ రాంబాబు, ఏడిఈ శ్రీనివాస్, ఏఈలు రాహుల్, రణధీర్, సత్తయ్య లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

రాష్ట్రంలో కొనసాగుతున్న నిరంకుశ పాలన

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగుతుందని మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య విమర్శించారు. డాక్టర్ బీఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. శుక్రవారం నియోజక వర్గ కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మాచర్ల గణేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాజయ్య మాట్లాడుతూ సమసమాజ నిర్మాణ దార్శనికుడు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్అని కొనియాడారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటిసి మారపాక రవి, నాయకులు మహేందర్ రెడ్డి, సురేష్ కుమార్, అక్కిరెడ్డి ఆగారెడ్డి, కనకం గణేష్, కుంభం కుమారస్వామి, తాటికొండ రమేష్, గుండె మల్లేష్ , అశోక్, గాదె రాజు, హీరా సింగ్, తదితరులు పాల్గొన్నారు.

నూతన అంబులెన్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-దేవరుప్పుల



మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అత్యాధునిక సౌకర్యాలతో రూపొందించిన నూతన అంబులెన్స్ సేవలను జెండా ఊపి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి శుక్రవారం ప్రారంభించారు .ఈ సందర్భంగా యశస్వినిరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజ లకు మరింత ఆరోగ్య సేవలు అందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దష్టిసరించారని,మారుమూల ప్రాంతంలోని ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని,ఆపద సమయంలో ఈఅంబులెన్స్ దోహదపడుతుందని తెలిపారు. నాడు వైయస్ రాజశేఖరరెడ్డి కాంగ్రెసు ప్రభుత్వం హయాంలోనే 108 ప్రారభించి ఎన్నో కుటుంబాలకు వెలుగైనారని గుర్తు చేశారు .

ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారులు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు భువనగిరి యాకస్వామి బుక్య సజ్జన్ ,ధర్మారెడ్డి ,ఓడపల్లి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ విగ్రహాన్ని పార్లమెంటులో ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ విగ్రహాన్ని పార్లమెంటులో ఏర్పాటు చేయాలని టీటీఐఎఫ్ ప్రతినిధులు కోరారు. తెలంగాణ తల్లి అయిలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం వరంగల్ లో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్యకు వినతి పత్రం సమర్పించారు. వీరనారి చాకలి ఐలమ్మ పోరాట చరిత్ర భావితరాలకు తెలిసేలా సీబీఎస్ఈ, కేంద్ర సిలబస్‌లో చేర్చాలని, ఐలమ్మ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, ఆర్థికంగా చిట్యాల ఐలమ్మ వారసులను కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని వినతిపత్రంలో కోరారు. ఇద్దరు ఎంపీలు కలిగిన సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీకి జాతీయ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్న దీపాంకర్ భట్టాచార్య ఐలమ్మ విగ్రహాన్ని పార్లమెంట్లో పెట్టే అంశం, ఇతర అంశాలను పార్టీ ఎంపీల దష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చొరవ చూపాలని ఫౌండేషన్ ప్రతినిధులు కోరారు.

ఈ మేరకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఫౌండేషన్ ప్రతినిధుల డిమాండ్లపై చర్చించారు. ఫౌండేషన్ వెల్లిబుచ్చినవి సమంజసమైన డిమాండ్లని, ఐలమ్మ చరిత్రను జాతీయస్థాయిలో ప్రాచుర్యం కల్పించేందుకు లిబరేషన్ పార్టీ కషి చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి చిట్యాల మంజుల, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

అమ్మ చారిటబుల్ ట్రస్టు సహాయం

నవతెలంగాణ-పాలకుర్తి



మండలంలోని లక్ష్మీనారాయణపురం గ్రామానికి చెందిన మద్దికుంట్ల వెంకటేష్ అనారోగ్యంతో ఇటీవలే మరణించగా శుక్రవారం అమ్మా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మృతుడు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు, మృతుడి కుటుంబానికి బియ్యంతో పాటు కూరగాయలను ఉపాధ్యాయుడు చిలకాని భాస్కర్ సహాయంతో అందజేశారు.

ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్ మాట్లాడుతూ పేద కుటుంబాలను ఆదుకోవాలని ట్రస్ట్ ధ్యేయమన్నారు. మతుడి కుటుంబానికి ట్రస్ట్ ఆధ్వర్యంలో సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి జీడి హరీష్, ట్రస్ట్ ప్రతినిధి ఒర్రె కుమారస్వామి, జంపాల రాజు,అనందాసు హరీష్, మతుడి కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళదాం : ఎమ్మెల్యే పల్లా

నవతెలంగాణ-జనగామ



మహా మేధావి, తత్వవేత్త డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్దామని జనగామ ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. డాక్టర్ బీఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ మేధస్సువలనే నేడు దేశంలో స్వయం పాలనను కొనసాగించుకుంటున్నామన్నారు. నేటి రిజర్వేషన్లు ఆయన పుణ్యమే అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రములో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 125 అడుగుల ఎత్తు అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు. దళితబంధును ప్రవేశపెట్టి దళిత కుటుంబాలను మరింత ఆర్థిక పరిపుష్టి చేసేందుకు కేసీఆర్ కృషి చేశారన్నారు. దేశంలో ఏ రాష్ట్ర అసెంబ్లీకి లేనివిధంగా తెలంగాణ రాష్ట్రం అసెంబ్లీకి డాక్టర్ బిఆర్. అంబేద్కర్ పేరు నామకరణ చేసిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ గాడి పెల్లి ప్రేమ లతా రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు విజయ్, కుమార్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి సురేఖ



నవతెలంగాణ-జనగామ

పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితో పాటు జిల్లా కలెక్టర్ రిజ్వానాబాషా షేక్‌లతో కలిసి మంత్రి సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి విషయాల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా జరగాలన్నారు. కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు లబ్ధిదారులకు అందజేయాలన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం ద్వారా అమలు చేస్తోన్న ఆర్థిక సహాయాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాబోయే రోజుల్లో మరిన్ని దేవాలయాల అభివృద్ధి కొరకు ఎటువంటి బేషజాలం లేకుండా 100 శాతం సహకరిస్తామని తెలిపారు. ఈ నేపథ్యంలో జనగామ ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి సీడీపీ నిధులను కేటాయిస్తామని తెలిపారు. అనంతరం బచ్చన్నపేట, జనగామ, నర్మేట, తరిగొప్పుల మండలాలకు చెందిన మొత్తం 225 మంది లబ్ధిదారులకు చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. అలాగే ఈనెల 5న ప్రజాపాలన ప్రజావిజయోత్సవాల సందర్భంగా నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో భాగంగా క్రికెట్ పోటీలో గెలిచిన రెవెన్యూశాఖ బృందానికి మంత్రి మెడల్స్‌తో పాటు కప్పును అందజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్పర్సన్ పోకల జమున,అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్,వార్డు కౌన్సిలర్ స్వరూప, ఆర్డీవో గోపిరాం పాల్గొన్నారు.జిల్లా అధికారులు, లబ్ధిదారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై హింస, దాడులను అరికట్టి రక్షణ కల్పించాలి

- ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య

నవతెలంగాణ-జనగామ



మహిళలపై జరుగుతున్న హింస దాడులను అరికట్టి వారికి రక్షణ కల్పించాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య డిమాండ్ చేశారు. ఐద్వా జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో షామీర్‌పేటలోనిఎస్టీబాలికల హాస్టల్‌లో హింసపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఐద్వాజిల్లా సహాయ కార్యదర్శి పం దిళ్ళ కళ్యాణి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా అహల్య పా ల్గొని సదస్సును ఉద్దేశించి మాట్లాడారు. సమాజంలో సగ భాగంగా ఉన్న మహి ళలకు రక్షణలేకుండా పోయిందన్నారు.రోజురోజుకీ మహిళలపై వివిధ రూపాల్లో దాడులు, దౌర్జన్యాలు, హింస విపరీతంగా పెరిగిపోతుందన్నారు. వీటిని అరికట్ట డంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. మహిళలకు ఎన్నినూతనచట్టాలు వచ్చిన రాజకీయ నాయకులు అండతోఉన్నవాళ్లకే చుట్టాలు అవుతున్నాయన్నారు.

మన రాష్ట్రంలో మహిళలపై జరిగే దాడుల్లో 9వ స్థానంలో ఉందన్నారు.ప్రతి 26 నిమిషాలకు ఒక మహిళ వేధింపులకు గురవుతుందని, ప్రతి 34నిమిషాలకు అత్యాచారానికి బలి అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే 42 నిమిషాలకు లైంగిక వేధింపులకు గురి అవుతుందన్నారు. నమోదైన కేసుల్లో ఐదు శాతం కూడా శిక్షల వరకు చేరడం లేదన్నారు. ప్రభుత్వ సర్వే ప్రకారం 90శాతం హింస బంధువులు, మద్యం కారణమని తెలిసి నవారు. మద్యానికి బానిసలై యువకులు అతి చిన్న వయసులోనే అనారోగ్యం పాలై చనిపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎర్ర అనిత, చింతల శ్రీలత, బండ రమాదేవి, యాదలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు విశ్వేశ్వర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

శుక్రవారం, జిల్లా సమీకత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు విశ్వేశ్వర్ విద్యా శాఖ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వివరిస్తూ జిల్లాలో పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమంతో పాటు గుణాత్మక విద్య అందించేందుకు చేపడుతున్న కార్యక్రమాల గురించి కమిషన్ సభ్యులకు వివరించారు. ఈ నేపథ్యంలో విద్యా కమిషన్ సభ్యులు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రం చాలా చక్కగా పనిచేస్తుందన్నారు. సాంఘిక సంక్షేమ గురుకులం, కేజీబీవీలో విద్యార్థుల కోసం తీసుకుంటున్న చర్యలు బాగున్నాయని, చాలా మంచి క్రమ శిక్షణ ఉపాధ్యాయుల్లో, విద్యార్థుల్లో గమనించానని, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మంచి ఫలితాలను సాధిస్తున్నారని కొనియాడారు. విద్యార్థులకు అందించే ఆహారం పట్ల నాణ్యత ప్రమాణాలు సరిగా ఉండేలా చూసుకోవాలన్నారు.

అంతకుముందు ఘనపూర్‌స్టేషన్ నియోజకవర్గంలో గల వివిధ పాఠశాలలను, భవిత, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి, పరిశీలించారు. ముందుగా జ్యోతిరావుపూలే రెసిడెన్షియల్ పాఠశాలలో ఉదయం అల్పాహారాన్ని పర్యవేక్షించారు. మెనూ ప్రకారం అందుతున్న భోజనం గురించి ఆరా తీశారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వంద శాతం ఉత్తీర్ణత సాధించడానికి ఎలాంటి కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నారు? మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందుతుందా? అని అడిగి తెలుసుకున్నారు. అలాగే అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న పోషక పదార్థాల గురించి అంగన్వాడీ టీచర్లను అడిగి తెలుసుకున్నారు. దివ్యాంగుల కొరకు పనిచేస్తున్న భవిత కేంద్రాన్ని తనిఖీ చేసి, వారి కోసం చేపడుతున్న కార్యక్రమాల గురించి మండల విద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆశ్రమ బాలిక గురుకుల పాఠశాల విద్యార్థినులతో మాట్లాడారు. అక్కడ అందుతున్న సదుపాయాల గురించి ఆరా తీయగా, పౌష్టిక ఆహారాన్ని అందించాలని, ఎప్పటికప్పుడు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్య సమస్యలు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎం.రమేష్, బీసీ సంక్షేమ అధికారి రవీందర్, సాంఘికసంక్షేమఅధికారి విక్రమ్, గిరిజన సంక్షేమ శాఖ అధికారిణి ప్రేమకళ, జిల్లా సంక్షేమ అధికారి ఫ్లోరెన్స్, ఇంటర్ జిల్లా విద్యా అధికారి జితేందర్, జిల్లా ఉమ్మడి పరీక్షల విభాగం కార్యదర్శి చంద్రభాను, జిల్లా సమగ్ర శిక్ష కో-ఆర్డినేటర్‌లు బొమ్మరబోయిన శ్రీనివాస్, గౌసియాబేగం, నరసిం హారావు, రమేష్ శ్రీకాంత్ రెడ్డి, జెడ్పీహెచ్ఎస్ ఎం.సంపత్, శ్రీకాంత్ రెడ్డి, ఏపీఓ శ్రీధర్, డిసిఇబి సహాయ కార్యదర్శి మెరుగు రామరాజు, వివిధ మండలాల విద్యా శాఖ అధికారులు కొమురయ్య, రాజేందర్, విష్ణుమూర్తి గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్‌లు శ్రీనివాసరావు, కుమారస్వామి, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం)ను ఆదరించి ప్రజా ఉద్యమాలకు చేయూతనివ్వండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-జనగామ



జిల్లాలోని ప్రజలు సీపీఐ(ఎం)ను ఆదరించి ప్రజా ఉద్యమాలకు చేయూతనివ్వండి అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి కోరారు. ఈనెల 27, 28 తేదీల్లో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో జరుగు సీపీఐ(ఎం) 3వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం జనగాం మండలం పసరమడ్లలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో సీపీఐ(ఎం) ఇంటింటి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కనకా రెడ్డి మాట్లాడుతూ సీపీఐ (ఎం) ప్రజా ఉద్యమాలకు మహాసభలకు ఆర్థికంగా సహకరించి జయప్రదం చేయాలని కోరారు. పసరమడ్లలో ఇంటింటికి తిరిగి విరాళాలు సేకరించారు. గ్రామ ప్రజలు సీపీఐ(ఎం) పార్టీని ఆదరించి ఆర్థిక సాయం చేశారు. ఆర్థిక సహాయం చేస్తున్న గ్రామ ప్రజలకు జిల్లా కమిటీ నుండి గ్రామ కమిటీ నుండి కతజ్ఞతలు తెలిపారు. సీపీఐ(ఎం) జిల్లా మహాసభలో జనగామ జిల్లా వ్యవసాయపరంగా, పారిశ్రామికంగా, విద్యా, వైద్య రంగంలో జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేయడం కోసం భవిష్యత్తులో పోరాటాల నిర్వహణ కోసం తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ మహాసభల సందర్భంగా నిర్వహించు బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, గ్రామ కార్యదర్శులు బెజ్జరబోయిన మల్లేష్, గడ్డం ప్రభాకర్, గ్రామ నాయకులు గంధమాల యాదగిరి, బెజ్జరబోయిన కృష్ణమూర్తి, బోయిన ఎల్లయ్య కడారి సోమన్న, రావుల రాములు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ భవన నిర్మాణానికి మంత్రి భూమి పూజ

నవతెలంగాణ-జనగామ



టీఎన్జీవోస్ నూతన భవన నిర్మాణానికి నిర్వహించిన భూమి పూజ కార్యక్రమానికి అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొని, భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి, ఘనపూర్ (స్టేషన్) ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మునిసిపల్ ఛైర్పర్సన్ పోకల జమున ఈ భూమి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ టీఎన్జీవో భవన నిర్మాణానికి తమవంతు కషి చేస్తానన్నారు. ప్రజాపాలన సాగిస్తున్నకాంగ్రెస్ ప్రభుత్వానికి ఉద్యోగులు పూర్తిస్థాయిలో సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్, టీఎన్జీవోస్ ఛైర్మన్ ఖాజా షరీఫ్, యూనియన్ నాయకులు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రుణభారం ఉన్నా ప్రజా సంక్షేమంపై దృష్టి

- పదేళ్లలో చేయండి ఏడాదిలో చేశాం
- రైతులను ప్రోత్సహించేందుకు 500 బోనస్
- ఇందిరమ్మ ఇండ్లతో తీరనున్న పేదల కల
- ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం
- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



గతపదేళ్ల బీఆర్ఎస్ అసమర్థ పాలనలో ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చడంతో, రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్నప్పటికీ, రాష్ట్రంపై రుణభారం ఉన్నప్పటికీ సీఎం రేవంత్ రెడ్డిఆధ్వర్యంలో రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమం కోసం కృషిచేస్తూ నెలకు రూ. 6,500కోట్లు వడ్డీ చెల్లిస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. ఏడాది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రజా పాలనను పురస్కరించుకొని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శుక్రవారం మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నింటినీ క్రమం తప్పకుండా అమలు చేస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో రైతులకు 10 కోట్ల రుణమాఫీ చేసిందని, చేసిన రుణమాఫీ రైతుల రుణాలకు వడ్డీలకే సరిపోయిందని తెలిపారు. ఏడాదిలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం 21 వేల కోట్ల రూపాయలు రైతులకు రుణమాఫీ చేయడం దేశానికి ఆదర్శంగా నిలిచిందని, సంతృప్తిని కలిగించిందని తెలిపారు. పేదల పేరుతో గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి కాలేదని, అర్హులైన పేదలకు అందలేదని, నాణ్యతలేని ఇండ్లను నిర్మించారని తెలిపారు.

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రజా పాలనలో పేదల కల సాకారం అయ్యేందుకు నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.లక్షల నుండి రూ.10లక్షలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పెంపు లాంటి కార్యక్రమాలు చేపట్టడంతో ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. గత ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేయడంతో కాంగ్రెస్ ప్రభుత్వం 50 వేల ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిందని తెలిపారు. డ్వాక్రా మహిళలందరిని కోటీశ్వరులను చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సంకల్పిస్తున్నారని అన్నారు. కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో అందించడం సంతోషంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో డబ్బులిస్తే తప్ప, పార్టీ మారితే తప్ప చెక్కులు ఇచ్చే వాళ్ళ కాదని విమర్శించారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పూర్తిస్థాయిలో రెండు కళ్లలా ముందుకు సాగాలనే దృఢ సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు విశ్రాంతి తీసుకోకుండా అహర్నిశలు కృషి చేస్తూ ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. నష్టాన్ని తట్టుకొని రాష్ట్రాన్ని అభివద్ధి పథంలో ముందుకు నడపాలన్న ఆకాంక్షతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తూనే, కష్టపడే ప్రతి రైతుకు గుర్తింపు దక్కాల అన్నదే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని, రైతులు పండించిన ధాన్యానికి క్వింటాలకు 5 బోనస్ అందించడంతో ఒక్కో రైతు లక్షల్లో లబ్ధి పొందడం ఎంతో తృప్తినిస్తుందని అన్నారు.

సాగు చేసుకునే వారికే ప్రతిఫలం దక్కుతుందని, రైతు బంధువుగా సీఎం రేవంత్ రెడ్డి రైతు గుండెల్లో నిలిచాడని తెలిపారు. స్కిల్ యూనివర్సిటీని రాష్ట్రంలో ప్రారంభించడంతో నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు ఉంటాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన లో పాలకుర్తి నియోజకవర్గం వర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్లను కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో పూర్తిచేసి రైతులందరికీ సాగునీరు అందిస్తామన్నారు. పాలకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తామని, పాలకుర్తి, తొర్రూరు బస్టాండ్లను అభివద్ధి చేస్తామని తెలిపారు. ఏడాదిలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివద్ధి సంక్షేమ పథకాలు సామాన్య ప్రజానీకానికి, రైతాంగానికి ఎంతగానో తప్తినిచ్చేందుకు దోహదపడ్డాయని తెలిపారు. ఏడాది కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనకు సహకరించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ఏడాది ప్రజా పాలన ప్రజలకు సంతృప్తినిచ్చింది

ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మంజుల భాస్కర్ నాయక్

నవతెలంగాణ-పాలకుర్తి



కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది ప్రజా పాలన ప్రజలకు సంతృప్తినిచ్చిందని ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ లావుడియా మంజుల భాస్కర్‌నాయక్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది ప్రజా పాలనను పురస్కరించుకొని శుక్రవారం మంజుల భాస్కర్ నాయక్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను క్రమం తప్పకుండా అమలు చేయడంతో ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల భరోసా కలిగిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కొలువు దీరిన వెంటనే మహిళల ఆత్మగౌరవాన్ని పెంపొందించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించారని తెలిపారు. రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించాలనే సదుద్దేశంతో గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారని అన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన సన్నరకం ధాన్యానికి క్వింటాలుకు 500 బోనస్ ఇవ్వడంతో రైతుల్లో ఆనందం వెల్లువిరిసిందని తెలిపారు. కే 500 గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ప్రతి మహిళను కోటీశ్వరులను చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేయడంతో అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను అందించడంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కషి చేస్తుందని తెలిపారు. పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా నిలిచిందని అన్నారు.

వ్యవసాయ మార్కెట్లను అభివృద్ధి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ద్రుడ సంకల్పంతో ముందుకు సాగుతుందని అన్నారు. హామీలన్నింటినీ ఒక్కొక్కటిగా అమలు చేసేందుకు సహసపేతమైన నిర్ణయాలు తీసుకుంటున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, అన్నివర్గాల ప్రజలకు సమన్యాయ జరగాలన్నదే లక్ష్యంగా కులగణనకు శ్రీకారం చుట్టిందన్నారు. సబండ వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలన పట్ల మంచి నమ్మకం, విశ్వాసంతో ఉన్నారన్నారు. ప్రజల ప్రయోజనాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధ్యమన్నారు.

డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌కు కొమ్మూరి నివాళి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



డాక్టర్ బిఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జనగామ ఆర్టీసీ బస్టాండ్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి శుక్రవారం వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రతి వ్యక్తికి సమాన విద్య ఉపాధి, రక్షణ, సమన్యాయ పొందుతున్నామంటే అది అంబేద్కర్ చలవేనన్నారు. ప్రజాస్వామ్యంలో దాగున్న నియంతృత్వాన్ని ప్రశ్నించి అంబేద్కర్‌ను ప్రపంచ దేశాలతో పాటు ఐక్యరాజ్యసమితి సింబల్ ఆఫ్‌నాలెడ్జిగా గుర్తించాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ లక్ష్మీ నారాయణ, నాయకులు డాక్టర్ రాజమౌళి, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, జనగామ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, జిల్లా మహిళ అధ్యక్షురాలు బడికే ఇందిర, జనగామ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి మల్లారెడ్డి, కౌన్సిలర్ లు రామ్ చందర్, జక్కుల అనిత, బొట్ల శ్రీనివాస్, బొట్ల నర్సింగరావు, మాజీ కౌన్సిలర్ మేడ శ్రీనివాస్, సేవాదళ్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సుంకరి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల లక్ష్యం ఉన్నతంగా ఉండాలి

టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్

సిద్ధార్థ హై స్కూల్‌లో స్వయం పాలన దినోత్సవం

నవతెలంగాణ-కురవి

ప్రతి విద్యార్థి లక్ష్యం ఉన్నతంగా ఉండాలని, దానిని చేరుకోవడానికి అంకితభావంతో కృషి చేయాలని టియుడబ్ల్యూజే(ఐజేయు) మహబూబాబాద్ జిల్లాఅధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ అన్నారు. కురవి మండల కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్‌లో శుక్రవారం జరిగిన స్వయంపాలన దినోత్సవ వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో 46మంది



విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించారు. విద్యార్థులందరూ వారికి ఇచ్చిన ఉపాధ్యాయ పోస్టు చాలా చక్కగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ... గురువును మించిన దైవం లేదని, మనం ఏ రంగంలో విజయం సాధించాలన్నా ప్రతి రంగంలోనూ మనల్ని ముందుకు నడిపే శక్తి గురువు మాత్రమే అన్నారు.పదో తరగతిలో అధిక ఉత్తీర్ణత సాధించిన వారికి తన సోదరుడు స్వర్గీయ భాస్కర్ పేరిట బహుమతులు ప్రధానం చేస్తానని హామీ ఇచ్చారు. స్వయంపాలన దినోత్సవంలో ప్రధానోపాధ్యాయులుగా బి రోజా, కరస్పాండెంట్ దడిగల మణికంఠ, డీఈవోగా అంజి, ఎంఈఓగా బి మౌనిక వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అల్వాల కార్తీక్, కరస్పాండెంట్ అల్వాల ఉమా, ఉపాధ్యాయులు వెంకన్న, జ్యోతి, నవ్య, లక్ష్మి, స్వప్న, రేణుక పాల్గొన్నారు.

అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య

నవతెలంగాణ-గార్ల

అప్పుల భాధతతో మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన యువ కౌలు రైతు భూక్య భద్రు(35) ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం రాత్రి చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కౌలు రైతు భద్రు నాలుగేండ్లుగా సుమారు రెండెకరాల భూమిని కౌలుకు తీసుకొని అందులో పత్తి,మిర్చి పంటలను సాగు చేస్తూ జీవనం



సాగిస్తున్నాడు.ఈ ఏడాది సైతం సాగు చేయగా ప్రతికూల వాతావరణ పరిస్థితుల వల్ల పంట పూర్తిగా దెబ్బతిన్నంది. పంట సాగు కోసం రూ.3లక్షల వరకు అప్పు చేయగా ఎలా తీర్చాలనే మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. పనులకు వెళ్లివచ్చిన కుటుంబ సభ్యులు గమనించి స్థానిక సీహెచ్‌సీ ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం మహబూబాబాద్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. కౌలు రైతు భద్రు పుట్టుకతోనే మూగ, చెవిటి వాడు. ఇతనికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

కౌలు రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న యువ కౌలు రైతు భద్రు కుటుంబాన్ని ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి డిమాండ్ చేశారు.

బీరు సిసాలో చెత్తాచెదారం

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రంలోని లక్ష్మీ వైన్స్‌లో కింగ్ ఫిషర్ బీర్ బాటిల్ కొన్న యువకుడికి చేదు అనుభవం ఎదురైంది. బీర్ ఓపెన్ చేయగా.. అందులో చెత్తాచెదారం దర్శనమిచ్చింది. దీంతో షాక్‌కు గురైన యువకుడు వైన్‌షాప్‌కు వెళ్లిప్రశ్నించగా.. వైన్ షాప్ సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. దీంతో యువకుడు తమ ప్రాణాలు పోతే ఎవరిది బాధ్యత అని ఆందోళనకు దిగాడు.



ఉన్నత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఆందోళన చేస్తున్న సమాచారాన్ని తెలుసుకున్న ఎస్సై మురళీధర్‌రాజ్ ఘటన స్థలానికి చేరుకొని గొడవ జరకుండా చర్యలు చేపట్టారు.

ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలపై రుణాలు నిరాకరించడం సరికాదు

ఏఐకేఎంఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రామగిరి బిక్షం, బానోత్ నరసింహులు

నవతెలంగాణ-బయ్యారం

గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతంలో వ్యవసాయం చేస్తున్న పోడు సాగుదారులకు ఇచ్చిన ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలపై బ్యాంకుల్లో రుణాలు ఇవ్వకుండా నిరాకరించడం సరైంది కాదని అఖిల భారత రైతు కూలీ సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు రామగిరి బిక్షం, బానోత్ నరసింహులు విమర్శించారు. శుక్రవారం స్థానిక గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఆ



సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ దశాబ్దాల పోరాటాలతో పోడు భూముల పట్టాలు సాధించుకుంటే, నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో పోడు భూముల పట్టాలపై రైతులకు బ్యాంకుల్లో రుణాలు ఇవ్వకుండా అనేక ఇబ్బందులు గురి చేస్తున్నారని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన పట్టాలు చెల్లుబాటు కావని బ్యాంకు అధికారులు మాట్లాడడం తగదన్నారు. బ్యాంకులో రుణాలు ఇవ్వకపోతే పేద రైతులు ఎలా వ్యవసాయం చేస్తారని వారు ప్రశ్నించారు. తక్షణమే వడ్డీ చెల్లింపులతో సంబంధం లేకుండా బ్యాంకుల్లో రుణాలు కలిగి ఉన్న రైతులందరికీ మాఫీ చేయాలని లేనియెడల రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల నాయకులు ధరావత్ మంగీలాల్, బీరెడ్డి సంగన్న, వీరబోయిన ఐలయ్య, కొదుమూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలి

నవతెలంగాణ-పెద్దవంగర

ఎన్నికల ముందు పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి వెంటనే అమలు చేయాలని బీజేపీ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములుగౌడ్, మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్‌యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోపై బీజేపీ చార్జిషీట్ విడుదల చేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో పాలకుర్తి సోషల్ మీడియా కో కన్వీనర్ కట్టోజ్ భాస్కర్, నాయకులు కోట కుమార్, పనికరి యాకయ్య, సుమన్, సాయికుమార్, అన్వేష్, పవన్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా మహిళా కార్యదర్శిగా బండి విజయ

నవతెలంగాణ-చెన్నారావుపేట

నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వరంగల్ జిల్లా మహిళా కార్యదర్శిగా బండి విజయ ను నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ చైర్మన్ అయిలినేని శ్రీనివాస రావు ఆదేశాల మేరకు ఎన్నుకున్నట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్, చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ తెలిపారు. నాపై నమ్మకంతో భాధ్యతయుతమైన పదవిని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మహిళా కార్యదర్శిగా నియమించి, సహకరించిన వారికి విజయ కృతజ్ఞతలు తెలిపారు.

కోరం లేక మున్సిపల్ సమావేశం వాయిదా

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు పురపాలక సంఘం సాధారణ సమావేశం శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరగాల్సి ఉండగా కోరం పూర్తి గాక సమావేశాన్ని వాయిదా వేసినట్లు మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ తెలిపారు. ఈ సమావేశంలో ఇంజనీరింగ్ విభాగం నుండి 22అంశాలు, ఆరోగ్య విభాగం నుండి 11 అంశాలు, పట్టణ ప్రణాళిక విభాగం నుండి మూడు అంశాలు, జనరల్ విభాగం నుండి 9 అంశాలు చర్చించి పాలకమండలి ఆమోదం పొందాల్సి ఉంది. కోరంపూర్తి కాకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేయడంతో వివిధ అభివృద్ధి పనులు, ఆమోదం పొందాల్సిన వివిధ పద్ధతులు పెండింగ్లో పడ్డాయి.

గృహ ప్రవేశవానికి హాజరైన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని సోమవారం గ్రామానికి చెందిన పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి పసాదరావు సోద రుడి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమరాజ శేఖర్, తూనం శ్రవణ్, నాయకులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

తొర్రూరులో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం

నవతెలంగాణ-తొర్రూరు

మహిళలను సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పని చేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. శుక్రవారం తొరూర్ పట్టణంలో రాష్ట్ర ప్రజా ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి చేయూతనిస్తూ.. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్యాంటీన్ నిర్వాహకులు అమ్మ చేతి వంట అనుభూతి కలిగేలా నాణ్యతతో అందించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ప్రభుత్వం 150ఇందిర మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి పెద్దపీఠ వేస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వార్డు కౌన్సిలర్లు, నియోజకవర్గ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ వాహనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

తొర్రూరు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అధ్యక్షతన 15వ ఆర్థిక సంఘం నిధులతో ఖరీదు చేసిన 2ట్రాక్టర్లు, 1డోజర్‌ను పాలకుర్తి ఎమ్మెల్యే మామి డాల యశస్వినిరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వాహనాల వినియోగంతో పారిశుధ్య సమస్య



మరింత మెరుగు పడుతుందన్నారు. ప్రజలు తమ ఇంటిలోని తడి,పోడి చెత్తను వేరు వేరుగా మున్సిపల్ వాహనాలకు అందించాలని కోరారు. పట్టణంలో పారిశుధ్య సమస్య లేకుండా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్, వైస్ చైర్మన్ జినుగా సురేందర్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నిరంజన్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,కౌన్సిలర్లు,కో-ఆప్షన్ సభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కౌన్సిలర్లకు అవమానం

మున్సిపల్ కౌన్సిలర్, ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు

తొర్రూరు మున్సిపాలిటీలో కొత్త ట్రాక్టర్స్, డోజర్‌లను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి చేతుల మీదుగా శుక్రవారం జరిగిన ప్రారంభోత్సవానికి బీఆర్ఎస్ కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులను మున్సిపల్ కమిషనర్, చైర్మన్‌లు ఆహ్వానించకుండా అవమానం పరిచారని మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు ఆరోపించారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు బిఆర్ఎస్ కౌన్సిలర్లు నిరసన చేపట్టి కార్యాలయ సిబ్బందికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొర్రూరు మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంగా మారుస్తున్నారని, మున్సిపల్ ఆధ్వర్యంలో అధికారికంగా నిర్వహించిన అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకల్లో బీఆర్ఎస్ కౌన్సిలర్లకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని, మున్సిపాలిటీ



ఎజెండా మీటింగ్‌ను బీఆర్ఎస్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు బహిష్కరించినట్టు తెలిపారు. సమా వేశంలో పాల్గొనకుండా ఎమ్మెల్యే వెళ్లి పోయారని, మున్సిపల్ కమిషనర్, చైర్మన్‌లు సొంత నిర్ణయాలు తీసుకోవడం సరికాదని వాపోయారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు సభ్యులు పేర్ల యమున జంపన్న, ధరావత్ సునీత జై సింగ్,కర్నె నాగజ్యోతి నాగరాజు, గుగులోత్ శంకర్, చకిలేల అలివేణి, తూర్పాటి సంగీత రవి, కో ఆప్షన్ సభ్యులు కుర్ర కవిత శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉపేందర్ కుటుంబానికి అండగా టీపిటిఎఫ్

సంఘం తరఫున రూ.లక్షా5వేల ఆర్థికసాయం

నవతెలంగాణ-బయ్యారం

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఉపాధ్యాయుడు సంద్ర ఉపేందర్ కుటుంబానికి టీపీటీఎఫ్ అండగా ఉంటుందని మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్, ప్రధాన కార్యదర్శి పి. విష్ణు వర్ధన్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం టీపీటీఎఫ్ సంఘం తరుపున బాధిత కు టుంబానికి రూ.లక్షా 50వేల ఆర్థిక సాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. మండల



పరిధిలోని గంధంపల్లి గ్రామానికి చెందిన ఉపేందర్‌రావు సంతాప సభను తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆయన స్వగృహంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్, ప్రధాన కార్యదర్శి పి. విష్ణువర్ధన్‌రెడ్డిలు మాట్లాడారు. డీఎస్సీ-2024ద్వారా నియామకమై ప్రాథమిక పాఠశాల పులుసవారి గుంపు, గంగారం మండలంలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు సంద్ర ఉపేందర్‌రావు మొదటి నెల జీతం అందుకోకుండానే గత నెల 25న పాఠశాలకు వెళ్తుండగా రోడ్ యాక్సిడెంట్లో అకాల మరణం చెందడం బాధాకరమని అన్నారు.కారుణ్య నియామకం ద్వారా ఉపేందర్‌రావు భార్యకు ఉద్యోగం ఇప్పించడం, ఫ్యామిలీ పెన్షన్ మంజూరు చేయించడం లాంటి అన్ని రకాల ప్రయోజనాలు ఆ కుటుంబానికి అందించే వరకు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ చుంచు శ్రీశైలం, జిల్లా నాయకులు మల్లెల సాంబయ్య, రాచకొండ ఉపేందర్, జి.కిషన్, బయ్యారం మండల ప్రధాన కార్యదర్శి ఎం భావ్ సింగ్, గార్ల మండల అధ్యక్ష, కార్యదర్శులు పి.యాదగిరి, బి బాలాజీ, గంగారం మండల అధ్యక్షులు పి. వీరస్వామి, కొత్తగూడ అధ్యక్ష కార్యదర్శులు టి.రమేష్, నరసింహారావు, మహబూబాబాద్, కురవి, సీరోల్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గణపురం బిక్షపతి, సరెడ్డి రామలింగారెడ్డి, గుండ్ల విజయ్ కుమార్, ఓదెల శివకుమార్, ఏ. బాబురావు తదితరులు పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్ క్రీడలో రాష్ట్ర స్థాయికి విద్యార్థి సాయితేజ

నవతెలంగాణ-నల్లబెల్లి

నందిగామ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న భూమా సాయితేజ సాఫ్ట్‌బాల్ క్రీడలో అండర్-17 వి భాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి డిసెంబర్ 7వ తేదీ నుండి నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌ల జరిగే



రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని వ్యాయామ ఉపాధ్యాయుడు నాగరాజు తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన సాయితేజను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, పాఠశాల ఉపాధ్యాయ బృదం, తోటి విద్యార్థులు అభినందించారు.

విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో రాబిన్ హుడ్ ఆర్మీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వ ర్యంలో పిల్లలకు పోషక ఆహారం అందించాలనే ఉద్దేశంతో శుక్రవారం విద్యార్థులకు 21వసారి రాబిన్ హుడ్



ఆర్మీ సంస్థ సభ్యులు స్వచ్ఛందంగా విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లను అందించారు. స్వచ్ఛంద సంస్థ సభ్యులను ఎంఈవో వసంత అభినందించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్, ఉపాధ్యాయులు బద్రీనాథ్, గోవర్ధన్ సభ్యులు వైనాల మధు, కడియాల విజయ్, కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

మహబూబాబాద్ డిఈఓ రవీందర్‌రెడ్డి

నవతెలంగాణ-కురవి

పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నట్లు మహబూబాబాద్ జిల్లా డీఈవో రవీందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు 100శాతం హాజరుకావాలని, ఉపాధ్యాయులు ప్రతిరోజు అన్ని సబ్జెక్టులలో స్లిప్ టెస్ట్ నిర్వహించాలని సూచించారు. వందశాతం ఫలితాలు



సాధించాలన్నారు. పదో తరగతి విద్యార్థులకు అందరికీ స్టడీ మెటీరియల్, స్నాక్స్‌లను దాతల ద్వారా అందేలా చూడాలని కోరారు. పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు లేకుండా శుభ్రంగా ఉంచాలన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం శుభ్రంగా మెనూ ప్రకారం ఉండేలా చూడాలని పాఠశాల ప్రధానోపాధ్యాయున్ని ఆదేశించారు. కార్యక్రమంలో ఏసీజీఈ మందుల శ్రీరాములు, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, ప్రధానోపాధ్యాయులు వహీద్, ఏఎస్ఓ, సంతోష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు వెన్ను దన్నుగా నిలవాలి

మరిపెడ ఎంఈఓ జి అనిత దేవి

నవతెలంగాణ-మరిపెడ

దివ్యాంగులకు ప్రతి ఒక్కరూ వెన్నుదన్నుగా నిలవాలని మరిపెడ విద్యాశాఖ అధికారి జి అనితదేవి అన్నారు. శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం దగ్గర ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా 'భవిత' కేంద్రంలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు, వారి తల్లిదండ్రులకు ప్రత్యేక మండల వనరుల కేంద్రంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. స్పెషల్ ఎడ్యుకేటర్స్ శ్రీవేణి, చంద్రశేఖర్, సుజాత ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరై అనిత దేవి మాట్లాడుతూ విద్యార్థులకు మనోధైర్యాన్ని అందించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు తల్లిదండ్రులు,



తోబుట్టువులు, సహచరులు, బంధువులు అండగా నిలవాలని ఆ తర్వాత మొత్తం సమాజం వారికి వెన్ను దన్నుగా ఉండి వారిలో ఉన్న ప్రత్యేక సామర్థ్యాలను గుర్తించి ఆ దిశగా వారిని ప్రోత్సహించాలని, వీరు మనందరికన్నా ఎక్కువ మనోబలాన్ని కల్గి ఉంటారని, మన సమాజం కూడా వీరిని అత్యంత శక్తివంతులుగా చూడాలన్నారు, పిల్లలు వారి తల్లిదండ్రులు దేనికి జంకకుండా వారి చదువును కొనసాగించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక ప్రతినిధి ఫిజియోథెరపిస్ట్ నిశాంత్ మాట్లాడుతూ కొంతమంది పిల్లలకు రుయా, బర్డ్ హాస్పిటల్ తిరుపతిలో ఆపరేషన్ చేసిన తర్వాత విద్యార్థుల శారీరక సామర్థ్యం మెరుగైందని, వారికి ఇంకా కొన్ని ఆపరేషన్స్ అవసరం ఉందన్నారు. ఆ తర్వాత హాజరైన విద్యార్థులకు ఆటల,పాటల మాటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీతారాంపూర్ క్లస్టర్ ఉపాధ్యాయులు రామచంద్రు, విద్యార్థులు లక్ష్మణ్, ధనుష్, శిరీష, పావని, నవీన్, గౌతమ్, దీక్షిత, రక్షిత, చిన్ని, పింకీ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ డాక్టర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని నిర్వహించారు. పట్టణంలో కోర్టు ముందు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి అంబేద్కర్ సంఘం దళితరత్న సంజీవరావు అధ్యక్షతన వహించగా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, డీఈ పెరుమాండ్ల విజయ్‌కుమార్, బీసీ ఎస్సీ, కార్పొరేషన్ మున్సిపల్ అధికారులు, సుధాకర్, ఎస్సీ ఎస్టీ బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు పొన్నాల యుగేందర్, రామకృష్ణ, టి ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి కొండ్ర ఎల్లయ్య, మా అసోసియేషన్ కార్యదర్శి మందుల రఘు, రాష్ట్ర కార్యదర్శి తప్పట్ల వీరన్న ,జిల్లా కార్యదర్శి నిరుడు సామేలు , దుడ్డుల రామ్మూర్తి, పోలేపాక వెంకన్న మహిళలు అంబేద్కర్‌వాదులు పాల్గొన్నారు. ఉషోదయ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల మైదానంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పాలబిందెల మల్లయ్య వాకర్ నాయకులు తండ సదానందం నల్లు సుధాకర్‌రెడ్డి, దాసరి ప్రసాద్, కళ్లెం వెంకట్ రెడ్డి, కాపరబోయిన శ్రీనివాస్,ఇమ్మడి కష్ణ మూర్తి,సామ గోవర్ధన్, ఆకుల రాజు, నక్క నాగార్జున, డాక్టర్ వీరన్న కన్న అశోక్,ముల్లంగి వెంకట్ రెడ్డి, సుంకర వెంకటేశ్వర్లు, జంగం రవి, శామ్ పాల్గొన్నారు

మరిపెడ : మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో శుక్రవారం అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. అంబేద్కర్ యూత్ అధ్యక్షులు ఎడెల్లి వెంకటేష్, స్థానిక 11వ వార్డు కౌన్సిలర్ ఎడెల్లి పరశురాములు, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అర్పించారు. కార్యక్రమంలో యూత్ కమిటీ కార్యదర్శి ఎడెల్లి అశోక్, కోశాధికారి ఇరుగు హరీష్, కమిటీ సభ్యులు భాషిపంగు మల్సూర్, భాషిపంగు సాయిరాం మట్టె జగదీశ్, తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

మండలంలోని అబ్బాయిపాలెంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 68వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలదండలతో అలంకరించి సత్కరించి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ అధ్యక్షులు జినక నాగరాజ్, జినక ఉపేందర్, రాజు, చిన్న ఉపేందర్, జినక ప్రకాష్, జిన్నా దిలీప్, నందిపాటి శ్రీరామ్, కత్తుల శ్రీనివాస్, జినక ఉపేందర్, తదితరులు ఉన్నారు. ప్రగతి సేవ సమితి ఆధ్వర్యంలో మండల కార్యాలయంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలదండలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆర్డినేటర్ ఐనాల పరశు రాములు, సెక్టార్ కో ఆర్డినేటర్ బాషిపంగు వీరబాబు , ఆఫీస్ ఇంచార్జీ జినక సువార్త , వివిధ గ్రామాల కో ఆర్డినేటర్ లు మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు. కేవీపీఎస్ ఆధ్వర్యంలో మరిపెడ పట్టణంలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్న లచ్చయ్య, మండల బాధ్యులు బాణాల ఎల్లయ్య, పట్టణ నాయకులు గంగుల వెంకటేష్, పత్తిపాటి వినయ్, జినక అరుణ, లలిత, ఉమా తదితరులు ఉన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ బాష్పంగు రవికాంత్ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఎస్కే తాజుద్దీన్, మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అప్సర్, మరిపెడ మైనార్టీ పట్టణ అధ్యక్షులు అజీజ్,మరిపెడ మండలం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జాటోత్ సురేష్ నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సైదులు, బానోత్ చీనా, లక్ష్మణ్, అమ నాయక్, కారంపొడి ఉపేందర్, వీరోజి చంద్రయ్య, పాషా,లెజెండ్ పరశురాములు, ఇద్దయ్య మేఘనాథ్, రవి, అఖిల్, కాంగ్రెస్ కార్యకర్తలు, పాల్గొన్నారు. జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బయగాని రామ్మోహన్ పుష్పగుచ్చాలతో ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జనార్ధనాచారి, దేవుల, శ్రీశైలం, నెహ్రూ, స్వప్న, ప్రకాష్, రమేష్‌రెడ్డి, శౌరి, ప్రసాదరావు, జహేదా బేగం, సురేష్, బాబురావు, సుధా, విద్యార్థులు పాల్గొన్నారు.



పెద్దవంగర : అంబేద్కర్ ఆదర్శప్రాయుడని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ జాను, మార్కెట్ డైరెక్టర్ బానోత్ గోపాల్‌నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు గద్దల ఉప్పలయ్య, దుంపల ఉప్పలయ్య, దంతాలపల్లి ఉపేందర్, జాటోత్ వెంకన్న, బానోత్ వెంకన్న, బోనగిరి లింగమూర్తి, చిలుక సంపత్, సుంకరి అంజయ్య దేవా, వెంకన్న పాల్గొన్నారు.

బయ్యారం : మండల దళిత సంఘాల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలో నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ నగర్‌లో, బయ్యారం, గంధంపల్లి మెయిన్ రోడ్డులోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్‌రెడ్డి, చెరుకుపల్లి నాగమ్మ, నర్సయ్య, మాజీ వార్డ్ మెంబెర్ జినక రేణుక లక్ష్మణ్, ఐఎన్.టియుసి కార్యదర్శి బరిగల ఉపేందర్, ఎమ్మార్పీఎస్ నాయకులు మంద కష్ణ, పోతురాజు కష్ణ, గంట శ్రీనివాస్, రవి, గణేష్, బాలరాజ, తుడుం రాజేష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ వి.వి.గిరి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి అంబేద్కర్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పి.ఓ సంతోష్, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కురవి : మండల కేంద్రంలోని గుడి సెంటర్లో అంబేద్కర్ యువజన సంఘం, దళిత సంఘాలు,కబడ్డీ అసోసియేషన్, ఎస్ఎఫ్ఐ,విద్యార్థి సంఘం, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలోశుక్రవారం 68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు కిన్నర మల్లయ్య, ఇరుగు వెంకన్న, గంధసిరి శ్రీనివాస్, జ్యోతిబసు, మాట్లాడారు. కార్యక్రమంలో కట్ల కష్ణయ్య మిరియాల శ్రీనివాస్ బొల్లం ఉప్పలయ్య,చిప్పరపల్లి సైదులు, ఇరుగు వీరభద్రం,వెంపటి సైదులు, నూకల అన్వేష్ ఉమెన్స్ క్రీడాకారులు ప్రవళిక, వసంత, పావని, దీపిక కొలిపాక వీరేందర్, అఖిల్ సోమయ్య, మల్లమ్మ పాల్గొన్నారు.

తొర్రూర్ రూరల్ : హరిపిరాల గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా గ్రామంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విగ్రహ కమిటీ అధ్యక్షుడు తలారి అశోక్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తను రాసిన రాజ్యాంగాన్ని ఒక వర్గానికి ఒక మతానికి కాకుండా అన్ని వర్గాలకు అన్ని కులాలకు అన్ని ప్రాంతాలకు సమాన న్యాయం జరిగేలా రచించిన ఘనత అంబేద్కర్‌దేనని కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్ గ్రామ అధ్యక్షులు తోట అశోక్, రావుల కిషన్‌రెడ్డి, దస్తగిరి, రామగిరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో ఇద్దరికి రిమాండ్

. నవతెలంగాణ-మహదేవపూర్

మండల కేంద్రానికి చెందిన తుంగలవాడకు చెందిన తుంగల రాజయ్య మరియు అతని చెల్లి సుంకే ఈశ్వరి అనువారికి గత కొన్ని సంవత్సరాలుగా భూతగాధాలు నడుస్తున్నాయి. ఇట్టి భుతగాధాలను మనసులో పెట్టుకొని తుంగల రాజయ్య, అతని కొడుకు తుంగల వినయ్‌కుమార్ గురువారం రాత్రి 08:30 గంటల ప్రాంతంలో తన ఇంట్లో ఉన్న గొడ్డలిని తీసుకొని సుంకే ఈశ్వరి కొడుకు సుంకే మహేష్ తలపై దాడి చేయగా సుంకే మహేష్ తలకు తీవ్రగాయాలయాయి. సుంకే మహేష్ తల్లి ఈశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న మహదేవపూర్ పోలీసులు శుక్రవారం తుంగల రాజయ్య, తుంగల వినయ్‌కుమార్‌లను అరెస్టు చేసి కోర్టు ముందు హాజరు హాజరుపర్చినట్టు ఎస్సై ఎస్సై కే పవన్ కుమార్ తెలిపారు.

ఒకరిపై కేసు నమోదు

నవతెలంగాణ-రేగొండ

అక్రమంగా గుడుంబా తయారు చేస్తున్న స్థావరాలపై దాడులు చేసి ఒకరిపై కేసు నమోదు చేసినట్లు రేగొండ ఎస్సై సందీప్‌కుమార్ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. గోరుకొత్తపల్లి మండలం చెన్నాపూర్ గ్రామంలో రాచర్ల ఆగయ్య ఇంట్లో గుడుంబా తయారు చేస్తున్నాడని సమాచారం మేరకు ఎస్సై సందీప్‌కుమార్ తన సిబ్బందితో ఇంట్లో సోదాలు నిర్వహించగా 15లీటర్ల గుడుంబా దొరకగా అతనిపై కేసు నమోదు చేసినట్లు రేగొండ ఎస్సై సందీప్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా అక్రమంగా గుడుంబా తయారుచేసిన, అమ్మిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాలి

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి

నవతెలంగాణ -నర్సంపేట

భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాలని సీపీఐ (ఎం) జిల్లా నాయకులు ఈసంపెల్లి బాబు అన్నారు. శుక్రవారం అంబేద్కర్ వర్ధంతిని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ పెట్టుబడిదారీ సమాజంలో రాజ్యాంగం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోందని అన్నారు. 75సంవత్సరాల స్వాతంత్ర్య ఫలాలు సామాన్య పేదలకు అందలేదని, బడా బూర్జువా పెట్టుబడిదారులకు కార్పొరేట్ పారిశ్రామికవేత్తలకు స్వాతంత్ర ఫలాలు అందాయని పేర్కొన్నారు. వినాశకరమైన మతతత్వ రాజకీయాలతో విద్వేష శక్తులను రెచ్చగొడుతూ బీజేపీ లౌకికవాదానికి తూట్లు పొడుస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకే దేశం, ఒకే మతం ఒకే పార్టీ గా మార్చి వేయడం చాలా బాధాకరమైన విషయమన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగన్నీ కాపాడుకునేందుకు మనమందరం కృషి చేయాలన్నారు. కులం పేరుతో దళితులపైన దాడులు కొనసాగుతున్నాయని, అంటరానితనం ఇంకా నిర్మూలన కాలేదని, అసమానతలు కొనసాగుతూనే ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడిందని దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందన్నారు.కార్యక్రమంలో సీపీఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్ , పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకష్ణ, కందికొండ రాజు, ఇప్ప సతీష్, కలకోట అనిల్,ఎండీ ఫరిదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న,ఉదయగిరి నాగమణి,నాయకులు దాసరి నరేష్,లక్క రాజు కానుగంటి మల్లేష్, సంతోష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ : జీడబ్ల్యూఎంసీ జేఏసీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా జీడబ్ల్యు ఎంసీ ఆవరణలో అంబేద్కర్ విగ్రహానికి పూలమా లలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన ఈ సమావేశంలో జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజారపు భాస్కర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీఐటీయూ నాయకులు సింగారపు బాబు, టీఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బొట్ల బిక్షపతి జేఏసీ అధ్యక్షులు బొట్ల రమేష్ మాట్లాడారు. కార్యక్రమంలో ఐకాసా నాయకులు కట్కూరి సర్జన్‌రాజ్, బానోతు బాలు నాయక్ గోల్కొండ శ్రీను, పుల్ల రమేష్, జన్ను ప్రకాష్, కలకోట్ల శ్యామ్, ఒరుగంటి జీవన్, మోరే రమేష్, పొశాల స్వామి, వక్కల రణసాగర్ పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాల కోసం కృషి చేయాలి

అంబేద్కర్ ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కెవిపిఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి అరూరికుమార్ అన్నారు. శుక్రవారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కేవీపీఎస్ ఆధ్వర్యంలో వరంగల్ నగరంలోని కాశిబుగ్గ జంక్షన్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. జిల్లా నాయకులు సింగారపు సుమన్, మేకల లింగయ్యలు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన అంబే ద్కర్ విగ్రహాలకు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం



నగరంలోని పలు ప్రాంతాలు రామన్నపేట పాపయిపేట రోడ్డు జంక్షన్ మున్సిపల్ ప్రధాన కార్యాలయం ప్రాంతాల్లో వర్ధంతి కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబాల రవి, కొంగర వరుణ్ కుమార్, కొండేటి బాబు, కుమారు, ఎలీషా, సౌరవ్ ఆనందం, రమేష్, వెంకటస్వామి, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

కాశిబుగ్గ : బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను వివిధ పార్టీల నాయకులు సంఘాలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాశిబుగ్గలోని అంబేద్కర్ విగ్రహానికి బిజెపి జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, భాకం హరి శంకర్, గడల కుమార్ గోవింద్ సింగ్ కోమకుల నాగరాజు సిద్ధోజు శ్రీను పత్రి సుభాష్ అల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.దళిత సంఘాల ఆధ్వర్యంలో కాశిబుగ్గలోని అంబేద్కర్ విగ్రహానికి దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేదాసి మోహన్ జిల్లా అధ్యక్షుడు నమిండ్ల క్లిమెంట్, వస్కుల విజయ్ తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షుడు జన్ను భాస్కర్, మాడభూషి విజయలక్ష్మి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

రాయపర్తి : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ కందికట్ల విజయ్ మాదిగ అన్నారు. అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఐత జంపి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎస్పి మండల అధ్యక్షుడు వశపాక కుమార్, బిజెపి కార్యదర్శి ఎనగందుల శ్రావణ్, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బొమ్మర కళ్యాణ్ గౌడ్, బీజేవైఎం నాయకుడు రాపాక ప్రశాంత్, మైస మహేందర్ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి నరేష్, రమేష్, పీరని రాజు, మహేందర్ పాల్గొన్నారు.

వర్ధన్నపేట : వర్ధన్నపేటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఘన నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో వర్దన్నపేట మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మైస సురేష్, మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ కౌన్సిలర్ సమ్మెట సుదీర్ మార్కెట్ డైరెక్టర్ బచ్చు గంగాధర్ రావు,నాయకులు పోశాల వెంకన్న, సిలివేరు శ్రీధర్ యాదవ్,పులి శ్రీను, పాలకుర్తి సారంగపాణి, ఎండీ అన్వర్, కొండేటి బాలకష్ణ,మరుపట్ల సాయి, భీమా నాయక్,సమ్మెట రాంబాబు, చీటూరి రాజు, దుబ్బాక శివ,ఐత సుధాకర్, విలాసారాపు వెంకటేష్,బూర అశోక్, బొంత కాంతం, ప్రశాంత్, మధుకర్ పాల్గొన్నారు

నల్లబెల్లి : మండలంలోని ఆయా గ్రామాల్లో, మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కడియాల మనోహర్, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి అంబేద్కర్‌కు ఘనంగా నివాళ్లర్పించారు. కార్యక్రమంలో బొడిగె సమ్మయ్య, గంగారపు లింగయ్య, బత్తిని మల్లయ్య, నరేష్, బయ్య రమేష్, పైడి, నారాయణస్వామి, పల్లె రవి, తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : రాజ్యాంగ మే ఈ దేశానికి రక్ష అని పర్వత గిరి అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జిల్లా శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద శుక్రవారం అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు, ఎంఎస్‌పి జిల్లా ఇన్చార్జి బిర్రు మహేందర్, కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గాయపులింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, పర్వతగిరి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిన్నింటి సునీల్ రావు , ఆర్ కే ఘనపురం అడ్వకేట్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో మండల స్థాయిలో విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు జిల్లా ధర్మయ్య, పర్వతగిరి అంబేద్కర్ సంఘం నాయకులు అర్షం దర్గస్వామి, బరిగేల వెంకటేశ్వర్లు, బోట్ల చిన్న వెంకటేశ్వర్లు, సింగారపు రమేష్ , చిన్నపెల్లి శ్రీనివాస్ , బొట్ల మధు, బోట్ల శ్రీకాంత్, జిల్ల అనీల్, కష్ణ, ఇతర అంబేద్కర్ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

అల్లూరి యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక మాజీ ఎంపిటిసి మాట్లాడారు.కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్లు నాగుల కుమారస్వామి, చీదురు తిరుపతి తదితరులు పాల్గొన్నారు. మండలంలోని కల్లెడ లో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు చిన్నపాక శ్రీకాంత్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు నక్క రాజు,సైదులు,జిల్లా కుమార్ తదితరులు పాల్గొన్నారు. గోపనపల్లి, చింతనెక్కొండ, అన్నారం షరీఫ్,వడ్లకొండలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య, దబ్బేట యాలాద్రి, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పొడేటి దయాకర్,కాంగ్రెస్ నాయకులు అత్తి కుమార స్వామి, మాజీ ఎంపీపీ రంగయ్య, వల్లం దాసు కుమార్,జుట్టుకొండ రమేష్,జుట్టుకొండ రాజు తదితర నాయకులు,అంబేద్కర్ సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్న బీజేపీ

- దేశంలో బుల్డోజర్ పాలన కొనసాగుతుంది
- రాజ్యాంగ పరిరక్షణకు దేశవ్యాప్త ఉద్యమం
- లిబరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి భట్టాచార్య

నవతెలంగాణ-కాశిబుగ్గ

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా దేశంలో బిజెపి పాలన సాగుతుందని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ దీపాంకర్ భట్టాచార్య అన్నారు. శుక్రవారం లిబరేషన్ పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి అధ్యక్షతన పార్టీ శ్రేణులు అజాంజహీ మిల్ గ్రౌండ్ నుండి పోచమ్మ మైదాన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పోచమ్మ మైదాన్ లోని అబ్బనీస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సభకు లిబరేషన్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ దీపాంకర్ భట్టాచార్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా బట్టాచార్య అమరవీరులకు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం మానవ హక్కుల కోసం పోరాడి స్వేచ్ఛ సమానత్వం, సౌభ్రతత్వం అనే విలువలను కాపాడేందుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా దేశంలోని బిజెపి ప్రభుత్వం నేడు బుల్డోజర్ పాలన కొనసాగిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ రాజ్యాంగ ఉల్లంఘనలకు అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. 32సంవత్సరాల క్రితం బాబ్రీ మసీదు పై జరిగిన దాడి గురించి సుప్రీంకోర్టు స్పందిస్తూ భవిష్యత్తులో హిందూ ముస్లింల గొడవలు జరగకుండా ఆగుతాయని ఇకముందు ఎలాంటి కూల్చివేతలు జరగవని వ్యాఖ్యలు చేసిందని గుర్తు చేశారు. కానీ నేడు ఉత్తర ప్రదేశ్ లోని సంబల్ లో మసీదు కూల్చివేత సంఘటన జరిగిన దానిని బట్టి చూస్తే బిజెపి ఆర్ఎస్ఎస్‌లు రాజ్యాంగ వ్యవస్థలకు స్వేచ్ఛ సమానత్వాలకు ఎంత విలువ ఇస్తున్నారో ప్రజలకు స్పష్టంగా కనబడుతుందన్నారు. బిజెపి ఆర్ఎస్ఎస్ లు మత రాజకీయాల ముసుగులో దేశాన్ని ఆదాని అంబానీ జేబులో పెడుతున్నారని అన్నారు. దేశంలో విద్య వైద్యం సామాన్య ప్రజలకు అందే పరిస్థితి లేదన్నారు. దేశ లౌకిక స్ఫూర్తిని ప్రజా సంపదను కాపాడుకోవాలంటే రాజ్యాంగ విలువలను పక్కదారి పట్టకుండా రాజ్యాంగాన్ని కాపాడుకోవాలనే సంకల్పంతో లిబరేషన్ పార్టీ దేశవ్యాప్తంగా రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమం చేపట్టిందని, దానిని విజయవంతం చేసి దేశాన్ని ఫాసిస్టు పాల నుండి



విడిపించే వరకు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సభలో లిబరేషన్ పార్టీ పోలీస్ బ్యూరో సభ్యులు శంకర్, కేంద్ర కమిటీ సభ్యుడు నైనాలశెట్టి మూర్తి రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా రాష్ట్ర కమిటీ సభ్యులు రొయ్యల రాజు, శ్రీనివాస్, గుమ్మడి రాజుల సాంబయ్య, గోల్కొండ కుమార్, మారేపల్లి మల్లేష్, రజిత, ఖాజా మోహినుద్దీన్, వీరు నాయక్ పాల్గొన్నారు.

దేశం పేరు నిలబెట్టిన పలిమెల యువతి

పారా త్రోబాల్ పోటీలో బంగారు పతకం



నవతెలంగాణ-పలిమెల

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండల కేంద్రానికి చెందిన కావేరి జ్యోతి కాంబోడియా దేశంలో జరుగుతున్న పారా త్రో బాల్ పోటీలలో శుక్రవారం బంగారు పతకం సాధించింది. కాంబోడియా దేశంలోని నేషనల్ పారాలింపిక్ కమిషన్ నిర్వహించిన ఈ పోటీలలో పలిమెల మండలానికి చెందిన కావేరి జ్యోతి భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించింది. ఈ పోటీలలో బంగారు పతకం సాధించింది. దీంతో పలిమెల గ్రామంతో పాటు మండల వాసులందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పలిమెల బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి మాట్లాడుతూ బంగారు పతకాన్ని సాధించి జ్యోతి దేశం గర్వపడేలా చేసిందని హర్షం వ్యక్తం చేశారు.

వనదేవతలను దర్శించుకున్న జిల్లా ఎస్పీ శబరిస్



నవతెలంగాణ -తాడ్వాయి

మేడారంలోని వనదేవతలను ములుగు జిల్లా ఎస్పీ శబరిస్, ములుగు డీఎస్పి ఎన్ రవీందర్, పస్రా సిఐ గద్ద రవీందర్ లతో కలిసి శుక్రవారం దర్శించుకున్నారు. పూజారులు, ఎండోమెంట్ అధికారులు ఆలయ సాంప్రదాయాల ప్రకారం డోలు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. సమ్మక్క- సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వనదేవతలకు ప్రత్యేక మొక్కులు చెల్లించారు. అనంతరం వారిని పూజారులు ఎండోమెంట్ అధికారులు ఘనంగా సన్మానించారు. అనంతరం గద్దెల ప్రాంగణం, మేడారంలోని పరిసర ప్రాంతాలను వారు పరిశీలించారు. మేడారంలో మన దేవతల దర్శనానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.



భూములు ఇవ్వబోమని

మహిళా రైతుల ఆందోళన

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

నేషనల్ హైవే కోసం తమ భూములను ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వబోమని ఇస్సిపేట గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం మహిళా రైతులు తహశీల్దార్ సునీత ముందు ఆందోళన చేపట్టారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేసి రైతులు మాట్లాడారు. గ్రీన్ ఫీల్డ్ హైవే కింద కోల్పోతున్న వివిధ గ్రామాల్లో ఉన్న భూములకు ఇస్సిపేట గ్రామ శివారులోని భూములకు చాలా వ్యత్యాసం ఉందన్నారు. ఇక్కడి హైవే కింద పోతున్న భూములు సారవంతమైన నల్లరేగడి భూములని అట్టి భూముల మీద ఆధారపడి వ్యవసాయం చేసుకుంటూ బతుకుతున్నామని భూములు కోల్పోతే ఆత్మహత్యలే శరణ్యమన్నారు.ఇటీవల తన భర్త అనారోగ్యంతో మరణించాడని భూమిని నమ్ముకొని వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నానని ఇప్పుడు ఉన్న భూమి పోతే ఏవిధంగా బతకాలని జక్కుల సౌందర్య అనే మహిళా రైతు రోదించింది. భూములు తీసుకుంటే ఎకరానికి కోటి రూపాయలు చొప్పున చెల్లించాలని అన్నారు. లేదంటే టోల్ రుసుము కింద 75శాతం జీవన భృతి నిరాదరణగా ఇవ్వాలని అన్నారు. కుటుంబంలో చదువుకున్న వారికి ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. లేదంటే భూములను ఇవ్వడానికి సిద్ధంగా లేమని భూములను కాపాడుకోవడానికి రైతులంతా ప్రాణత్యాగాలకైనా వెనుకడుగు వేయబోమన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు రాంరెడ్డి, వీరారావు,ముత్తిరెడ్డి, సౌందర్య, అశ్విని, అన్నారెడ్డి, కొమురెల్లి, సుధాకర్‌రెడ్డి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు,ప్రజాపాలనపై కళాయాత్ర

నవతెలంగాణ-మల్హర్‌రావు



ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయడానికి క్షేత్రస్థాయిలో ప్రచారం చేయడంలో భాగంగా శుక్రవారం తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు మండల కేంద్రమైన తాడిచెర్లకు చేరుకున్నారు. కొయ్యూర్,వళ్లెంకుట గ్రామాల్లో 6 గ్యారంటీలపై కళాజాత నిర్వహించారు. నవంబర్ 19వ తేదీ నుండి డిసెంబర్ నెల 9వ తేదీ వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమాలు చేపడుతున్నారు. అనేక పాటలను పాడుతూ ప్రదర్శన ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఓనపాకల కుమార్, కమ్మల ప్రవీణ్ కుమార్, ఆత్మకూరి మహేందర్, చీకట్ల శంకర్ ,చిలుముల మధుబాబు, సెగ్గం శిరీష జాడీ సుమలత, సోదారి సురేందర్, రాధిక, స్వాతి, నాగమణి పాల్గొన్నారు.

రాజీమార్గమే రాజమార్గం : ఎస్సై ప్రసాద్


నవతెలంగాణ-టేకుమట్ల



రాజీమార్గమే రాజమార్గమని, పగ ప్రతికారాలతో ఏమీ సాధించలేమని, రాజీపడితే ఇద్దరు గెలిచినట్లేనని ఎస్సై గోగికారి ప్రసాద్ అన్నారు. ఈనెల 14వ తేదీన జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకుని పెద్ద సంఖ్యలో కేసులు రాజీ చేసుకోవాలని ఆయన సూచించారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని అన్నారు. చిన్న చిన్న కేసులతో కక్ష్యలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని డబ్బులను వృథా చేసుకోవద్దని అన్నారు. రాజీపడే వారు వివరాల కోసం పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ పారాలీగల్ వాలంటీర్ అంబాల రమేష్ పాల్గొన్నారు.

ఎస్ఐ షా ఖాన్‌కు సన్మానం


నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల పోలీస్ స్టేషన్‌లో మూడు సంవత్సరాలుగా సెకండ్ ఎస్సైగా విధులు నిర్వహించి బదిలీపై రేగొండ సెకండ్ ఎస్ఐగా వెళ్తున్న ఎస్సై శాఖాన్‌కు సిఐ మల్లేష్ , ఎస్ఐ శ్రావణ్ కుమార్, సిబ్బంది ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. సీఐ మాట్లాడుతూ ఎస్సై షా ఖాన్ ఈ తరం పోలీసులకు ఆదర్శప్రాయుడని అన్నారు. ఎస్సై శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ రాబోవు కాలంలో మంచి పదోన్నతులు పొందాలని ఆశిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సురేందర్, కానిస్టేబుల్స్ నవీన్, లాల్‌సింగ్, లింగన్న, నాగరాజు, సందీప్, శ్రీనివాస్ మరియు కానిస్టే బుల్స్ కోమల, ఏ మమత, జి మమత, లలిత, శ్రావణి, హోంగార్డ్స్ ప్రసాద్, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వార్షికోత్సవేడుకలు

నవతెలంగాణ-మహదేవపూర్




మహాదేవపూర్ మండలం రాపల్లి కోట గ్రామంలో శుక్రవారం యేసు ప్రేమించుచున్నాడు ప్రార్థనా మందిరాలలో పాస్టర్స్ జోసఫ్, ప్రకాష్, సురేష్ వారి ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య ప్రసంగీకులు దైవజనులు పాల్ విగ్, కెరోలిన్ విగ్ పాల్గొని సందేశం అందించారు. పాస్టర్స్ లూకా ఆదాము, కల్వరి, కైలాస్ సత్యం, సంఘ పెద్దలు, సంఘ సభ్యులు వివిధ ప్రాంతాల నుండి విశ్వాసులు ప్రేయర్ టీం సభ్యులు పాల్గొని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం కేక్ కట్ చేసుకుని గిఫ్ట్ పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు.ప్రతి ఒక్కరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాపల్లి కోట ఎనకపల్లి మహారాష్ట్రలోని కొన్ని గ్రామాల పాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు

అంచలంచెలుగా ఎదిగి అధికారిగా నిలిచే

నవతెలంగాణ-మహదేవపూర్

అంచలంచెలుగా ఎదిగి అధికారిగా నిలిచి ఎందరికో ఆదర్శంగా బాధ్యతలు నిర్వర్తిస్తుంది మహాదేవపూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన చీర్ల అంకయ్య కూతురు చేర్ల లక్ష్మి. మహాదేవపూర్ కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్‌గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవల నిర్వహించిన గ్రూప్ ఫోర్ పరీక్షల్లో ఉత్తీర్ణులై ఎక్సైజ్ డిపార్ట్మెంట్‌లో జూనియర్ ఆఫీసర్‌గా ఎంపికైంది. ఈనెల 4న నియామక పత్రాన్ని అందుకున్నారు. శుక్రవారం గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు అభినందనలు తెలిపారు.

పాలకుడిని కాదు.... సేవకుడినే..



నిరంతరం ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యం
గత పాలకుల నిర్లక్ష్యం... ప్రజలకు శాపం
ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నేరవెర్చుతున్నాం
సీఎం సహకారంతో ఇప్పటికే 500 కోట్ల నిధులు
44,700 ఎకరాలకు సాగునీరు అందించేందుకు కృషి
సుమారు 200 పరిశ్రమలు ఏర్పాటుకు క షి
యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు

నవతెలంగాణ-భూపాలపల్లి

నేను పాలకుడిని కాదు....నాడు ..నేడు..ఇక ముందు కూడా ప్రజా సేవకుడినే,నిరంతరం ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యం గా పనిచేస్తున్నాను.

గత పాలకుల నిర్లక్ష్యంగా అభివృద్ధి 20 ఏళ్ల వెనక్కి వెళ్లి ప్రజలకు శాపం మారింది. కానీ ప్రజా ప్రభుత్వం అధికారం లోకి వచ్చి ఏడాది కాలం లోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 6 గ్యారంటీ లు అమలు చేస్తున్నాం. సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో భూపాలపల్లి నియోజకవర్గం లో ఇప్పటికే 500 కోట్ల నిధుల తో పలు అభివద్ధి పనులకు శంకుస్థాపన చేశామని, ఘనపురం మండలం గాంధీనగర్‌లో ఇక్కడి ప్రజలకు, నిరుద్యోగ యువత కు ఉపాధి కోసం సుమారు 200 పరిశ్రమలు ఏర్పాటుచేస్తున్నట్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పడి నేటికీ సంవత్సరం సందర్భంగా 'నవతెలంగాణ' తో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు.

భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధికి మొత్తంగా సుమారు రూ.500 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని వివరించారు. గణపురం మండలంలో గల గాంధీనగర్ లో రూ.178 కోట్లతో ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల భవనాల నిర్మాణాన్ని శంఖుస్థాపన చేశామన్నారు. అదేవిదంగా రూ.400 కోట్లతో రింగ్ రోడ్డు. రూ. 12.50 కోట్లతో కోటంచ ఆలయ నిర్మాణం, రూ.60 కోట్లతో కొడవ టాంచ వరకు నాలుగు లైన్ల రోడ్డు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. నియోకవర్గంలోని పాండవుల గుట్ట, నాపాక దేవాలయం, గణప సముద్రం తదితర పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీలో రూ.50 కోట్లు తో అభివృద్ధి చేస్తానన్నారు. రూ.32 లక్షలతో మున్సిపాలీటీ పరిధిలో వాటర్ ట్యాంకులు నిర్మించానని తెలిపారు. సీఎస్సార్, డీఎమ్ఎఫ్టీ నిధులు ఇక్కడే ఖర్చు చేయాలని సీఎంను కోరడం జరిగిందన్నారు. సింగరేణి ఏరియా ఆస్పత్రిలో రూ. 1.50 కోట్లతో సిటీ స్కాన్ ఏర్పాటు చేశామన్నారు. ఇక్కడ సింగరేణి కార్మికులకు త్వర లోనే సొంతింటి కలను తప్పకుండా నెరవే ర్చుతామన్నారు.నిరుద్యోగ యువకులకు కొత్తగా చేపట్టే నూతన గనుల్లో ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తామని, ఈ ప్రాంతంలో బొగ్గు ఆధారిత పరిశ్ర మల ఏర్పాటుకు ప్రభుత్వం ద ష్టికి తీసుకెళ్తామన్నారు. రాబోయే నాలుగేళ్లలో భూపాలపల్లి, గణపురం, రేగొండ, చిట్యాల, టేకుమట్ల మండలాల్లో దేవాదుల ప్రాజెక్టు ద్వారా నీటిని డీబీఎం 38 కాల్వల ద్వారా సుమారు 44,700 ఎకరాలకు సాగునీరు అందించడానికి,భూపాలపల్లి మండలంలోని పంబాపూర్ సమీపంలోని భీంఘన్ పూర్ రిజర్వాయర్, గణప సముద్రం చెరువులను శాశ్వతమరమ్మతు, భూపాలపల్లి పట్టణంలో రింగ్ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయ దానికి కృషి చేస్తానని తెలిపారు. పంబాపూర్ రిజర్వాయర్ నుంచి దేవాదుల నీటిని అన్ని అటవీ గ్రామాల్లోని చెరువుల్లో నింపడానికి ప్రత్యేకంగా పైపులైన్ నిర్మించి రైతులకు సాగు, తాగునీటి కొరత లేకుండా చర్యలు చేపడుతామన్నారు. ఇప్పటికే గొల్లబుద్దారం గ్రామ సమీపంలో పంప్ హౌజ్ నిర్మాణంతో పాటు, కొంతమేరకు పైపులైన్ నిర్మాణ పనులు పూర్తి చేశామని, రామప్ప చెరువు నుంచి ఫీడర్ చానల్ ద్వారా గణపురం చెరువులోకి నీటి సరఫరా అందించడానికి కృషి చేస్తామన్నారు.

ఇచ్చిన హామీ మేరకు

ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు గ్రామాల్లో ప్రజలకు మౌలిక సదుపాయాలు చాలా వరకు కల్పించామన్నారు. నిరుపేదలకు త్వరలోనే రూ.5లక్షలతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించడానికి శ్రీకారం చు డుతామని, అంతర్గత రహదారుల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న 209 వైద్యులు, ఇతర సిబ్బంది పోస్టులు భర్తీ చేయించి, పేదలకు ఉపయోగపడే సీటీ స్కానింగ్ యంత్రాన్ని ఏర్పాటు చేశాం. కొత్తగా జిల్లా కేంద్రంలో రూ.26 కోట్లతో నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేస్తున్నామన్నారు. మెడికల్ కళాశాల విద్యార్థులకు హాస్టల్ భవన నిర్మాణానికి, బస్సు సౌకర్యం కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తామన్నారు. వంద పడకల ఆసుపత్రిలో మెరుగైన వైద్య పరిక రాలను ఏర్పాటుచేసి ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కొత్తగా ఏర్పడిన టేకుమట్ల, కొత్తపల్లిగోరి మండలాల్లో రూ.5 కోట్లతో తహసీల్దారు, ఎంపీడీవో కార్యాలయాల నిర్మాణాలు, పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవడం కోసం పనిచేస్తున్నామన్నారు. గ్రామాల్లో ప్రజలకు ఆరోగ్య ఉపకేంద్రాలను నిర్మించి, వసతులు పూర్తి చేసి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తామన్నారు.

మావోయిస్టు మధు ఏడవ మృతదేహం అప్పగింత



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ఎన్కౌంటర్లో మృతి చెందిన మావోయిస్టు ఏగోలపు మల్లయ్య అలియాస్ మధు మృతదేహాన్ని శుక్రవారం పోలీసులు వారి బంధువులకు చూపించారు. నేరుగా వారి బంధువులకు ఇవ్వకుండా అంబులెన్స్‌లో వారి గ్రామానికి పోలీసులు పంపించారు. ఈనెల 1న ఏటూరునాగారం మండలంలోని చలపాక అడవుల్లో జరిగిన ఎన్కౌంటర్లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందగా గురువారం నాటికి ఆరు మృతదేహాలను పోలీసులు వారి బంధువులకు అప్పగించారు. ఏడవ మృతదేహం సామాజిక ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఆగిపోయింది. మధు భార్య మీన ఇది బూటకపు ఎన్కౌంటర్ అని విషమిచ్చి చంపారని నా భర్తమృతి పై అనుమానం ఉందని హై కోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. కాగా శు మీనా న్యాయవాది దశరథ తోపాటు అతని కుటుంబీకులు, తాసిల్దార్ సమక్షంలో మృతదేహం పరిశీలన వీడియోలు తీసి వెసులుబాటులో హైకోర్టు కల్పించింది.

ఇది పక్కా బూటకపు కౌంటర్ : మృతుడి భార్య మీనా



నా భర్త మృతి ముమ్మాటికి బూటకపు ఎన్కౌంటర్ అని మధు భార్య విలేకరులకు తెలిపింది. మృతదేహాన్ని పూర్తిగా పరిశీలించానని మధు శరీరంపై ఒక్క తూటా గాయం కూడా లేదన్నారు. తలపగు లగొట్టి చిత్రహింస చేసి చంపేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పోలీసులు వారి ఇష్టానుసారంగా ప్ర వర్తిస్తున్నారని తెలిపింది. మంత్రి సీతక్క ఆదివాసీ బిడ్డ అయినప్పటికీ ఆదివాసీల ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. మంత్రి అయినందుకు కనీసం కుటుంబాన్ని పరామర్శించలేని స్థితిలో ఉందన్నారు. ఈ ప్రభుత్వానికి ప్రజలు సరైన గుణపాఠం చెబుతారని మండిపడ్డారు. నా భర్తను పోలీ సులు అన్యాయంగా కాల్చిచంపివేశాన్నారు. ముం దుగానే కుట్రపన్ని విషం పెట్టి చంపివేసిన తర్వాత శరీరాన్ని ఛిద్రం చేశారన్నారు. నిజమైన ఎదురుకా ల్పులు అయితే పోలీసులకు ఒక తూటా కూడా తగలదా అని అందులో ఒకరైన మృతి చెందరా కనీసం ఎదురుకాల్పుల్లో చెట్లకు కూడా తూటాలు తగులుతాయని అట్లాంటి సంఘటనలు కూడా అక్కడ ఏమీ లేవని తెలిపింది. మీడియాను అనుమ తించకుండా పోలీసులు ఎందుకు నిర్బంధించా రో తెలుపాలని ప్రశ్నించింది.



జిల్లా కలెక్టర్‌పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పోలురాజు

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లా కలెక్టర్‌పై అనుచితమైన వ్యాఖ్యలు సరికావని, నిరాధార ఆరోపణలు ప్రచురిస్తే సహించేంది లేదని జిల్లా టిఎన్జివోస్, టిజివోస్, ఇతర సంఘాలు హెచ్చరించాయి. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో అత్యవసర ధర్నా కార్యక్రమం నిర్వహించారు. టిఎన్జివోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు మాట్లాడుతూ కలెక్టర్ అనునిత్యం ములుగు జిల్లా అభివృద్ధి పథంలో నడిచేందుకు కృషి చేస్తున్నాడని అన్నారు. కలెక్టర్‌పై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటన జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ సీహెచ్ మహేందర్ జి, ఎ.రాజ్ కుమార్ ఏవో, తాహసిల్దార్ విజయభాస్కర్, ఎంపీడీవో ఆర్ రామకృష్ణ, టీజీవో జిల్లా కార్యదర్శి జీవన్ కుమార్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి మేడిచైతన్య, నాలుగో తరగతి ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు గుగులోతు రమేష్, అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు ఎనగందుల సునీత పాల్గొన్నారు.

అనాథ వృద్ధులకు వర్క్ సంస్థ ఆదరణ

నవతెలంగాణ-గోవిందరావుపేట



సెమీ క్రిస్మస్ సందర్భంగా మండలంలోని పసర గ్రామంలో వర్డ్ స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం 30 మంది వృద్ధులకు దుస్తులు, బ్యాంకెట్‌లు నిత్యవసర వస్తువులతో పాటు భోజనం వడ్డించారు. వర్డ్ సంస్థ డైరెక్టర్ ఆర్ వి సిస్టర్ మేరీ జార్జి మాట్లాడుతూ పలువురు దాతల సహాయంతో సెమీ క్రిస్మస్ వేడుకలలో భాగంగా అనాథ వృద్ధులకు నూతన వస్త్రాలు చలిని తట్టుకునే వి ధంగా బ్లాంకెట్లు నిత్యవసర వస్తువులను అందించడం జరిగిందని అన్నారు. భవిష్యత్‌లోనూ సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని సంక్షేమ సామాజిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పస్రా విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ మేటు శ్రావణ్, ఉపతల కోటి సునీత, గోలి నాగేశ్వరరావు శోభ, నామవరపు జ యలక్ష్మి వెంకటేశ్వర్లు, డీలర్లు రెడ్డి సంధ్యారెడ్డి, తాటి శోభ, సుబ్రహ్మణ్యం, నెమలి నరసయ్య, స్వరూప. సమ్మక్క, చల్ల మల్లారెడ్డి శోభ, కోఆర్డినేటర్ మాధవి ఉప్పు సామ్రాజ్యం, ఎస్‌చ్‌ఏ మెంబర్ కమిటీ కొమరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

అడవిలో అగ్ని ప్రమాదాలను నివారించాలి

ఎఫ్ఆర్ఓ కోట సత్తయ్య


నవతెలంగాణ -తాడ్వాయి

అడవిలో అగ్ని ప్రమాదాల నివారించాలని అటవీశాఖ లింగాల రేంజ్ ఇన్చార్జి అధికారి కోట సత్తయ్య సూచించారు. శుక్రవారం మండలంలోని లింగాల రేంజ్ పరిధిలోని గ్రామాలలో పశువుల కాపరులకు, గ్రామస్తులకు అడవిలో అగ్ని ప్రమాదాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. లింగాల ఇంచార్జీ ఎఫ్ఆర్ఓ కోట సత్తయ్య మాట్లాడుతూ అటవీ రక్షణలో భాగంగా అటవీశాఖ ఆధ్వర్యంలో ఫైర్ లైన్లు చేస్తూ.. ప్రమాదాలు జరిగినప్పుడు ఫైర్ బ్లోయర్లతో నిప్పు ఆర్పే ప్రయత్నం చేస్తున్నప్పటికీ నష్టం పెద్దగా జరుగుతుందని తెలిపారు. వన్య ప్రాణుల ఆవాసం చెదిరి విలువైన వ క్ష సంపద కనుమరువవుతుందని పేర్కొన్నారు. ప్రజల్లో చైతన్యం వస్తే అగ్ని ప్రమాదాలు నివారించవచ్చని తెలిపారు. చిన్నచిన్న చెట్లను మేతకు నరికితే చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. డీఆర్ఓ సిహెచ్ శ్రీనివాస్, ఎఫ్ఎస్ఓ సందీప్, బీట్ ఆఫీసర్లు కుడుముల బక్కయ్య, విజయ్, బాలకృష్ణ, శ్రవణ్, రాంబాబు, మంజుల, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-మహదేవపూర్




శ్రీనివాస మాక్స్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఎడపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఇన్చార్జ్ చేకూర్తి రాజబాబు హమాలీ మేస్త్రి లక్ష్మయ్య మరియు సభ్యులు గోపి రాజయ్య మల్లయ్య కుమ్మరి బాపు, రైతులు శ్యామ్, శివ శంకర్, రాజబాబు, రాజ్ కుమాం, సంపత్. సొసైటీ సభ్యులు ఎండి ముపాసిర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వి 6 అబద్ధాలు, 66 మోసాలు..

బీజేపీ ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం

నవతెలంగాణ -తాడ్వాయి



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని, ఏదైనా ఒక్క హామీ నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిం దని, కాంగ్రెస్ పార్టీ 6 అబద్ధాలు, 66 మోసాలు చేసిందని, బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం ఆరోపించారు. శుక్రవారం మండలంలో భారీ బైక్ ర్యాలీ జెండా ఊపి ప్రారంభించారు. మండల కేంద్రంలో మేడారం ఆర్చి గేటు నుండి ప్రారంభమై, తాడ్వాయి మనకు టీరాలు, కాటాపూర్ క్రాస్ రోడ్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాంగ్రెస్ ఎ విజయోత్సవ నిర్వహించడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఉద్యోగులు నిరుద్యోగులు రైతులను నయవంచన చేశారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల రాంబాబు, కార్యదర్శులు భరతపురం నరేష్, మేడిశెట్టి ఓంప్రా, మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి సిద్దబోయిన సురేందర్, సభ్యత్వ నమోదు ప్రముఖ డేగల సలేందర్, నాయకులు సుభాష్ గౌడ్, జంగా హనుమంత రెడ్డి, వివిధ మండలాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాస్తు హర్వెస్టర్ దగ్ధం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలం లోని మల్లారం గ్రామ సమీప పంట పొలాల్లో శుక్రవారం ప్రమాధవశాస్తు హర్వెస్టర్ దగ్ధం అయింది. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి చెందిన గొర్ల నవీన్ అనే వ్యక్తికి సంబంధించిన హర్వెస్టర్ మల్లారం గ్రామానికి వరి కోతల కోసం రాగా ఈ ప్రమాదం జరిగింది అని, ప్రమాదంలో హర్వెస్టర్ పూర్తిగా దగ్ధం అయిందని, హర్వెస్టర్ డ్రైవర్ ప్రమాదం నుండి తృటిలో తప్పించుకున్నట్టు స్థానికులు తెలిపారు.

యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడికి సన్మానం

నవతెలంగాణ- మహదేవపూర్



భూపాలపల్లి యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులుగా భారీ మెజారిటీ తో గెలిచిన బట్టు కర్ణాకర్‌ని శుక్రవారం మహాదేవపూర్ మండల ఎస్‌సి సెల్ అధ్యక్షు లు లేతకారి రాజబాబు, మండల ప్రధాన కార్యదర్శి చేకూర్తి శంకరయ్య కాంగ్రెస్ కార్యకర్తలు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు.



మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం

నవతెలంగాణ-మల్హర్ రావు/మహాముత్తారం

మహాముత్తారం మండలంలోని యామనపల్లి గ్రామంలో శుక్రవారం ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను మహా ముత్తారం తాసిల్దార్ శ్రీనివాస్, ఏపీడి గోవిందరావు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు మండలంలోని యామనపల్లి గ్రామానికి చెందిన తులసి స్వశక్తి సంఘం సభ్యురాలు ముక్కెర పద్మకి మంజూరైన క్యాంటీన్ ను ప్రజాపాలన సంబరాలలో భాగంగా మహాముత్తారం తాసిల్దార్ శ్రీనివాస్, అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ గోవిందరావు హాజరై క్యాంటీన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, డీపీఎం సోమయ్య మహాముత్తారం మండల అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ రామకృష్ణ, సావిత్రిబాయి పూలే మండల సమైక్య అధ్యక్షురాలు, సీసీలు శ్రీనివాసరెడ్డి, రాంబాబు, వనిత, మాధవి, గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు అంజలి, వీవోఏ జాడి తేజస్వి పాల్గొన్నారు.

తెలంగాణ యాదవ మహాసభ ములుగు జిల్లా అధ్యక్షులుగా మాదం సాగర్ యాదవ్

జిల్లా ప్రధాన కార్యదర్శిగా గాదం కుమార్

ములుగు మండల అధ్యక్షులుగా గొర్రె శ్రీనివాస్

నవతెలంగాణ - ములుగు





ములుగు జిల్లా కేంద్రంలో నూతనంగా తెలంగాణ యాదవ మహాసభ ములుగు జిల్లా కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశం రాష్ట్ర కార్య దర్శి కోరే రవి యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. కమిటీ గౌరవ అధ్యక్షులుగా నర్రావులు వెంకటేశ్వర్లుయాదవ్, జిల్లా అధ్యక్షులుగా మాదం ఉమామహేశ్వర్(సాగర్ యాదవ్), ప్రధాన కార్యదర్శిగా గాదం కుమార్ యాదవ్, ఉపాధ్యక్షులుగా మర్రి గట్టయ్యయాదవ్, ఎల్బుల బుచ్చయ్య యాదవ్, కార్యదర్శిగా బక్క రాజ్ కుమార్‌యాదవ్, కోశాదికారిగా బాలుగు ఐలయ్య, సహాయ కార్యదర్శిగా భాష బోయిన మాలగంజిల్లా కమిటీ సభ్యులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యేషబోయిన సాంబయ్య యాదవ్ మాట్లాడుతూ యాదవులు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అభివృద్ధి చెందాలంట ఐక్యంగా పోరాడాలన్నారు. ములుగు మండల అధ్యక్షులు గొర్రె, శ్రీనివాస్ యాదవ్, ములుగు గ్రామ అధ్యక్షులు బైకని,విష్ణుయాదవ్, వెంకటా పూర్ మండల అధ్యక్షులుగా రవియాదవ్ ప్రధాన కార్యదర్శిగా నర్సాకుల సంపత్ యాదవ్, తదితరులను ఎన్నుకున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
శనివారం | డిసెంబర్ 07, 2024 | www.navatelangana.com

కేజీబీవీని సందర్శించిన తెలంగాణ విద్యాకమిషన్ సభ్యులు



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని బండ్లగూడెంలోని కేజీబీవీని తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ పీఎల్.విశ్వేశ్వరరావు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణలో శిశువిద్య నుంచి యూనివర్సిటీ విద్య వరకు సమగ్ర విధానాల రూపకల్పన, మౌలికమైన మార్పులు తీసుకురావడమే ఈ కమిషన్ లక్ష్యమని, తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థలో ప్రీ ప్రైమరీ విద్య నుండి ఉన్నత విద్య వరకు ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యా బోధన, నైపుణ్యమైన శిక్షణ, ఉపాధి కల్పన కోసం అందరికీ జీవితకాల అభ్యాసనాన్ని ప్రోత్సహించి విద్యలో నూతన సంస్కరణలు తీసుకురావడానికి జిల్లాలలో పర్యటనలు నిర్వహిస్తున్నామని మా ఈ పరిశీలన అంశాలను తెలంగాణ ప్రభుత్వానికి నివేదిస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో వారితో జనగాం జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ , గౌసియాబేగం, శ్రీనివాస్, నరసింహారావు, రమేష్, శ్రీధర్, సెక్రటరీ చంద్ర బాను, రవి కుమార్, స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బీఆర్.అంబేద్కర్ ఆశయాలను నెరవేరుస్తాం



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను నెరవేరుస్తామని స్టేషన్ ఘనపూర్ ట్రాన్స్ కో డీఈ వైరాంబాబు అన్నారు. శుక్రవారం డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఎస్సీ, ఎస్టీ విద్యుత్తు ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గబ్బేట సుధాకర్ ఆధ్వర్యంలో సబ్ డివిజనల్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీఈ మాట్లాడుతూ అంబేద్కర్ తన జీవితంలో అనేక ఇబ్బందులతో తన జీవితం కొనసాగించారు అంటరానితనం నిర్మూలన కోసం నిరంతరం కషి చేశారన్నారు. త్వరలోనే డీఈ భవనం నిర్మించుకుటామని, అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు కోసం కూడా చర్చించుకుని ఏర్పాటు చేసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో ఏడీఈ రణధీర్ రెడ్డి, ఐఎన్టీయూసీ సంఘం రాష్ట్ర నాయకులు నీలం ఐలేష్, ఎస్సీ, ఎస్టీ విద్యుత్తు ఉద్యోగుల సంఘం కార్యదర్శి గునిగంటి క్రిష్ణమూర్తి, కోశాధికారి గుర్రం సురేష్ (డాన్), ఉద్యోగులు ఓ. యాదగిరి, వై. రాజేందర్, వి. సారయ్య రామాచారి , పెద్దిరెడ్డి, వాసం శ్రీధర్, అన్వర్, ఇతర ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘనపురం : సమాజహితం కోసం ఆజన్మాంతం పోరు నడిపిన సామాజిక వైతాళికుడు, చరిత్ర గతిని, గమనాన్ని మార్చి దేశానికి అత్యున్నత రాజ్యాంగాన్ని అందించి ప్రజలకు హక్కుల్ని ప్రసాదించిన మహాత్ముడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని సబ్ ఇన్స్పెక్టర్ శ్రవణ్ కుమార్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ అన్నారు. శుక్రవారం



మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గండి సురేష్ మాదిగ అధ్యక్షతన జరిగిన నివాళి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎస్ఐ శ్రవణ్ కుమార్ , ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి సందేన రవీందర్ మాదిగ ఎంఎస్పి సీనియర్ నాయకులు నల్ల లాజర్ మాదిగలు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గడ్డం సోమరాజు, నల్ల ఉపేందర్ మాదిగ, గండి కరుణాకర్ మాదిగ, కొంపల్లి నాగార్జున మాదిగ, మహేశ్వరి మాదిగ, చింతల కనకరాజు మాదిగ,బత్తిని నర్సయ్య మాస్టి, చింతల చంద్రమౌళి, తుడి నర్సింగరావు మాదిగ, సందేన రమేష్, జిల్లా నాయకులు ప్యాట యాదయ్య, మేడ శ్రీనివాస్, రాగల్ల రమేష్, నాయకులు కుంటి భీమయ్య, నీలం భిక్షపతి, ప్యాట యాకయ్య, రాగల్ల ఆనంద్, ప్యాట మహేందర్, నాగరాజు, కుంటి సాయి కుమార్, నరేష్ మాదిగ, బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

కెవిపిఎస్ ఆధ్వర్యంలో కళ్లెం గ్రామంలో ...

ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా కళ్లెము డబుల్ బెడ్ రూమ్ కాలనీలో కేవీపియస్ జిల్లా కమిటీ సభ్యులు శాడ యాదమ్మ పూలమాల వేసి సత్కారించారు ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి : భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడంలో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యతగా ఉద్యమించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగానే కుమారస్వామి గౌడ్ తో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైరు భార్గవ్, జలగం కుమార్, కమ్మగాని నాగన్న గౌడ్, పెనుగొండ రమేష్, మారం శ్రీనివాస్, ఎడవెల్లి సోమల్లయ్య, గాదెపాక భాస్కర్, శ్రీధర్ తదితరలు పాల్గొన్నారు.

వడ్డిచెర్లలో కొవ్వొత్తుల ర్యాలీ

లింగాలఘనపురం : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత ఫాదర్ ఆఫ్ నేషన్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి శుక్రవారం రాత్రి వడిచర్ల గ్రామంలో విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు %ణతీ% చిటుకుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కడారి కష్ణ, మాజీ సర్పంచ్ రేగు శ్రీనివాస్, గండి ఆంజనేయులు ఆర్ఎంపి, దయ్యాల గణేష్, గండి శ్రీనివాస్, జోగు పరశురాములు, గండి నరేష్, కొంగరి స్వామి, యువజన సంఘం కమిటీ సభ్యులు గండి కార్తీక్, ఆర్ఎంపి గండి సుఖేష్, ఆర్ఎంపి గండి కుమార్, గండి అశోక్ (కొనింటి), ఎర్రవెల్లి ప్రశాంత్, గ్రామ విస్తతస్థాయి, అధ్యక్షులు, పెద్దలు కోతి రాములు, దూసరి వెంకన్న, గండి దశరథ, గండి నరసయ్య, ఎర్రవెల్లి యాకన్న, కొంగరి యాదనరసయ్య, గండి సోమయ్య, మహేష్, రైగు సురేందర్, కొంగరి మల్లేష్, లింగాల సాయి, కడారి రాకేష్, యనమల్ల సాయి, జోగు సాగర్, చిటుకుల అశోక్, చిలుక నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కొడకండ్ల : భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్ మట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలనుకున్నదగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు ఏఎంసీ డైరెక్టర్లు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బుర్ర నరేష్ గౌడ్

నవతెలంగాణ-నర్మెట్ట

కార్యకర్త నుంచి యూత్ అధ్యక్షులగా బుర్ర నరేష్, వైస్ ప్రెసిడెంట్ శివరాత్రి మహేష్, భూక్య పవన్ కుమార్, ప్రధాన కార్యదర్శి బొలగం రాజు, కళ్యాణం విజయ్, పరిదుల లింగం,లింగాల ప్రశాంత్‌లు ఎన్నికకాగా కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా ఉపాధ్యక్షులు గంగం నరసింహారెడ్డి, మండల అధ్యక్షులు రాజబోయిన లక్ష్మీనారాయణ, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పరిధిల యాదయ్య మాజీ కొమురవెల్లి దేవస్థానం చైర్మన్ గొల్లపల్లి కుమారస్వామి మాజీ జెడ్పిటిసి గాదమోహన్ రెడ్డిజిల్లా కార్యదర్శి భూక్య జయరాం నాయక్ శాలువాతో సన్మానించి అభినందించారు.

యువజన కాంగ్రేస్ మండల అధ్యక్షులుగా రాజేందర్

నవతెలంగాణ-జఫర్‌గడ్

యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా మండల కేంద్రం వడ్డెగూడెంకు చెందిన తాటికాయల రాజేందర్ ఎన్నికయ్యారు .ఈ సందర్భంగా తాటికాయల రాజేందర్ మాట్లాడుతూ నాకు ఈ ఎన్నికల్లో సహకరించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్య, వెన్నంటె ఉండి సహకరించిన కాంగ్రేస్ పార్టీ నాయకులకు, యువతకు కృతజ్ఞతలు తెలిపారు.

గోపా మండల అధ్యక్షుడ పట్టపురి విజయ్ గౌడ్

నవతెలంగాణ-జఫర్‌గడ్

గోపా మండల అధ్యక్షుడుగా పట్టపురి విజయ్ నియమించినట్లు జిల్లా అధ్యక్షులు మేకపోతుల ఆంజనేయులు గౌడ్, శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. మండల కేంద్రానికి చెందిన పట్టపురి విజయ్ గౌడ్ గోపా మండల అధ్యక్షుడిలు గా నియమించడం జరిగింది. ఆయన మాట్లాడుతూ మండలంలోని ఉన్న గోపా ను పటిష్టపరుస్తానని తెలియజేశారు. గోపా సభ్యత్వాలను పెంచడంలో కషి చేయాలన్నారు. నా ఎన్నికలకు సహకరించిన జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

సిరియస్ ఓవర్‌సీస్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ ప్రారంభం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హన్మకొండలోని గోకుల్ ప్లాజాలో సిరియస్ ఓవర్ సీస్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ కార్యాలయం శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి ఆవుల అజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులని ప్రపంచస్థాయి విద్యావకాశాలు పొందడంతో మార్గదర్శకంగా ఈ సంస్థ విశ్వవిద్యాలయాల భాగస్వామ్యాలు ప్రత్యేకమైన సేవలతో వేలాది విద్యార్థుల ఆకాంక్షలను నెరవేర్చడంలో అగ్రగామిగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మేము మరింత మంది విద్యార్థులకు సహాయపడాలని లక్ష్యంగా చేసుకొని ఈ ప్రస్థానం విజయవంతంగా కొనసాగేందుకు మాకు సహాయ సహకారాలు అందించాలన్నారు. మా కార్యాలయ ప్రారంభోత్సవం మా విజన్ కు మరింత బలం చేకూర్చే ఒక ముఖ్యమైన మైలురాయి. మీ అందరి మద్దతుతో మా ప్రయాణం విజయవంతం అవుతుందన్నారు. సిరియస్ ఓవర్సెస్ సంస్థ ప్రత్యేకతలు వివరించారు. ఇప్పటివరకు ఎప్పుడు లేని విధంగా ప్రపంచవ్యాప్తం 1500 ంవిశ్వవిద్యాలయాలతో ఒప్పందం చేసుకున్నఅతిపెద్ద కన్సల్టెన్సీ తమదని తెలిపారు. ప్రతి విద్యార్థి విదేశాలకు వెళ్ళి చదువుకోవడానికి ఇబ్బంది పడకుండా ప్రతి చిన్న విషయం పైన అవగాహన కల్పిస్తామని అన్నారు. ఇదే సంస్థకు చెందిన మరొక ప్రతినిధి తెరాల వినితా మాట్లాడుతూ



విద్యార్థుల చదువు మాత్రమే కాదు ఆ తరువాత తమ ఉద్యోగం విషయంలో కూడా తమ అనుబంధ సంస్థ అయిన లెమనిటిక్స్ ద్వారా సహాయం అందిస్తామని, చదువుతు సమయంలో కూడా పూర్తి సహాయసహకారాలు అందిస్తామని తెలిపారు. తమ సంస్థ లాభాల కన్నా విద్యార్థుల భవిష్యత్త లక్ష్యంగా పనిచేస్తుందని ఇప్పటికే చాలా మంది విద్యార్థులకు స్కాలర్షిప్ల ఇప్పించామని విదేశాలలో ఉన్నప్పుడు విద్యార్థులకు ఎదురయ్యే వీసా సంబంధిత సమస్యలను పరిష్కరించామని చెప్పారు. వీసా ఇంటర్వ్యూలలో అడిగే ప్రశ్నలు, సమాధానల పైన శిక్షణ అందచేసి విజయవంతంగా వీసా తెచ్చుకోవడానికి సహాయం చేస్తారని వీసా ఇంటర్వ్యూ నిపుణులు వంశీ ముదరబోయిన తెలిపారు. విద్యార్థులకు మాత్రమే కాకుండా పర్యాటక వీసాలు కూడా ఇప్పిస్తారని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ప్రత్యేకంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు గోస్కుల వీరన్న తదితరులు ఈ ప్రారంభోత్సవంలో పాల్గొని విజయవంతం చేసారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్
భూపాలపల్లి-ములుగు
శనివారం డిసెంబర్ 07, 2024

ఎమ్మార్పీఎస్ నూతన మండల అధ్యక్షులుగా దొడ్డే శంకర్

నవతెలంగాణ చిట్యాల



చిట్యాల మండల ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడుగా మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన దొడ్డ శంకర్ను నియమించినట్లు భూపాలపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ అంబాల చంద్రమౌళి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో నూతనంగా ఎమ్మార్పీఎస్ మండల కమిటీని నాయకులు నేరెళ్ల ఓదెలు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి అంబాలా చంద్రమౌళి మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ చేయకుండా మాదిగలను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై మరో పోరాటానికి మాదిగలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. వర్గీకరణ చేయకుండా ఉద్యోగాల భర్తీ చేస్తూ మాలలకు రిజర్వేషన్ వాటాను ఎక్కువ దోచిపెడుతూ మాలలకు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కొమ్ము కాస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరగా వర్గీకరణ చేయకపోతే తిరుగుబాటు తప్పదన్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్, ఎంఎంఎస్, ఎంఎస్పీ కమిటీలను ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులునోముల శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు మేకల రమేష్ మాదిగ, మాట్టేవాడ రమేష్ మాదిగనేరెళ్ల స్వప్న మాదిగ, తదితరులు పాల్గొన్నారు.



బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

నవతెలంగాణ-తాడ్వాయి

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని, అంబేద్కర్ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు బండారు చంద్రయ్య కార్యదర్శి వావిలాల రాంబాబులు అన్నారు. మండల కేంద్రంలో అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి, బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం గార్లు హాజర య్యారు. మొదట అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన స్ఫూర్తితో రాష్ట్రంలో దళితుల సంపూర్ణ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. పిఎసిఎస్ మాజీ చైర్మన్ పాక సాంబయ్య, బీజేపీ జిల్లా కార్యదర్శి మేడిశెట్టి ఓంప్రా, సిపిఎం నాయకులు దాసరి క ష?, నాయకులు భర్త పురం నరేష్ డేగల సురేందర్ సిద్ధబోయిన సురేందర్, పెద్దలు కొమరం రామారావు, భూపతి జనార్ధన్ దానక నరసింహారావు, ఎల్పి రాము, మాజీ సర్పంచ్ లంజపల్లి నరసయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట : పస్రా గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణంలో ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మిత అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎనగందుల మొగిలి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ఎంఎస్పి పార్టీ జాతీయ నాయకులు, చతిస్గడ్ రాష్ట్ర ఇంచార్జి ఇరుగు పైడి, ఎంఎస్పి ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాంబాబు హాజరై అంబేద్కర్ సేవలు కొనియాడారు. దేపాక కృష్ణమాదిగ, అంబేద్కర్ సంఘం గ్రామ అధ్యక్షులు పంగ శ్రీను మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్, తాపీ మేస్త్రి సంఘం జిల్లా నాయకులు ప్రవీణ్, ఎమ్మెస్ఎఫ్ జిల్లా నాయకులు సాంబయ్య పాల్గొన్నారు.

నేడు జిల్లాస్థాయి సైన్స్ ఫేయిర్

జిల్లా విద్యాశాఖ అధికారి. రాజేందర్

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో నేడు,రేపు ఎస్సిఆర్టి ఆదేశానుసారంగా జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలు ఉంటాయని జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దమల్ల రాజేందర్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సైన్స్ ఫెయిర్ నిర్వహించుటకు సర్వం సిద్ధం చేసినట్లు తెలిపారు . సైన్స్ ఫెయిర్ లో 300 సైన్స్ ఎగ్జిబిట్స్ 57 ఇన్స్పైర్ ప్రదర్శనలు ప్రదర్శించబ బడుతాయని తెలిపారు ఈ కార్యక్రమానికి ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్పర్సన్ అయిత ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపాలిటీ చైర్పర్సన్ వెంకటలక్ష్మి, మునిసిపాలిటీ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి , పదో వార్డ్ కౌన్సిలర్ బద్ది సమ్మయ్య పాల్గొంటారని అన్నారు. వివిధ పాఠశాల నుండి ప్రదర్శన వీక్షించడానికి డిసెంబర్ ఏడో తేదీన కాటారం, మహదేపూర్, మహముత్తారం, పలిమెల, మల్హార్ మండలాల నుండి విద్యార్థులు వీక్షించడానికి వస్తారని. అలాగే 8వ తేదీ న భూపాలపల్లి, రేగొండ, గణపురం, చిట్యాల, టేకుమట్ల, మొగుళ్ళపల్లి, గోరుకొత్తపల్లి మండలాల విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శన తిలకించడానికి తీసుక రావలసినదిగా ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి, సెక్టోరల్ అధికారులు రాజగోపాల్, లక్ష్మణ్, రమేష్ ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి మందల రవీందర్ రెడ్డి శాంతినికేతన్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రాజేష్ కుమార్, డి సి ఈ బీ అసిస్టెంట్ సెక్రటరీ శనిగరపుభద్రయ్య , మండల విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా ఘనంగా అంబేద్కర్ వర్ధంతి







నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ టి రాజేశ్వర్, మున్సిపల్ చైర్మన్ సెగ్గం వెంకటరాణి సిద్దు లు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. భారతదేశానికి అందించిన ఆయన సేవలను స్మరించుకున్నారు. మున్సిపల్ మేనేజర్ టి రమేష్, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ పి సునీల్ కుమార్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ బి మానస,మున్సిపల్ అకౌంట్ ఆఫీసర్ వై అశోక్ కుమార్ పాల్గొన్నారు.

మహదేవపూర్ : మహాదేవపూర్ మండలంలో వివిధ కులసంఘాలు, పార్టీలు, అధికారుల అందరి సమక్షంలో ప్రపంచ మేధావి అంబేద్కర్ వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సభ అధ్యక్షులు నల్లబుగా ధర్మయ్య అధ్యక్షత వహించారు. ముందుగా మహాదేవపూర్ తాసిల్దార్ రాథోడ్ అంబేద్కర్ చిత్రప టానికి పూలమాలవేసి అంబేద్కర్ ఆశయాలను కొని యాడారు. ఎంపీడీవో కే వెంకటేశ్వర్లు అంబేద్కర్ గొప్ప మేధావని కొనియాడారు. డిప్యూటీ తహసిల్దార్ కృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ వ్యక్తి కాదని పోశక్తి అని ఏనాడో మహిళలకు ఉద్యోగ రిజర్వేషన్లు సాధించిపెట్టిన ఘనత అంబేద్కర్ దని అన్నారు.

అనంతరం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ, మాజీ సర్పంచ్ శ్రీపతి బాబు తదితరులు మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమనానికి రిజర్వేషన్ల సాధనకు రాజ్యాం గం రూపొందించిన మేధావి అంబేద్కర్ అని ఆయన సేవలు కొనియాడారు. ఆల్ ఇండియా అంబేద్కర్ మండల అధ్యక్షులు మీరు లక్ష్మణ్, సీనియర్ నాయకులు తోడిచెర్ల దుర్గయ్య, మాదిగ యువసేన మండల అధ్యక్షులు మంథని రవితేజ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి నిఖిల్, దళిత సంఘ నా యకులు సమ్మయ్య, శేఖర్, బీఆర్ఎస్ నాయకులు ప్రకాష్, మనోహర్ దళిత నాయకులు పాల్గొన్నారు.

చిట్యాల: మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో డాక్టర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం వివిధ అంబేద్కర్ సం ఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమా లవేసి నివాళులు అర్పించారు. ఆదర్శ పాఠశాలలో కళాశాలలో ప్రిన్సిపాల్ రమేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతిని జరిపారు. ధర్మసమాజ్ పార్టీ అంబేద్కర్ సంఘం, నాయకులు, ఉపాధ్యాయుల తోపాటు మల్లయ్య, కొమురయ్య, నరేష్, కిరణ్ పాల్గొన్నారు.

గణపురం : గణపురం మండలం కేంద్రంలోని అంబేద్కర్ భవనం వద్ద అంబేద్కర్ యువజన సం ఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు తిక్క సంపత్ ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించా రు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఆరుముళ్ళ ఎల్లస్వామి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయ కులు బుల్లిబాబు డీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి కంది రవి. బిజెపి విద్యార్థి విభాగంరాష్ట్ర నాయకులు మంద మహేష్ .వికలాంగుల మండల అధ్యక్షులు సోన్నాయిల వెంకటేష్ దూడపాక శ్రీనివాస్ చిలువేరు ఉదయాకర్ సుమన్ శివ నాయకులు పాల్గొన్నారు

కేటీపీపీలో...

గణపురం : గణపురం మండలం చెల్పూర్ కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్లో శుక్రవారం బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను చీఫ్ ఇంజనీర్ శ్రీ ప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. కెటిపిపి ప్రధాన ముఖ ద్వారం వద్ద ఉన్న అంబేద్కర్ కాంస్య విగ్రహానికి కెటిపిపి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ఆధ్వర్యంలో చీఫ్ ఇంజనీర్ చిట్టాప్రగడ శ్రీ ప్రకాష్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అన్ని విభాగాల సుపరింటెండెంట్ ఇంజనీర్లు, వివిధ సంఘాల, అసోసియేషన్ నాయకులు మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు

మల్హార్ రావు : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. శుక్రవారం అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘంసంగా నిర్వహించి, అంబెడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు,జిల్లా కార్యదర్శి కేసారపు నరేష్ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి తాండ్ర దినేష్ మాదిగ, ఖమ్మంపెల్లి సందీప్ మాదిగ, కేసారపు రాజయ్య మాదిగ, ఇందారపు సమ్మయ్య మాదిగ, కేసారపు ప్రతాప్ మాదిగ,ఇందారపు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ అభయ హస్తం పథకం అమలు చేయాలి : డీ హెచ్పీఎస్

భూపాలపల్లి టౌన్ : అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని అమలు చేయాలని దళిత హక్కుల పోరాట సమితి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి రాసపల్లి భద్రయ్య అన్నారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భేగా డిహెచ్పిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అంబేద్కర్ అభయాసం పథకాన్ని తక్షణమే అమలు చేయాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరికి 12 లక్షల రూపాయలు కేటాయించాలని, ఎన్నికలలో ఇందిరమ్మ ఇండ్లలో దళితులకు ఆరు లక్షల రూపాయలు ఇస్తామన్న వాగ్దానాలను నిలబెట్టుకోవాలన్నారు. అంబేద్కర్ ఆశయాలను సాధించుకుందామని పిలుపునిచ్చారు. విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రీయంబర్స్మెంట్ విడుదల చేయలేదని, వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలు వ్యతిరేకిస్తున్నామని దళితులపై అన్నారు. జరుగుతున్న దాడుల పై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని కోరారు. లేదంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. జిల్లా ఉపాధ్యక్షులు పీకే రవికాంత్, పెద్దమాముల సంధ్య, జిల్లా సహాయ కార్యదర్శి పొన్నగంటి లావణ్య, నాయకులు నేరెళ్ల జోసఫ్ తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్ : జయశంకర్ జిల్లా భూపాలపల్లి మహాదేవపూర్ మండలం సూరారం చౌరస్తా అంబేడ్కర్ కూడలి వద్ద శుక్రవారం నాడు అంబేద్కర్ వర్ధంతిని ఎమ్మెస్పీ మండల ఇన్చార్జి తూడిచెర్ల దుర్గయ్య అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు తులసి మహేష్ హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దుర్గం బాల మల్లు బందేల కిష్టయ్య, పొట్లపల్లి రవికుమార్, దేవులపల్లి కృష్ణ, తలారి రవిసాగర్, మీసాల రాములు జిల్లేల సమ్మయ్య పూల్యల వెంకటేష్, చేన్నూరి ఉన్నారు

టేకుమట్ల : అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిపారు. తహశీల్దార్ విజయలక్ష్మి, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య పాల్గొని అంబేద్కర్ సేవలు కొనియాడారు. టేకుమట్ల మండల కేంద్రంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు అరకొండ రాజయ్య అద్యక్షతన అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య పాల్గొని మా ట్లాడారు. అంబేద్కర్ ఆలోచన విధానాలను ఆశయాలను సిద్ధాంతాలను కొనసాగించాలని అన్నారు. అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మారపెల్లి కొంరయ్య, దళిత సంఘాల నాయకులు మారపెల్లి రాజ కొంరయ్య ఎలుకటి రాజయ్య, కోల్గూరి సతీష్ పాలకొండ రాజయ్య, గాదం దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్ళపల్లి : మండలకేంద్రంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు శుక్రవారం అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు బండారి కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పిఏసిఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగారావు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నేటి యువత ఆ మహనీయుని ఆశయాలను కొనసాగించాలన్నారు. అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు నిమ్మల భద్రయ్య, ఓదెలు, రామస్వామి, సారంగపాణి నర్సయ్య, మండల నాయకులు, కొమురయ్య, డెన్ని, రాజు, శ్రీనివాస్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

రేగొండ : రేగొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కమిటీ చైర్మన్ కొలేపాక బిక్షపతి, రేగొండ మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మైస సంజీవ్ ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అంబేద్కర్ ఫోటోకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ రేగొండ ఉమ్మడి మండల అధ్యక్షులు ఇప్పకాయల నర్సయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కర్యదర్శి మైస రమేష్, మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెల్ల ప్రభాకర్, బీసీ జేఏసీ జిల్లా నాయకులు రాదండ దేవేందర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గోగుల చేంద్రకర్ రెడ్డి మాజీ అంబేద్కర్ యువజన అద్యక్షులు మైస వీరాస్వామి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్, కోలేపాక సాంబయ్య పాల్గొని మాట్లాడారు. బీసీ సంఘం నాయకులు మాజీ సర్పంచ్ జంగేటి సుధాకర్, గ్రామ కమిటీ అద్యక్షులు రమేష్, బీఆర్ఎస్ యూత్ నాయకులు తడుక శ్రీకాంత్ మైస వీరజ్ గజ్జల రామక ష?, కొలెపాక అంజిత డార్విన్, తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి టౌన్ : అంబేద్కర్ 68వ వర్ధంతి పురస్కరించుకొని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కమిటీ నాయకులు పుల్ల ప్రేమ్ సాగర్ ఆధ్వర్యంలో శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

బిజినెస్

మారుతి కార్ల ధరల పెంపు

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద కార్ల కంపెనీ మారుతి సుజుకి కూడా ధరల పెంపును ప్రకటించింది. ఇప్పటికే ఆడి, హ్యుందాయ్ మోటార్ కంపెనీలు ధరలు పెంచాలని నిర్ణయించగా.. తాజాగా మారుతి సుజుకి అదే బాటలో నిర్ణయం తీసుకుంది. కొత్త ఏడాది జనవరి ఒక్కటో తేది నుంచి తమ కార్ల ధరలను నాలుగు శాతం పెంచుతున్నట్లు శుక్రవారం వెల్లడించింది. కార్ల తయారీ ఖర్చులు పెరిగిపోవడంతో ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని మారుతి సుజుకి పేర్కొంది. ఇప్పటికే హ్యుందాయ్ మోటార్స్ తమ వాహన ధరలను రూ.25 వేల వరకు పెంచుతున్నట్లు తెలిపింది.

11న ఐపిఒకు సాయి లైఫ్ సైన్సెస్

నవతెలంగాణ - హైదరాబాద్

సాయి లైఫ్ సైన్సెస్ లిమిటెడ్ డిసెంబర్ 11న ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)కు రానున్నట్లు ప్రకటించింది. ఈ ఇష్యూలో రూ.1 ముఖ విలు కలిగిన ఈక్విటీ షేర్ ధరల శ్రేణీని రూ.522-549గా నిర్ణయించింది. యాంకర్ ఇన్వెస్టర్ల బిడ్డింగ్ కోసం డిసెంబర్ 10న ఇష్యూ తెరిచి ఉటుందని పేర్కొంది. కనీసం 27 ఈక్విటీ షేర్లు బిడ్ చేయాల్సి ఉంటుందని తెలిపింది. ఈ ఇష్యూ కింద రూ.950 కోట్ల వరకు నిధులు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆ కంపెనీ తెలిపింది. ఇందులో రూ.720 కోట్లను అప్పులు చెల్లించడానికి.. మిగితా మొత్తం కార్పొరేట్ అవసరాల కోసం వినియోగించనున్నట్లు వెల్లడించింది.

ఇసుజు మోటార్స్ 'ఐ కేర్ వింటర్ క్యాంప్'

హైదరాబాద్ : ఆటోమొబైల్ కంపెనీ ఇసుజు మోటార్స్ ఇండియా దేశ వ్యాప్తంగా 'ఇసుజు ఐ-కేర్ వింటర్ క్యాంప్'ను ప్రారంభించనున్నట్లు తెలిపింది. డిసెంబర్ 9 నుంచి 14వ తేది వరకు తమ అన్ని అధీకృత డీలర్ సర్వీసు అవుట్‌లెట్‌లో ఈ సేవలను పొందవచ్చని పేర్కొంది. ఈ కాలంలో, కస్టమర్‌లు తమ వాహనాలకు తగ్గింపు ధరలతో సర్వీసు సేవలు సహా ప్రత్యేక ఆఫర్‌లు, ప్రయోజనాలను కూడా పొందవచ్చని తెలిపింది.

బంగారం బిస్కెట్లకు హాల్‌మార్కింగ్

న్యూఢిల్లీ : బంగారం కడ్డీలపై కూడా ఇకపై హాల్‌మార్క్‌ను తప్పనిసరి చేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. శుక్రవారం సిఐఐ ప్రతినిధులతో జరిగిన ఓ సమావేశంలో వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి నిధి ఖరే ఈ విషయాన్ని తెలిపారు. నాణ్యత కోసం బంగారం బిస్కెట్లపైనా హాల్‌మార్కింగ్‌ను తప్పనిసరి చేయాలని యోచిస్తున్నామన్నారు. ప్రతీ ఆభరణంపై హాల్‌మార్క్‌ను తప్పనిసరి చేస్తూ 2021 జూన్‌లో నిర్ణయం తీసకున్నారు. ఇప్పటి వరకు 40 కోట్లకు పైగా పసిడి ఆభరణాలపై హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్ నెంబర్‌ను వేశారు.

మాసెరటి ఎంఎస్‌జి రేసింగ్‌తో విటి మార్కెట్స్ భాగస్వామ్యం కొనసాగింపు

హైదరాబాద్ : మాసెరటి ఎంఎస్‌జి రేసింగ్‌తో భాగస్వామ్యంను మరోసారి కొనసాగిస్తున్నట్లు విటి మార్కెట్స్ తెలిపింది. డిసెంబర్ 7న పాలోలో ప్రారంభం కానున్న సీజన్11లోనూ కలిసి నడువనున్నట్లు పేర్కొంది. 2024-25 ఫార్ములా ఈ సీజన్ కోసం జట్టులోకి స్టోఫెల్ వాండూర్న్, జేక్ హ్యూస్ రాక మరింత బలాన్ని ఇచ్చిందని తెలిపింది. ఫార్ములా ఇ ప్రచారంలో వీటీ మార్కెట్, మాసరాటి ఎంఎస్‌జి రేసింగ్‌కు ప్రాతినిధ్య వహిస్తున్న డ్రైవర్లను కలిగి ఉన్నట్లు పేర్కొంది.

పెళ్లి వేడుకకు సిద్ధంగా ఉండే శిరోజాలను పొందండి



నవతెలంగాణ : వివాహ వేడుకల్లో మీ శిరోజాలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా స్టైల్‌గా చేయడానికి, అది మృదువుగా, సరైన విధంగా నిర్వహించదగినదిగా ఉండటం చాలా అవసరం. అయితే, శీతాకాలం రావడం, రకరకాల కార్య క్రమాల కోసం స్టైలింగ్ సాధనాలను ఉపయోగించడం వలన, మీ జుట్టు పొడిబారడం, చిట్లిపోవడానికి దారితీసే అదనపు ఒత్తిడిని ఎదుర్కోవచ్చు. వేడుకలు దగ్గరపడుతున్న కొద్దీ, మీ జుట్టుకు అదనపు జాగ్రత్తలు తీసు కోవడం చాలా ముఖ్యం. అందుకోసం క్రమం తప్పకుండా చేసే సాధారణ హెయిర్ ఆయిల్ రొటీన్‌కు మించింది లేదు. దాని కంటే ఏదీ మెరుగ్గా పని చేయదు. మార్కెట్లో వివిధ రకాల నూనెలు అందుబాటులో ఉన్నందున, మీ జుట్టుకు పని చేసే పదార్థాలతో ఒకదాన్ని ఎంచుకోవడం చాలా ముఖ్యం. పారాచూట్ అడ్వాన్స్‌డ్ అలోవెరా ఎన్‌రిచ్డ్ కోకోనట్ హెయిర్ ఆయిల్ అనేది అలోవెరా యొక్క కండిషనింగ్ పవర్, కోకోనట్ బేస్డ్ హెయిర్ ఆయిల్ పోషణను మిళితం చేసి చింపిరిని నియంత్రించడానికి, మీ జుట్టును మృదువుగా చేయడానికి జిడ్డు లేని సరళమైన ఎంపిక.

అలోవెరాతో కూడిన కొబ్బరి ఆధారిత హెయిర్ ఆయిల్ యొక్క ప్రత్యేకమైన మిశ్రమం మీ జుట్టు లోపల 10 పొరల వరకు లోతుగా చొచ్చుకుపోవడానికి వీలు కల్పిస్తుందిలి (డిస్‌క్లెయిమర్- బేసిస్ టెక్నికల్ స్టడీ). అది మీ జుట్టును మృదువుగా చేస్తుంది మరియు మీరు చింపిరిని నియంత్రించడంలో సహాయపడుతుంది. అలోవెరా మీ జుట్టు యొక్క మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఒక గొప్ప పదార్థంగా ప్రసిద్ధి చెందింది. దాన్ని కలిపినప్పుడు, కొబ్బరి యొక్క తీవ్రమైన పోషణ, అలోవెరా కండిషనింగ్ ప్రయోజనాలు చింపిరిని నియంత్రించడంలో మీకు సహాయపడతాయి, ఫలితంగా మృదువైన, నిర్వహించదగిన జుట్టు ఏర్పడుతుంది. ఇది మీకు కావలసిన విధంగా, అత్యంత సులభంగా మీ జుట్టును స్టైల్ చేయడానికి మరియు ధరించడానికి మీకు స్వేచ్ఛను ఇస్తుంది.

సురక్షిత భూమి హక్కులు లేవు



న్యూఢిల్లీ : దేశంలోని కార్మిక, చిన్న రైతు కుటుంబాలు తాము ఉండటానికి, వ్యవసా యానికి, ఇతర జీవనోపాధికి ఉపయోగించే భూమిపై సురక్షితమైన హక్కు లను కలిగి లేరు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలనే తేడా లేకుండా ఇదే పరిస్థితి ఉన్నది. 'సోషల్ రీసెర్చ్ కలెక్టివ్'తో కలిసి పనిచేసే పరిశోధకులు నిర్వహించిన అధ్యయనంలో ఈ విషయం వెల్లడైంది. దీంతో ఈ కార్మిక, రైతు కుటుంబాలు వేధింపులను, పెనాల్టీలను, తొలగింపులు వంటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. ఇది వారి ఆర్థిక అభద్రతకు దారి తీస్తుందని అధ్యయనం వివరిం చింది. ముఖ్యంగా, తొలగిం పులు, తరలింపుల కారణంగా పిల్లలకు హానిని కలిగిస్తుందనీ, ఇది పేదరికం పై తరాల ప్రభావాన్ని కలిగి ఉంటు ందని అధ్యయనం పేర్కొన్నది. ఈ ఏడాది జులై- ఆగస్టులో నిర్వహించిన ఈ సర్వేలో ఢిల్లీ, ఉత్తరాఖండ్‌లోని తెహ్రీ గర్వాల్, డెహ్రాడూన్, తమిళ నాడులోని రామనాథపురం, నీలగిరీస్ జిల్లాలల నుంచి మొత్తం 1840 మంది కార్మిక, చిన్నకారు రైతు కుటుంబాలు పాల్గొన్నాయి.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రయత్నాలు ప్రభావిత కుటుంబాలపై పరిమిత ప్రభావాన్ని చూపిందనీ, అనేక కుటుంబాలూ ఇప్పటికే ఈ సమస్యను ఎదుర్కొంటున్నాయని విశ్లేషకులు వెల్లడిస్తున్నారు. హౌజింగ్ విషయంలో వీరు చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నారు. డెహ్రాడూన్‌లో 64 శాతం మంది, ఢిల్లీలో 66 శాతం మంది తమ పేరు మీద లేని స్థలంలో నివాసం ఉంటున్నారు. ఏది ఎవరి భూమి, ఏది ప్రభుత్వ భూమి అన్నది వారికి తెలియదు. ఇక కిరాయికి ఉంటున్నవారిలో చాలా మంది లిఖితపూర్వక ఒప్పందాన్ని కలిగిలేరు. డెహ్రాడూన్‌లో దాదాపు మూడోవంతు (29 శాతం), ఢిల్లీలో పది శాతం మంది 'తొలగింపు(బయటకు పంపటం)' బెదిరింపులను ఎదుర్కొన్నారు. ఈ రెండు నగరాల్లో దాదాపు ఆరు నుంచి ఏడు శాతం మంది వాస్తవానికి ఈ 'తొలగింపు' చర్యకు గురయ్యారు. తమిళ నాడులో 81 శాతం మంది ఈ బెదిరింపులను ఎదుర్కోగా.. 19 శాతం మంది కిరాయికి ఉంటున్న ఇండ్లు, ప్రదేశం నుంచి బయటకు పంపబడ్డారు. తమకు పరిహారం కానీ, నివసించటానికి ప్రత్యామ్నాయ స్థలాలు కానీ అందలేదని తమిళనాడులోని 90 శాతం మంది తెలిపారు. అయితే, ఢిల్లీలో 60 శాతం మందికి ప్రత్యామ్నాయ మార్గం చూపబడిందనీ, అయితే ఇది అక్కడి నగర స్పష్టమైన పునరావాస విధానం ద్వారా సాధ్యపడి ఉండొచ్చని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ఢిల్లీలో తొలగింపునకు గురైన స్థలాలను బిల్డర్లు, కంపెనీలకు అప్పగించారని సర్వేలో పాల్గొన్నవారు తెలిపారు. అయితే, ఇలాంటి తొలగింపు చర్యలు ఏదైనా ప్రజా ప్రయోజనాన్ని సాధించిందా? అనే ప్రశ్నలు అందరిలోనూ తలెత్తుతున్నాయి. ఇక తొలగింపు చర్యను ఎదుర్కోని చాలా కుటుంబాలు చాలా తక్కువ నాణ్యతను కలిగి ఉన్న ఇండ్లలో నివసిస్తున్నాయి. డెహ్రాడూన్‌లో తొమ్మిదో వంతు మంది.. తమకు రెగ్యులర్ విద్యుత్ కనెక్షన్లు లేవని చెప్పారు. ఉత్తరాఖండ్‌లోని తెహ్రీ గర్వాల్ పర్వత ప్రాంత ప్రజలు తమ ఇండ్లకు నల్లా కనెక్షన్లు లేవని వాపోయారు. నగరాల్లో ఉన్న కుటుంబాలు హౌజింగ్ విషయంలో ఈ విధమైన సమస్యలను ఎదుర్కొంటున్నాయి. ఇక గ్రామీణ ప్రాంత ప్రజల్లోనూ ఇంకోరకమై ఇబ్బందులున్నాయి. వ్యవసాయం, కిచెన్ గార్డెన్స్, సాధారణ అవసరాలకు(కట్టెలు వంటివి) కావాల్సిన భూములను ఉపయోగించటంలో ఇక్కడి కుటుంబాలు గణనీయమైన సమస్యలను ఎదుర్కొం టున్నాయి. తెహ్రీ గర్వాల్‌లో 12.5 శాతం మందికి తాము ఉపయోగిస్తున్న భూమికి యజమాని ఎవరో తెలియదు. 90 శాతం మందికి పైగా అడవులను, కామన్ ల్యాండ్స్‌ను కొన్ని ప్రయోజనాల కోసం ఉపయోగించారు. కానీ, తెహ్రీ గర్వాల్‌లో ఈ ఉపయోగంపై ఎవరికీ నమోదిత హక్కులు లేవు. ఫలితంగా 16 శాతం మంది జరిమానాలను ఎదుర్కోగా, నాలుగు శాతం మంది అదుపులోకి తీసుకో బడటం, అరెస్టుకు గురికావటం వంటివి జరిగాయి. వ్యవసా య భూముల నుంచి ఖాళీ చేయిస్తామనే బెదిరింపులను ఎదుర్కొన్నామని తమిళనాడులో సర్వేలో పాల్గొన్నవారిలో ఐదో వంతు మంది చెప్పారు. సగం మందికి పైగా అటవీ భూములు, కామన్ ల్యాండ్స్‌ను ఉపయోగించగా.. ఆరు శాతం మంది మాత్రమే గుర్తింపు పొందిన హక్కులను కలిగి ఉన్నారు. ఈ సమస్యలను అధిగమించటానికి ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు కొంత వరకే చేరుకున్నాయి. తమిళనాడు మినహా ఎక్కువ మంది గృహ నిర్మాణ పథకాల కింద దరఖాస్తు చేసుకోలేదు. తమకు ఎలాంటి ప్రయోజనాలూ అందలేదని డెహ్రాడూన్‌లో 1.2 శాతం మంది చెప్పారు. అయితే, తమిళనాడు, ఉత్తరాఖండ్‌లలో అటవీ హక్కుల చట్టం సమర్థవంతంగా అమలు కాలేదని అధ్యయనం వివరించింది.హౌజింగ్, వ్యవసాయం, మొదలైనవాటి కోసం భూమిని ఉపయోగించే వారి హక్కులను ప్రాధాన్యత ఎంపికగా గుర్తించాలనీ, హక్కులను గుర్తించలేనివారికి పునరావాసం హామీ ఇవ్వాలని అధ్యయంన సిఫారసు చేసింది. తక్కువ ధర గృహ పథకాలను, గృహ నిర్మాణానికి చట్టబద్ధమైన హక్కుల హామీలు, గృహనిర్మాణాన్ని అభివృద్ధి చేయటంలో కార్మికవర్గ సహకార సంఘాల ను విస్తరించాలని సూచించింది. సరసమైన గృహాలు, భూమి హక్కులను సంక్షేమ పథకాలుగా కాకుండా అభివృద్ధి జోక్యాలుగా చూడాలని వివరించింది.

- కార్మిక, చిన్నరైతు కుటుంబాలకు ఇబ్బందులు
- తొలగింపులు, పెనాల్టీలు వంటి వేధింపులు
- ఇది ఆర్థిక అభద్రతకు దారి తీస్తుంది
- తాజా అధ్యయనంలో వెల్లడి

నాలెడ్జ్ హబ్‌గా ఏపీ

- టెక్నాలజీ విప్లవంలాంటిది
- అధిక సంపదగలవారు పేదలను దత్తత తీసుకోవాలి
- డీప్ టెక్‌తో ఉపాధి, సంపదలను సృష్టిస్తాం
- ప్రతి మూడు నెలలకొకసారి డీప్ టెక్ ఎగ్జిబిషన్
- విశాఖలో 'డీప్ టెక్ ఇన్నోవేషన్ సమ్మిట్'లో ముఖ్యమంత్రి చంద్రబాబు



విశాఖ : నాలెడ్జ్ హబ్‌గా రాష్ట్రాన్ని నిలపడమే తన లక్ష్యమని ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు ఉద్ఘాటించారు. విశాఖలోని నోవొటల్ హోటల్‌లో శుక్రవారం గ్లోబల్ ఫోరం ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆధ్వర్యాన నిర్వహించిన 'నేషనల్ కాంక్లేవ్ ఆన్ డీప్ టెక్ ఇన్నోవేషన్ సమ్మిట్-2024'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 'షేపింగ్ ది నెక్స్ ఎరా ఆఫ్ గవర్నర్స్' అనే అంశంపై నిర్వహించిన ఈ సదస్సులో ముఖ్యమంత్రి మాట్లాడుతూ టెక్నాలజీ అనేది ఒక విప్లవంలాంటిదన్నారు. రాష్ట్రంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగాన్ని తన హయాంలో అభివృద్ధి జరిగిందని వివరించారు. 1998లో ఐటి సెక్టార్ గురించి మాట్లాడిన తాను ఇప్పుడు డీప్ టెక్ గురించి మాట్లాడడం సంతోషంగా ఉందన్నారు. నాడు పైసా ఖర్చు లేకుండా భూమి మాత్రమే పిపిపి విధానంలో ఇచ్చి హైటెక్ సిటీని హైదరాబాద్‌లో నిర్మించానని చెప్పుకొచ్చారు. ఉమ్మడి రాష్ట్రంలో అమెరికా ఐటి పెద్దల వద్దకెళ్లి భారతీయ నైపుణ్యాల గురించి వివరించి ఐటిని ఇక్కడ అభివృద్ధి చేశానన్నారు. అప్పటి వరకూ 20 విద్యా సంస్థలు కూడా లేని రంగారెడ్డి జిల్లాలో నేడు 250 వరకూ ఇంజనీరింగ్ కాలేజీలు వచ్చాయని తెలిపారు. తాను గతంలో స్మార్ట్ ఫోన్ల ప్రాధాన్యత గురించి మాట్లాడితే చాలామంది విమర్శించారని, నేడు జీవితంలో టెక్నాలజీ భాగమైందని, ఐటిని ఉపయోగించకపోతే ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో మిగతా దేశాలతో పోటీ పడలేక చతికిలబడే వాళ్లమని అన్నారు. రాష్ట్రం లోనూ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ఏర్పాటు చేయబోతున్నామని, ఇకపై ప్రతి మూడు నెలలకు ఓసారి డీప్ టెక్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తామని తెలిపారు.

ఎఐ, మెషిన్ లెర్నింగ్‌తో పలు సేవలు

రాష్ట్ర ప్రభుత్వం వద్ద పెద్ద మొత్తంలో డేటా ఉందని, ఎఐ, మెషిన్ లెర్నింగ్ ద్వారా సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటామని చంద్రబాబు తెలిపారు. వాతావరణ పరిస్థితులపై రైతులను అప్రమత్తం చేసే సందేశాలు పంపేందుకు టెక్నాలజీ దోహదపడుతుందన్నారు. పంటల్లో తెగుళ్ల నివారణకు డ్రోన్ ద్వారా పురుగుల మందులను వినియోగిస్తామని తెలిపారు. డ్రోన్ సాయంతో శాంతిభద్రతలను కాపాడతామన్నారు. టెక్నాలజీని వినియోగించుకోవడం ద్వారా వైద్య సేవల ఖర్చులను భారీగా తగ్గించుకోవచ్చని తెలిపారు. ప్రస్తుతం స్వర్ణాంధ్ర-2047 విజన్‌ను సిద్ధం చేస్తున్నామని, అందులో పది ప్రణాళికా సూత్రాలను తీసుకుని రాష్ట్రాన్ని 15 శాతం వృద్ధిరేటు దిశగా నడిపిస్తామని అన్నారు. డీప్ టెక్‌తో ఉపాధి అవకాశాలను, సంపదలను సృష్టిస్తామని తెలిపారు. పేదలు ఉన్నత స్థాయిలోకి రావాలంటే అధిక సంపద కలిగిన వారు వారిని దత్తత తీసుకుంటే తద్వారా పేదరికాన్ని నిర్మూలించవచ్చన్నారు. దీనికోసం అందరూ చేతులు కలపాలని కోరారు. నాలెడ్జ్ ఎకానమీ భవిష్యత్ నగరంగా వైజాగ్ నగరం నిలుస్తుందని కితాబిచ్చారు. గత ఐదేళ్ల ప్రభుత్వ అసమర్థ పాలన వల్ల రాష్ట్రంలో అనేక వారసత్వ సమస్యలు తలెత్తాయని, వాటిని సరిదిద్ది ముందుకెళ్తున్నామని తెలిపారు.

విశాఖలో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులో రూ.2 లక్షల కోట్ల పెట్టుబడి

సోలార్, విండ్, పంప్డ్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. వైజాగ్‌లో గ్రీన్ హైడ్రోజన్ ఎనర్జీ ప్రాజెక్టులో రూ.2 లక్షల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ఎన్‌టిపిసి-ఎపిజెన్‌కో మధ్య ఒప్పందం జరిగిందన్నారు. పిఎం సూర్యఘర్ పథకం ద్వారా ఎవరైనా ఇంటి పైకప్పు మీద సోలార్ రూఫ్ టాప్ సౌర విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చని, గృహ అవసరాలకుపోను మిగిలింది గ్రిడ్‌కు అమ్ముకోవచ్చని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి ఇంటి నుంచీ ఒక పారిశ్రామికవేత్త కోసం ప్రయత్నాలు చేస్తున్నామని, అదే తమ పారిశ్రామిక విధానమని పేర్కొన్నారు. సదస్సులో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్, పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

ఏడు ఎంఒయులు

డీప్ టెక్ సదస్సులో గ్లోబల్ ఫోరం ఫర్ సస్టెయినబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ (జిఎఫ్ఎస్‌టి)కు, వివిధ కంపెనీలకు మధ్య ఏడు ఒప్పందాలు జరిగాయి. విద్య, వైద్య రంగాల్లో టెక్నాలజీ, అడ్వాన్స్‌డ్ స్టడీస్, మహిళా సాధికారత తదితర అంశాలపై జిఎఫ్ఎస్‌టితో సమగ్ర, జిఎస్ఆర్, ఫ్లూయింట్ గ్రిడ్ లిమిటెడ్, జర్మన్ వర్సిటీ ఒప్పందాలు చేసుకోగా, గేమ్ కంపెనీ రెండు ఎంఒయులు చేసుకుంది. సిఎంఎస్ కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు ఆయా కంపెనీల ప్రతినిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సమక్షంలో ఎంఒయుల పత్రాలను మార్చుకున్నారు.

ఏపీలో అందరికీ స్మార్ట్ మీటర్లు

- టైమ్ ఆఫ్ డే టారిఫ్ అమలు చేస్తాం
- విధి విధానాలు చెప్పండి
- ఎపిఇఆర్‌సికి డిస్కంల ప్రతిపాదన



అమరావతి : ప్రజానీకంపై మరింతగా విద్యుత్ భారాలు మోపడానికి రంగం సిద్ధమౌతోంది. దీనిలోభాగంగా ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్లను వినియోగదారులందరి ఇళ్లకు అమర్చడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ మేరకు ఎపిఇఆర్‌సికి విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కమ్)లు ప్రతిపాదనలు సమర్పించాయి. వార్షిక ఆదాయ అవసర నివేదిక (అగ్రిగేట్ రెవెన్యూ రిక్వైర్‌మెంట్ -ఎఆర్ఆర్)లోనే ఈ విషయాన్ని ప్రస్తావించాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి డిస్కమ్‌లు గత వారం ఎఆర్ఆర్‌లను సమర్పించిన విషయం తెలిసిందే. వీటిలో వినియోగదారుల నుండి వసూలు చేయాల్సిన ఛార్జీల వివరాలను పేర్కొన్న విషయం తెలిసిందే. అయితే, తాజాగా సమర్పించిన ఎఆర్ఆర్‌లో ఆ వివరాలతో పాటు, ప్రీ పెయిడ్ స్మార్ట్ మీటర్ల వినియోగానికి సంబంధించిన ప్రతిపాదనలను కూడా డిస్కమ్‌లు చేశాయి. 'హయ్యర్ లోడ్ వినియోగదారులతో పాటు, ఎల్‌టి టారిఫ్‌లోని అందరు వినియోగదారులకు' స్మార్ట్ మీటర్లు బిగించనున్నట్లు ఈ ప్రతిపాదనల్లో డిస్కమ్‌లు తెలిపాయి. ఈ మేరకు అనుమతి ఇవ్వాలని ఎపిఇఆర్‌సిని కోరాయి. దీంతో పాటు స్మార్ట్ మీటర్లు బిగించిన వెంటనే టైమ్ ఆఫ్ డే టారిఫ్‌ను అమలు చేయడానికి కూడా ఏర్పాట్లు చేసినట్లు డిస్కమ్‌లు తెలిపాయి. వ్యవసాయ పంపు సెట్లకు మినహా మిగిలిన అందరు వినియోగదారులకు టైమ్ ఆఫ్ డే టారిఫ్‌ను సమర్థవంతంగా వినియోగించడానికి ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయినట్లు ఎపిఇఆర్‌సికి డిస్కమ్‌లు తెలపడం గమనార్హం.

కేంద్రం ఆదేశాల మేరకే....

కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకే ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు విద్యుత్ సంస్థలు చెబుతున్నాయి. ఇఆర్‌సికి సమర్పించిన ఎఆర్ఆర్‌లోనూ ఈ విషయాన్ని పేర్కొన్నాయి. 2024 జులై ఒకటిన కేంద్ర విద్యుత్‌శాఖ నుండి వచ్చిన ఆదేశాల మేరకు ఎల్‌టి వినియోగదారులకు కూడా స్మార్ట్‌మీటర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ఎఆర్ఆర్‌లో పేర్కొన్నాయి. గతేడాది జూన్‌లో విడుదలైన నోటిఫికేషన్ ప్రకారం టైమ్ ఆఫ్ డే టారిఫ్‌ను అమలు చేస్తున్నట్లు తెలిపాయి.

టిడిపి... వైసిపిలది ఒకే దారి!

ప్రజలకు భారమైనప్పటికీ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యుత్ రంగంలో సంస్కరణలు అమలు చేయడంలో టిడిపి, వైసిపి ప్రభుత్వాలు ఒకేదారిన నడుస్తున్నాయి. వైసిపి ప్రభుత్వం 10.01.2024న, 7.05.2024న స్మార్ట్ మీటర్ల వినియోగానికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పించినట్లు డిస్కమ్‌లు తాజాగా ఇఆర్‌సికి అందజేసిన నివేదికలో పేర్కొన్నాయి. అప్పట్లో ఈ ప్రతిపాదనను టిడిపి తీవ్రంగా వ్యతిరేకించిన సంగతి తెలిసిందే. తాజాగా టిడిపి ప్రభుత్వం ఆ ప్రతిపాదనలను మరోమారు సమర్పించడంతో పాటు, వినియోగదారులందరికీ వర్తింపజేయడానికి, డిమాండ్‌ను బట్టి టారిఫ్‌ను మార్చడానికి ఇఆర్‌సి అనుమతి కోరింది.

ఉక్రెయిన్ సంఘర్షణకు బైడెనే కారణం

- హంగేరియన్ ప్రధాని విక్టర్ ఓర్బన్



2022లో అమెరికా జోక్యం ఉక్రెయిన్ వివాదానికి దారితీసిందని హంగేరియన్ ప్రధాని విక్టర్ ఓర్బన్ అన్నారు. వివాదానికి సంబంధించిన విధానంలో వాషింగ్టన్‌కు "కామన్‌సెన్స్ గానీ, సంయమనంగానీ లేవని" మాస్కో ఆరోపించిన తర్వాత ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం పబ్లిక్ బ్రాడ్‌కాస్టర్ కొసుత్ రేడియోకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఓర్బన్ ఈ వివాదంలో అమెరికా నిర్ణయాత్మక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. "ఈ యుద్ధంలో ప్రధాన ఆటగాళ్లలో అమెరికా ఒకటి. అమెరికా లేకుండా అసలు ఈ యుద్ధం జరిగేదే కాదు. అమెరికా మద్దతు లేకుండా ఉక్రెయిన్ ప్రతిఘటించేది కాదు" అని మాగ్యార్ నెమ్ జెట్ వార్తా పత్రికను ఉటంకిస్తూ ప్రధాని అన్నారు.

అధికారిక లెక్కల ప్రకారం, సెప్టెంబర్ 30 నాటికి వాషింగ్టన్ ఉక్రెయిన్ కోసం దాదాపు 183 బిలియన్ల సహాయాన్ని కేటాయించింది. ప్రస్తుత అమెరికా ప్రెసిడెంట్ జో బైడెన్ సంఘర్షణ స్థాయిని పెంచాలనుకుంటున్నారని, అధ్యక్షుడిగా ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్ "శాంతి అనుకూలుడు" అని ఓర్బన్ అన్నారు. ఈ వారం ప్రారంభంలో, అమెరికా విదేశాంగ శాఖ కీవ్ కోసం 725 మిలియన్ల సహాయాన్ని ప్రకటించింది. ఇందులో ఎయిర్-డిఫెన్స్ సామర్థ్యాలు, రాకెట్ సిస్టమ్‌లు, ఫిరంగి దళాల కోసం ఆయుధాలు, ట్యాంక్ వ్యతిరేక ఆయుధాలు ఉన్నాయి. అమెరికా విదేశాంగ కార్యదర్శి ఆంటోనీ బ్లింకెన్ ఇటీవల కీవ్‌ను సైన్యంలో చేరేందుకు కనీస నిర్బంధ వయస్సును 25 ఏండ్ల నుంచి తగ్గించాలని పిలుపునిచ్చారు. దీనిని "భయంకరమైనది, ఎందుకంటే ఇంకా ఎక్కువ మంది ఉక్రేనియన్లు చనిపోతారు" అని ఓర్బన్ అభివర్ణించారు.అమెరికన్ విధానాలు మారడానికి ఇది సమయం ఎందుకంటే అవి "స్థిరమైనవి" అని ఓర్బన్ వాదించారు. హంగేరీ "ఈ యుద్ధాన్ని త్వరగా ముగించాలనే డోనాల్డ్ ట్రంప్ లక్ష్యం త్వరగా వాస్తవ రూపం దాల్చేలా గట్టిగా ఒత్తిడి చేస్తోంది" అని గురువారంనాడు హంగేరీ విదేశాంగ మంత్రి పీటర్ స్జిజార్టో అన్నారు. ఉక్రెయిన్‌లో శాంతిని సాధించడంలో విఫలమైతే సమస్య నిత్యం తీవ్రతరమయ్యే ప్రమాదాన్ని పెంచుతుందని హెచ్చరించారు.

బైడెన్ నుంచి ఆరు వారాల్లో బాధ్యతలను అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్, జనవరి 20న తన పదవీ బాధ్యతలు స్వీకరించిన 24 గంటల్లోపు వివాదాన్ని ముగిం చాలని ఎన్నికల ప్రచారంలో పదేపదే హామీ ఇచ్చారు. వివాద సంభావ్య పరిష్కారానికి సంబంధించి ట్రంప్ లేదా అతని బందం నుంచి ఇంకా వివరణాత్మక ప్రణాళికను అందుకోలేదని మాస్కో పేర్కొంది. బుధవారం సీఎన్ఎన్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో, రష్యా ఉప విదేశాంగ మంత్రి సెర్గీ ర్యాబ్కోవ్ తన జాతీయ భద్రతకు రాజీపడే ఎలాంటి రాయితీలకు రష్యా అంగీకరించదని పేర్కొన్నారు.

ప్రపంచ సమకం

ఆర్థిక కేంద్రంగా క్షీణిస్తోన్న లండన్

- బ్లూమ్‌బెర్గ్



లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్(ఎల్ఎస్ఈ)లో నమోదైన కంపెనీల సంఖ్య గత పదేండ్లలో తగ్గుముఖం పట్టడం వేగవంతమైందని తాను సంకలనం చేసిన డేటాను ఉటంకిస్తూ బ్లూమ్‌బెర్గ్ పేర్కొంది. 2024లో దాదాపు 45 సంస్థలు లండన్ స్టాక్ మార్కెట్ నుంచి తొలగించబడినట్టు తెలుస్తోంది. ఇది గత సంవత్సరం మొత్తం కంటే 10 శాతం ఎక్కువ. 2010 నుండి ఎక్స్ఛేంజ్ నుంచి నిష్క్రమించిన కంపెనీలు ఈ సంవత్సరం అత్యధిక సంఖ్యలో ఉన్నాయి. అదే సమయంలో, బ్రిటిష్ కార్పొరేషన్లను లక్ష్యంగా చేసుకున్న ఒప్పందాల పరిమాణం ఈ సంవత్సరం 81 శాతం పెరిగింది. వీటి విలువ 160 బిలియన్లకు పైగా ఉంది.వార్తా ఏజెన్సీ ద్వారా ట్రాక్ చేయబడిన డేటా కూడా ప్రస్తుత సంవత్సరం లో లండన్‌లో కేవలం 11 కంపెనీలు మాత్రమే ఐపీఓలను పూర్తి చేశాయని చూపిస్తుంది. ఇవి సమీకరించిన మొత్తం 1 బిలియన్. ఇది 2023లో అదే కాలంలో సేకరించిన మొత్తంతో పోలిస్తే 11 శాతం తగ్గింది. "బ్రిటన్ ఈ పరిస్థితిని సరిదిద్దక పోతే, అది తన స్థానాన్ని, ప్రాసంగికతను కోల్పోతుంది" అని పెట్టుబడి సంస్థ గేట్‌మోర్ క్యాపిటల్ మేనేజ్‌మెంట్‌లో మేనేజింగ్ భాగస్వామి లియాడ్ మీదర్ బ్లూమ్‌బెర్గ్‌తో అన్నారు. "చాలా సరళంగా, కంపెనీలు సరైన మూలధన ధరను పొందలేవు. వారు కోరుకున్న విలువను పొందలేరు". విలీనాలు, కొనుగోళ్ల విషయానికి వస్తే ఓవర్సీస్ ప్రయివేట్ ఈక్విటీ సంస్థలు ప్రత్యేకంగా చురుకుగా ఉన్నాయని వార్తా సంస్థ పేర్కొంది. నవంబర్‌లో, ఫ్లోరిడాకు చెందిన స్టార్‌వుడ్ క్యాపిటల్ గ్రూప్ గత నెలలో లండన్-లిస్టెడ్ బ్యాలెన్స్‌డ్ కమర్షియల్ ప్రాపర్టీ ట్రస్ట్‌ను 852 మిలియన్లకు స్వాధీనం చేసుకుంది. స్వీడన్‌కు చెందిన ఇక్విటీ ఇటీవల వీడియో గేమ్ సేవల కంపెనీ కీవర్డ్స్ స్టూడియోస్ 2.7 బిలియన్ల కొనుగోలును మూసివేసింది. అయితే చికాగోకు చెందిన థామా బ్రావో సైబర్ సెక్యూరిటీ సాఫ్ట్‌వేర్ ప్రొవైడర్ డార్క్ ట్రేస్‌ను 5.3 బిలియన్లకు కొనుగోలు చేసింది.

సమీప భవిష్యత్తులో మరిన్ని కొత్త ఒప్పందాలు రానున్నాయని మీడియా సంస్థ పేర్కొంది. బ్రిటన్-ఆధారిత బీమా దిగ్గజం అవివా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, అమండా బ్లాంక్, 4.2 బిలియన్ల టేకోవర్ బిడ్ చేసిన తర్వాత ప్రత్యర్థి డైరెక్ట్ లైన్ ఇన్సూరెన్స్ గ్రూప్ బోర్డుని ఒప్పించేందుకు ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. అదే సమయంలో అమెరికా ఇన్వెస్ట్‌మెంట్ మేజర్ జనరల్ అట్లాంటిక్ ఆన్‌లైన్ ట్రైనింగ్ బిజినెస్ లెర్నింగ్ టెక్నాలజీస్ గ్రూప్‌ను 1 బిలియన్‌కు కొనుగోలు చేయబోతున్నట్లు ప్రకటించింది.

బ్రిటన్ స్టాక్ మార్కెట్ బేరం వేటగాళ్ళతో ప్రసిద్ధి చెందింది. బ్రిటిష్ ఈక్విటీలు ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా తోటివారితో పోలిస్తే 40 శాతం కంటే ఎక్కువ తగ్గింపుతో వర్తకం చేస్తున్నాయని బ్లూమ్‌బెర్గ్ పేర్కొంది. "లండన్ తన స్థానాన్ని యూరప్ ఆర్థిక కేంద్రంగా ఉంచుకోవాలనుకుంటే పెద్ద సంస్కరణలు అవసరం" అని బ్రిటీష్ సలహా సంస్థ పన్మురే లిబెరమ్‌లో వ్యూహకర్త జోచిమ్ క్లెమెంట్ అన్నారు. "బ్రిటీష్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకులు, లండన్ స్టాక్ ఎక్స్ఛేంజ్, రెగ్యులేటర్లు పరిస్థితి తీవ్రతను గ్రహించి చర్యలు తీసుకోవాల్సిన సమయం ఇది. దురదృష్టవశాత్తు సులభమైన పరిష్కారాలు లేవు" అని ఆయన అన్నారు.